14 సెప్టెంబరు, .-91
.ఫనామము.
(.'సు ...
ప్రమా) 27)

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపా...

అదనపు వివేదిక

విషయ సూచిక

	పేజీ నెం.
ప్రశ్నలు – వాటిపై సమాధానములు.	.. 1
స్వల్పవ్యవధి ప్రశ్న – ఉద్యోగంచేస్తూ విదేశాలకు వెళ్లిన డాక్టర్లు.	.. 29
సభా కార్యక్రమము.	.. 31
భూమి – 207 కింద ప్రభుత్వ దృష్టికి తేసుకువచ్చిన విషయము . నెల్లూరుజిల్లా, పుదుపట్ట గ్రామంలో ఎసైన్ మెంట్ పట్టాలు గిరిజనులకు ఇచ్చిన భూములు ఆక్రమించుకోవటం.	. 51
ప్రకటన.	. 88
సభ వాయిదాపడ్డంతో పుచ్చిన పత్రములు.	.. 88
1991-92 సం.నకు సాధ్యక అదనపు వ్యయ పట్టిక (బడ్జెట్)	.. 88
1991-92 సం.నకు గ్రాంట్లు కొరకు అభ్యర్థన.	
అభ్యర్థన నెం. VIII - వాణిజ్యపన్నుల నిర్వహణ.	
అభ్యర్థన నెం. XXX – దేవాదాయ, ధర్మాదాయశాఖ నిర్వహణ.	
అభ్యర్థన నెం. V – రెవిన్యూ, జిల్లా పరిపాలన.	
అభ్యర్థన నెం. VI – స్టాంపులు, రిజిస్ట్రేషను.	
అభ్యర్థన నెం. XXVIII– సహాయ పునరావాసం.	
అభ్యర్థన నెం. XXIX – ప్రకృతి వైపరీత్యాలు. (ప్రతిపాదించబడినవి)	

(మిగతా 3వ కవరులో

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది, 1991.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధానాధికారులు

సభాపతి	:	శ్రీ డి. శ్రీపాదరావు
ఉపసభాపతి	:	శ్రీ ఏ. ధర్మారావు
అధ్యక్షుల పేర్ల పట్టిక	:	శ్రీ కె. ప్రభాకరరావు
	:	శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి
	:	శ్రీ డి. నరసయ్య
	:	శ్రీమతి కె. ప్రతిభా భారతి
	:	శ్రీ కె. ఎర్రన్నాయుడు
	:	శ్రీ డి. చినమల్లయ్య
కార్యదర్శి	:	శ్రీ ఏ.వి.జి. కృష్ణమూర్తి
సంయుక్త కార్యదర్శులు	:	శ్రీ పి. సత్యనారాయణ శాస్త్రి
	:	శ్రీ ఏ. పద్మనాభన్
ఉప కార్యదర్శులు	:	శ్రీమతి ఎం.వి.ఎస్. జయలక్ష్మి
	:	శ్రీ బి.వి. రామారావు
సహాయ కార్యదర్శులు	:	శ్రీ జి. రంగారెడ్డి
	:	శ్రీ కె. శౌరిరెడ్డి
	:	శ్రీ ఏ. సత్యనారాయణమూర్తి
	:	శ్రీ డి. సుబ్రహ్మణ్యం
	:	శ్రీ ఏ.డి. భాస్కరరెడ్డి
	:	శ్రీ బి. శ్రీనివాసులు
	:	శ్రీ టి.ఎస్. రామచంద్రరావు
	:	శ్రీ ఏ. వెంకట్రావు
	:	శ్రీ ఎస్. స్నేలాస్
	:	శ్రీ వై. వెంకటేశ్వరరావు
చీఫ్ రిపోర్టరు	:	శ్రీ ఎమ్.వెచ్. కేశవరావు

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(ఐదవ సమావేశము : పందొమ్మిదవ రోజు)

బుధవారము, 18 సెప్టెంబరు, 1991

(సభ ఉదయం 8·30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

ప్రశ్నలు వాగ్రూప సమాధానములు

Mr. Speaker:- At the request of the Minister for Health and Medical, the Q.No. 141 (*5018) would be taken up in the last.

Now Question No. 4558.

AGRICULTURE RESEARCH CENTRES

142-

*4558-Q.-Sri K.R. Suresh Reddy (Balakonda):- Will the Chief Minister be pleased to state:

(a) whether there is any proposal to set up new Agriculture Research Centres in the State; and

(b) if so, the details thereof and the nature of crops in which the said centres are likely to undertake research work?

On behalf of the Chief Minister, Minister for Cooperation, (Sri V. Rambhoopal Chowdary):-

(a) No, Sir.

(b) Does not arise.

శ్రీ కె· కళా వెంకటరావు (పాణుకూరు):- ఈ పరిశోధనా కేంద్రాలు ఎక్కడెక్కడ ఉన్నాయి· కొత్తగా ఎక్కడెక్కడ పెట్టబోతున్నారు?

శ్రీ వి· రాంభూపాల్ చౌదరి:- అధ్యక్షా, ఈ రాష్ట్రంలో రీసెర్చి స్టేషన్లు 66 ఉన్నాయి· జిల్లాలవారీగా కావాలి అంటే కూడ ఆ ఇన్‌ఫర్మేషన్ గౌరవ సభ్యులకు పాస్ ఆన్ చేస్తాను· అన్ని జిల్లాలలో కూడ ఉన్నాయి· అన్ని జిల్లాలలో 1,2,3 వరకు కూడ ఉన్నాయి· ఇన్‌ఫర్మేషన్ కావాలి అంటే లిస్టు గౌరవ సభ్యులకు పాస్ ఆన్ చేస్తాను·

---

*An asterisk before the name indicates confirmation by the Member.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(ఐదవ సమావేశము : పందొమ్మిదవ రోజు)

బుధవారము, 18 సెప్టెంబరు, 1991

(సభ ఉదయం 8·30 గంటలకు సమావేశమ్మైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

ప్రశ్నలు వాగ్రూప సమాధానములు

Mr. Speaker:- At the request of the Minister for Health and Medical, the Q.No. 141 (*5018) would be taken up in the last.

Now Question No. 4558.

AGRICULTURE RESEARCH CENTRES

142-

*4558-Q.-Sri K.R. Suresh Reddy (Balakonda):- Will the Chief Minister be pleased to state:

(a) whether there is any proposal to set up new Agriculture Research Centres in the State; and

(b) if so, the details thereof and the nature of crops in which the said centres are likely to undertake research work?

On behalf of the Chief Minister, Minister for Cooperation, (Sri V. Rambhoopal Chowdary):-

(a) No, Sir.

(b) Does not arise.

శ్రీ కె. కళా వెంకటరావు (వణుకూరు):- ఈ పరిశోధనా కేంద్రాలు ఎక్కడెక్కడ ఉన్నాయి· కొత్తగా ఎక్కడెక్కడ పెట్టబోతున్నారు?

శ్రీ వి· రాంభూపాల్ చౌదరి:- అధ్యక్షా, ఈ రాష్ట్రంలో రీసెర్చి స్టేషన్లు 66 ఉన్నాయి· జిల్లాలవారీగా కావాలి అంటే కూడ ఆ ఇన్‌ఫర్మేషన్ గౌరవ సభ్యులకు పాస్ అన్ చేస్తాను· అన్ని జిల్లాలలో కూడ ఉన్నాయి· అన్ని జిల్లాలలో 1,2,3 వరకు కూడ ఉన్నాయి· ఇన్‌ఫర్మేషన్ కావాలి అంటే లిస్టు గౌరవ సభ్యులకు పాస్ అన్ చేస్తాను·

---

*An asterisk before the name indicates confirmation by the Member.

శ్రీ టి కళా వెంకటరావు – కొత్తగా పెట్టేవి ఏమైనా ఉంటే చెప్పండి.

మిష్టర్ స్పీకర్ – ఆ లిస్టు మీకు పాస్ ఆన్ చేస్తారు

శ్రీ పి నరసింహారెడ్డి (జహీరాబాద్) – అధ్యక్షా, ఈ రీసెర్చి స్టేషనులు, అర్ ఇండియా అగ్రికల్చర్ రిసెర్చి స్టేషన్ను వారు ఒక రిసెర్చి స్టేషను శాంక్షన్ చేసినారు మెదక్ డిస్ట్రిక్టులో అది ఎంతవరకు వచ్చింది? ఈ సంవత్సరం టేకప్ చేస్తున్నారా?

శ్రీ వి రాంభూపాల్‌చౌదరి.– అధ్యక్షా, ఆల్ ఇండియా అగ్రికల్చరల్ రిసర్చి స్టేషను, 9 ఆగ్రోక్లోన్ను క్రింద అరేరెడీ టేకప్ చేయడం జరిగింది ఈ స్కీమ్ క్రింద గాదాపు భూమి పేజు క్రింద 6 కోట్ల 92 లక్షలు ఇవ్వడం కంప్లీటు చేయడం జరిగింది సెకండు ఫేజు క్రింద 3 కోట్ల 21 లక్షలు ఇవ్వడం జరిగింది గర్ల్స్ పేజు కూడ, వరల్డ్ బ్యాంకు ఈ స్కీమ్‌ను ఏఫెక్టెడ్ క్రింద 4 కోట్ల 50 లక్షలు ఇవ్వడం జరిగింది.

శ్రీ డి చిననుల్లయ్య (ఇందుర్తి):– మంత్రిగారు సమాధానం ఇస్తూ 'డజ్ నాట్ ఎగ్జిస్ట్' అన్నారు ఇందులో ఆ కేంద్రాలలో ఏయే పంటలు గురించి పరిశోధన జరుగుతుంది అని అడిగాను. మరి ఏ పంటలు గురించి కూడ పరిశోధన జరగడంలేదా, ఒకవేళ జరిగితే వేటి గురించి జరుగుతుంది చెప్పమని మనవిచేస్తున్నాను

శ్రీ వి రాంభూపాల్‌చౌదరి – అధ్యక్షా, భారతదేశములో ఎక్కువ రీసెర్చి స్టేషనులు ఉన్నటువంటి స్టేటు మన ఆంధ్రప్రదేశ్. ఏ రాష్ట్రములోను కూడ 66 రీసెర్చి స్టేషనులు లేవు మన ఆంధ్రప్రదేశ్‌లోనే 66 రీసెర్చి స్టేషన్లు ఉన్నాయి. అంచేకాకుండా గౌరవ సభ్యులు అడిగినట్లు పంటలవారీగాకాదు. రీసెర్చి స్టేషన్లు అక్కడ అనువుగా ఉన్నటు వంటి వాతావరణాన్ని ఆధారముచేసుకొని, అక్కడ ఉన్నటువంటి లాండును కూడ ఆధారము చేసుకుని 9 జోన్లు క్రియేట్ చేయడం జరిగింది. ఆ 9 జోన్లలో ఏయే పంటలను టేకప్ చేశారు అనేది కాదు నేను ఇన్‌ఫర్మేషన్ ఇస్తాను. ఫస్టు కృష్ణా గోదావరి జోన్ రీజినల్ అగ్రికల్చరల్ రీసెర్చి స్టేషనులో రైస్, పల్సెస్, కాటన్, పొద్దు పొద్దుతిరుగుడు టెక్నాలజీ కేటిల్ ఫిషరీస్ టేకప్ చేయడం జరుగుతుంది. నార్త్ కోస్టల్ జోన్‌లో, రీజినల్ అగ్రికల్చరల్ రీసెర్చి స్టేషన్, అనకాపల్లిలో సుగర్‌కేన్, ఫిష్‌నేస్తా, రీసెర్చి జరుగుచుంది, సదరన్ జోన్‌లో రీజినల్ అగ్రికల్చరల్ రీసెర్చి స్టేషన్, తిరుపతిలో గ్రౌండునట్, సిట్రస్ సీడ్, సదరన్ తెలంగాణా జోన్‌లో రీజినల్ అగ్రికల్చరల్ రీసెర్చి స్టేషన్ పాలెంలో, మిల్లెట్సు, మెయిజ్, అయిల్ సీడ్సు, హార్టికల్చర్, నార్తరన్ తెలంగాణా జోనులో, రీజినల్ అగ్రికల్చరల్ రీసెర్చి స్టేషన్, జగిత్యాలలో వాటర్ మేనేజమెంటు. ఎస్.టి. పాల్ రీజినల్ అగ్రికల్చరల్ రీసెర్చి స్టేషన్ నంద్యాలలో నొగ్గామ్, డ్రైలాండు అగ్రికల్చర్. హ్మా అల్టిట్యూడ్ అండ్ ట్రయిబల్ ఏరియా జోన్‌లో రీజినల్ అగ్రికల్చరల్ రీసెర్చి స్టేషన్, చింతపల్లిలో హార్టికల్చర్ క్రాప్ అండ్ ట్రయిబల్ ఏరియా డెవలప్‌మెంటు.

శ్రీ డి రాజగోపాల్ (అచంట).– ఇప్పుడున్నటువంటి పరిశోధన కేంద్రాలు కాకుండా ఎన్ని వ్యవసాయ పరిశోధన కేంద్రాలు స్థాపించడానికి మీరు ప్రపోజర్ పెట్టారు, మీ హయాములో ఎన్ని ప్రారంభిస్తారు?

శ్రీ వి. రాంభూపాల్‌చౌదరి:– అధ్యక్షా, గౌరవ సభ్యులకు ఇప్పుడే చెప్పాను ఏ రాష్ట్రములోను లేనన్ని రీసెర్చి స్టేషనులు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నాయి. కొత్తగా ప్రపోజల్ అంటూ ఏమీ లేదు.

దృశ్య, శ్రవణ విద్యా పరికరములు

143–

*5275–శ్రీ సిహెచ్· విద్యాసాగర్‌రావు (మేట్‌పల్లి):– సెకండరీ విద్యాశాఖామంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెల్పెదరా:

(అ) ఆడియో, వీడియో విద్యకు సంబంధించిన కొన్ని కోట్ల రూపాయల విలువగల వేర్వేరుయోలు, వి·సి·ఆర్·లు మరియు ఇతర పరికరాలు, ఈ విద్యకు సంబంధించిన క్యాసెట్లు ఇంతవరకు తయారు కాకపోవుటవలన వ్యర్థముగా పడివున్న విషయము వాస్తవమేనా:

(ఆ) అయినచో, ఈ పరికరాలను ఉపయోగించుకొనుటకు ప్రత్యామ్నాయ చర్యలేమి?

ప్రాథమిక, మాధ్యమిక విద్యాశాఖమంత్రి (శ్రీ కె వి· రంగారావు):–

(అ) లేదండీ· 130 బోధనా పాఠాల మాస్టర్ యు–మెటిక్ టేపులను 1,2,3 తరగతులలో ఇదివరకే ప్రవేశపెట్టడం జరిగింది· డూప్లికేటు వీడియో పాఠాల క్యాసెట్లను తరఫరా చేయటానికి ప్రయత్నాలు మరుకుగా సాగుతున్నాయి· 1వ, 2వ తరగతులకు 57 వీడియో బోధనా పాఠాల క్యాసెట్లను 1,000 పాఠశాలలకు ఇదివరకే సరఫరాచేయడం జరిగింది· కలర్ టి·వి·లు, వీడియో క్యాసెట్ ప్లేయర్లు మొదలైన సాధనాలవంటి కార్యక్రమం క్రింద సరఫరాచేసిన పరికరాలు ఎందుకోసం సరఫరా చేయబడ్డాయో ఆ కార్యక్రమానికి మాత్రమే ఉపయోగించడం జరుగుతుంది· ఇంతేకాకుండా, ఎస్·ఐ·ఇ·టి· ఏర్పాటుచేసిన టెలిస్యూలు కార్యక్రమాన్ని దూరదర్శన్ ప్రతిరోజూ ఉదయం 9 గం· నుండి 9·45 వరకు ప్రసారంచేసే అంశాలను చూపించడానికి మాత్రమే పాఠశాలలకు సరఫరాచేసిన కలర్ టి·వి·లను ఉపయోగించడం జరుగుతుంది·

(ఆ) ఈ క్రింది చర్యలను తీసుకోవడం జరిగింది:

(1) దృశ్య, శ్రవణం అవసరమైన పాఠశాలలకు బయట, లోపల విద్యుదీకరణ చేయడం·

(2) వీడియో క్యాసెట్ ప్లేయర్లు సరఫరాచేసినటువంటి, ఎంపికచేసిన ప్రాథమిక పాఠశాలలకు 2·70 లక్షల వీడియో బోధనా పాఠాల క్యాసెట్లను సరఫరా చేయడం· 90 వేల క్యాసెట్లు ఇదివరకే డూప్లికేటు చేయడమయింది· వాటిని పాఠశాలలకు పంపిణీ చేయడమవుతుంది· మిగిలిన పాఠశాలలకు కూడా అతి త్వరలో క్యాసెట్లును సరఫరా చేయడానికి చర్యతీసుకోవడం జరుగుతుంది·

(3) దృశ్య, శ్రవణ పరికరాల సంరక్షణ కోసం కమ్యూనిటీ వీడియో ఆర్గనైజర్లను నియమించడం జరుగుతుంది·

(4) సమస్యలను నివారించడానికి, యావత్ పథకాన్ని క్రోడీకరించడానికి, కొత్త పాఠశాలలకు ఈ కార్యక్రమాన్ని విస్తరింపచేసి సూచనలను చేయడానికి వీలుగా ఒక జిల్లా స్థాయి పర్యవేక్షణ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది· ఈ కమిటీకి సంబంధిత జిల్లా కలెక్టరు చైర్మనుగా ఉంటారు·

శ్రీమతి కె. ప్రతిభాభారతి (ఎచ్చెర్ల):– అధ్యక్షా, గౌరవ మంత్రిగారు చెప్పారు వి.సి.పి.లు అవి అన్ని పాఠశాలలోను సక్రమంగానే నడుస్తున్నాయి అని. వి.సి.పి.లు రెంటుకు తీసుకున్న మాట వాస్తవమా. ప్రయివేటు పీపుల్‌కి రెంటుకి ఇస్తున్నమాట వాస్తవమా? ఆ విధంగా మిస్‌యూజ్ కాకుండా మీరు విద్యకు సంబంధించినటువంటి కాసెట్లు వెంటనే సప్లయిచేస్తారా? ఒకవేళ కాసెట్టులు మీ దగ్గర సప్లయి చేసేటటువంటి అవకాశము లేకపోతే ఆ వి.సి.పి. వెంటనే మీరు తీసుకుంటారా?

(ఇంటరప్షన్స్)

డా. పి.వి. రంగారావు:– సభ్యులు అడిగిన విషయంలో వాటికి సంబంధించిన ప్రత్యేకమైన ఆరోపణలు ఏమీ ప్రభుత్వ దృష్టికి రాలేదు. సభ్యుల దృష్టికి వస్తే తెలియజేయండి.

శ్రీమతి కె. ప్రతిభాభారతి:– అధ్యక్షా, యిపుడు మంత్రిగారి నియోజకవర్గంలో అయినా యీ వీడియో క్యాసేట్ల ప్రోగ్రాములు సక్రమంగా జరుగుతున్నట్లు మంత్రిగారు సంతృప్తిచెందినారా అని అడుగుతున్నాను.

డా. పి.వి. రంగారావు:– సరిగా నడుస్తున్నాయా, లేదా అంటే ఏమైనా కంప్లెయింట్ వస్తే తప్ప లేకపోతే అన్ని సక్రమంగా నడుస్తున్నాయనే అర్థం.

శ్రీ టి. రాజేశ్వరరావు (వర్ధన్నపేట):– అధ్యక్షా, చాలా స్కూల్సుకు పవర్ కనెక్షన్ లేదు. ఇపుడు మంత్రిగారి సమాధానంలో 'లేదు' అని అన్నారు. మేము టెలిస్కూలు కార్యక్రమాలు రిలే చేసుకునేటపుడు యీ స్కూల్సులో టి.వి.లు ఎక్కడ పెట్టాలనే దానిమీద చాలా గొడవలు జరుగుతున్నాయి. హెడ్‌మాస్టర్సు రూమ్సులో పెట్టాలని కొందరు, వేరొక చోట పెట్టాలని కొందరు అంటున్నారు. ఇది సమస్యగా ఉంది. అంతేకాకుండా స్కూల్సులో యీ టి.వి.లకు రక్షణ ఉండటంలేదు. టి.వి.ల దొంగతనాలు జరుగుతున్నాయి. కాబట్టి యీ టి.వి.లకు సరైన రక్షణ స్కూల్సులో ప్రభుత్వంవారు ఏర్పాటుచేయాలి. మీరు టి.వి. కస్టడీకొరకు ప్రొవిజన్ ఏమీ పెట్టలేదు.

మిష్టర్ స్పీకర్:– టి.వి.లకు రక్షణలేకుంటే యిస్తారు.

శ్రీమతి కె. ప్రతిభాభారతి:– ఈ టి.వి.లు లేని పాఠశాలలో ఎపుడు ఏర్పాటు చేస్తారు.

డా. పి.వి. రంగారావు:– అధ్యక్షా, యీ వీడియో క్యాసెట్స్ రిలే పథకం స్కూల్సుకు సంబంధించి 1986 సంవత్సరంలో ప్రారంభం చేయబడింది. ఈ పథకం ప్రకారం 1000 టెలివిజన్ సెట్లు ఒకేసారి కొనడం జరిగింది.

శ్రీమతి కె. ప్రతిభాభారతి:– అధ్యక్షా, యీ పథకానికిగాను డబ్బు ఎంత ఖర్చు అయింది?

డా.పి.వి. రంగారావు:– అధ్యక్షా, యీ పథకానికిగాను మొత్తం రూ. 20,50,48,870.80 పైసలు ఖర్చు అయింది. 11,000 స్కూల్సుకు సంబంధించి యీ మొత్తంను ప్రభుత్వంవారు డబ్బు చెల్లించారు. స్కూల్సుకు సంబంధించిన అవసరాలను బట్టి యీ కాసెట్లు, టి.వి.లు వారికి సప్లయిచేయడం జరుగుతుందని మనవిచేస్తున్నాను.

శ్రీమతి ఇ. సీతారామమ్మ (కూచినపూడి):– అధ్యక్షా, గుంటూరు జిల్లాలో ఎన్నో ప్రాథమిక పాఠశాలకు యీ వీడియో క్యాసెట్లు టి.వి.లు యివ్వలేదు వాటి గురించి చెర్మన్‌కు, కలెక్టరుకు జిల్లాలలో హెడ్‌మాస్టర్లు వ్రాయడం జరిగింది. అసలు స్కూల్సులో పిల్లలకు యీ టి.వి.లలో యీ క్యాసెట్లు చూపిస్తున్నారో లేదో తెలియడంలేదు. రెండవది యిక్కడ కలెక్టరును చెర్మన్‌గా వేసారు. అందువల్ల అక్కడ ఆ కార్యక్రమాలు సరిగా జరగడంలేదు. ఇక్కడ కమిటీలలో ఆ జిల్లాకు సంబంధించిన గ్రామాలకు సంబంధించిన ఎం.ఎల్.ఏ.లను సభ్యులుగా వేస్తూ మండల్ కమిటీలలో ఎం.ఎల్.ఏ.లను చెర్మన్‌గా పెడితే యీ స్కీము బాగా ఇంప్లిమెంటు అవుతుంది. కాబట్టి శాసనసభ్యులను యీ కమిటీలలో వేయవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

డా. పి.వి. రంగారావు:– అధ్యక్షా, జిల్లా కలెక్టరును చెర్మన్‌గా వేయడానికి మా ప్రభుత్వము నిర్ణయించలేదు. గత ప్రభుత్వము నిర్ణయము చేసినది. ఆ నిర్ణయమునే మా ప్రభుత్వం కూడా అనుసరిస్తున్నది.

శ్రీమతి ఇ. సీతారామమ్మ:– అధ్యక్షా, యీ వీడియో క్యాసెట్లు సప్లయి విషయంలో మంత్రిగారు సమాధానం ఏమి యిస్తారు?

డా. పి.వి. రంగారావు:– 90,000 క్యాసెట్లు పాఠశాలలకు సప్లయి చేయడం జరిగింది.

శ్రీ టి. యాదగిరిరెడ్డి (రామన్నపేట):– అధ్యక్షా, యీ స్కూల్సుకు సప్లయిచేసిన దృశ్య, శ్రవణ యంత్రాలు సప్లయిచేసినవి చెడిపోతున్నాయి. డూప్లికేటు టి.వి.లు సప్లయి చేస్తున్నారు. ఈ టి.వి.లు గ్రామాలలో ఇళ్లలో ఉంటున్న విషయం వాస్తవమా? తరువాత యీ టి.వి.లకు స్కూల్సులో సరైన రూమ్సులేక దొంగలు ఎత్తుకొని పోతున్న విషయం కూడ వాస్తవమా? రాజకీయ నాయకుల ఇళ్లలో యీ టి.వి.లు పనిచేస్తున్నాయి.

డా. పి.వి. రంగారావు:– వారు అడిగిన ప్రశ్న చాలా కష్టమైంది. రాజకీయ నాయకుల ఇళ్లల్లో యీ టి.వి.లు పనిచేస్తున్నాయని అంటే ఎట్లాగు? ఆ విధంగా మా దగ్గర కంప్లెయింట్ ఏమీలేదు.

శ్రీ టి. సీతారామ్ (ఆముదాలవలస):– అధ్యక్షా, యీ దృశ్య, శ్రవణ యంత్రాలు ద్వారా విద్యార్థులకు పాఠాలు నేర్పడానికి ఉద్దేశించారు. వాటిని పనిచేయించడానికి గాను టి.వి.లు ఆపరేషన్‌కు టీచర్సుకు ట్రెయినింగు యివ్వలేదు. పి.సి.పి.లు యిచ్చారు. కాని క్యాసెట్లు సప్లయి చేయలేదు. నేను మంత్రిగారిని రిక్వెస్టుచేసేది ఏమిటంటే యీ 90,000 క్యాసెట్లు రిలేజ్‌చేసారు. వాటికొరకు కోటి రూపాయలు కేటాయించినట్లు మంత్రిగారు స్పష్టంగా చెప్పారు. అటువంటప్పుడు జిల్లాలవారీగా ఎన్ని క్యాసెట్లు ఎన్ని స్కూల్సుకు రిలేజ్ చేసారు? ఇపుడు యిక్కడ సభ్యులు చాలామంది యీ క్యాసెట్లు, వి.సి.వి.లు, టి.వి.ల సప్లయిలో చాలా అవకతవకలు జరుగుతున్నాయని అంటున్నారు. కాబట్టి దీనమీద ఒక విచారణ సంఘాన్నివేసి అవి సక్రమంగా పనిచేస్తున్నాయోలేదో తెలుసుకోవడం కోసం ప్రయత్నం చేస్తారా?

డా. పి.వి. రంగారావు:– సభ్యులు చక్కని సూచనచేసారు. మాకు ఎలాంటి అభ్యంతరంలేదు. ఎలాంటి విచారణకావాలి అనేది సభాధ్యక్షులే నిర్ణయించాలని కోరుతున్నాను

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు (పుత్తూరు).– అధ్యక్షా, మంత్రిగారు ఒప్పుకున్నట్లు 1986 సంవత్సరం నుంచి కూడా యీ స్కీమును ప్రభుత్వం ప్రతిపాదించారు. నేను అపుడు విద్యాశాఖామంత్రిగా ఉన్నాను. ఎన్ టి.ఆర్‌గారు, చూడు, రమణగారో పాఠ్య పుస్తకాలలోని సారాంశమును యీ క్యాసెట్ల ద్వారా పిల్లందరు అందరనడానికి క్యాసెట్లు తయారుచేయడం జరిగింది. క్యాసెట్లను 6వ తరగతివరకూ ఫ్రీగా ఇస్తామన్నారు. గతంలో 1వ తరగతి నుంచి పెండవ తరగతివరకు దీనిని చేసివేసారు. ఇపుడు యీ 10 వేల క్యాసెట్ల డిస్ట్రిబ్యూషన్ ఏవిధంగా జరిగించబడే 1వ తరగతి నుంచి 10, 11 క్లాసులు వరకూ 20 నిముషములు క్యాసెట్లు ఉండినను 11,000 స్కూల్సుకు ఎవిధంగా సప్లయిచేస్తారు. ఆవే స్కూల్సులో ఏవిధంగా పనిచేస్తున్నాయి, ఆ క్యాసెట్లు ఇప్పటి ఏవిధంగా పనిచేస్తున్నదీ మీరామీగారు చెప్పినట్లు యాదగిరిరెడ్డిగారు చెప్పినట్లు ఇవి పాతబడిపోయినాయి. కొన్ని టేపర్స్ ఇళ్ళల్లో ఉన్నాయి, కొన్ని రాజకీయ నాయకుల ఇళ్ళల్లో ఉన్నాయి. వాటికి స్కూళ్ళల్లో రక్షణలేదు. కాబట్టి రక్షణలేదనే పేరుతోటి అక్కడపెట్టారు. చాలావరకు పాడయిపోయాయి. వాటిని రిపేర్‌చేసే దానికి మనుష్యులులేరు, నిధులులేవు రిపోర్టులందుల్లో చెప్పిన వారి మాటలే చెపుతున్నాను. ఈ ఇన్ఫర్మేషన్ కొత్త విద్యా విధానములో, భారత ప్రభుత్వం ప్రకటించిన దానిలో దృశ్య శ్రవణ యింత్రాలు కావాలని అన్నారు. దీనిమీద సమగ్రమైన పరిశీలకు అవకాశమిచ్చి ఎంక్వయిరీకి ఒక హౌసు కమిటీనివేస్తే సలహాలు ఇస్తారు మంత్రిగారు చెప్పారు కదా; ఒక హౌసు కమిటీ వేయమనండి.

డాక్టర్ పి.వి. రంగారావు:– 1986లో ఈ దృశ్య శ్రవణ విద్యాపథకాన్ని ప్రారంభించి పెట్టడం జరిగింది. మొత్తం ఖర్చు దాదాపు రూ. 20 కోట్లప్పుడు జరిగితే ఆ ఖర్చు అంతా గత ప్రభుత్వం వారే 1988, 1989 ప్రాంతములో ఖర్చుపెట్టడం జరిగింది. దీనిలో అవకతవకలు ఏమైనా ఉంటే అవి ప్రత్యేకంగా మా దృష్టికి రాలేదు ప్రస్తుత వారిశాలను రూ. 2.70 లక్షల వీలువైన క్యాసెట్స్ సప్లయి చేయడం జరిగింది. స్కీకాళం జిల్లాలో ఇప్పటికి 300 పి.సి.పి.లు సప్లయిచేయడం జరిగింది. కలర్ టి.వి.లు 213 సప్లయి చేయడం జరిగింది. ఈ 20 నిముషాల క్యాసెట్స్ మనకు సప్లయి చేయడం జరుగుతున్నది. శ్రీ రామచితిగారు, వారికి కూడా దాదాపు రూ. 2 కోట్ల పైచిలుకు చెల్లించడం జరిగింది రీసెంట్‌గా ఇంకొక 20 నిముషాలు ఎంతో అది పూర్తి కావలసిన అవసరం ఉంది వీటిని సంబంధించిన పోగ్రామ్ము అగకూడదనే ఉద్దేశంతో నిర్మాతలకు అఖరి చాయిదా పద్ధతి ప్రకారం రూ. 20 లక్షలు చెల్లించడం జరిగింది. అయితే గత ప్రభుత్వం వారు దాదాపు రూ. 48 లక్షలు అగ్రిమెంట్ లేకుండా, వారి దగ్గర నుంచి ఏవిధమైన గ్యారంటీ తీసుకోకుండా ఊరికే చార్జెస్ ఎక్కౌంటింటు సంతకం మీద రూ. 45 లక్షలు వారికి పే చేయడం జరిగింది. కనుక ఇందులో మేము దాచపలసింది ఏమీ లేదు.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:– ఎవరికి ఇచ్చారో చెప్పండి.

మిష్టర్ స్పీకర్:– ఎవరికి ఇచ్చినా లేకున్నా యాక్షన్ తీసుకోవాలి.

డాక్టర్ పి.వి. రంగారావు:– మీకు సభా సంఘం కావాలంటే వేసుకోండి. అధ్యక్షుల వారికే వదలిపెడుతున్నాను. ***

(ఇంటరప్షన్స్)

*** Expunged as ordered by the Chair.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:– మంత్రిగారే చెప్పారు ***

Mr. Speaker:– You cannot get much more than that.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– మంత్రిగారు *** మీరు దాని మీద నిర్ణయం తీసుకోండి. మంత్రిగారు వారికి ఉన్న అధికారాలు మాకు సంక్రమింపజేశారు. *** అన్నారు.

Mr. Speaker:– No – he cannot.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– దాని మీద మీరు నిర్ణయం తీసుకోండి.

Mr. Speaker:– That will be deleted. That cannot be. It is expunged. It should not have been uttered. Because it is uttered it is expunged.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– ఎక్స్‌పంజ్ కావాలని మేము అనడంలేదు. రికార్డ్సులో ఉండనీయండి. ఈ దృశ్య శ్రవణ పద్ధతి ద్వారా విద్యను అందించే ఈ విధానంనకు మొత్తం ఎన్ని కోట్లు ఇంతవరకు ఖర్చయినాయి? రికరింగ్ ఎక్స్‌పెండిచర్ సంవత్సరానికి ఎంత ఉంటుంది (2) మీరు ఏ పాఠశాలల్లో ఈ టి.వి.లు, వి.సి.ఆర్‌లు ఉంచారో వాటిల్లో ఎలక్ట్రిసిటీలేదు. ఆ ఎలక్ట్రిసిటీ కావాలి అంటే ఆ ఖర్చులు ఎవరు భరించాలి? ఆ స్కూళ్లల్లో వారు మేము భరించము అంటున్నారు. కలక్టర్స్ ఇవ్వడంలేదు. సర్‌పంచ్ పెడితే ఆడిట్ ఆబ్జక్షన్ వస్తుంది. ఇది చాలా ఇంపార్టెంటు. నా నియోజకవర్గములో ఎన్నో పాఠశాలల్లో కరెంట్ కనెక్షన్‌లేదు.

మిష్టర్ స్పీకర్:– నా దగ్గర కూడా లేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– లీగల్‌గా ఈ కరెంటు తీసుకొనేటటువంటి బాధ్యత ఎవరికి అప్పచెపుతారు. మీ డిపార్ట్‌మెంట్‌కి ఇస్తారా? (3) డూప్లికేట్ వీడియో క్యాసేట్స్ సరఫరా లేవ్వంగా అవుతున్నదన్నారు. ఈ క్యాసెట్స్ ఇంతకుముందు నాయుడుగారు చెప్పినట్లు బాపుగారిని సంప్రదించి చేద్దాము అనుకున్నాము. ఈ క్యాసెట్స్‌లో ఉన్నటువంటి మెటీరియల్ మీకు తెలుసా. మంత్రిగారు చూశారా? గ్రామాలలో చెప్పేటటువంటిది బ్లూ ఫిలిమ్ తప్ప ఇంక ఏమీ పాఠాలు ఇందులో చెప్పడంలేదు అంటున్నారు. I can give example. మంత్రిగారు సిద్ధముగా ఉంటే నేను చూపెడతాను. ఎందుకంటే సర్‌పంచులు వాళ్ల ఇళ్లల్లో పెట్టుకున్నారు స్కూల్స్‌లో సేఫ్‌లేదని, గ్రామ పంచాయతీలలో సేఫ్‌లేదని.

మిష్టర్ స్పీకర్:– క్యాసెట్స్‌లో లేదు.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:– మంత్రిగారికి బ్లూ ఫిలిమ్ చూపిస్తాము అన్నారు. వారు మొదలు చూశారా.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– మంత్రిగారు చూసి చెబితే...

(ఇంటరప్షన్స్)

*** Expunged as ordered by the Chair.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– మంత్రిగారు చూసి చెబితే....

(ఇంటరప్షన్స్)

ఎలక్ట్రిసిటీ దాని గురించి కానివ్వండి – నేను అనేది ఏమిటంటే....

(ఇంటరప్షన్స్)

శ్రీ టి. సీతారామ్:– పాయింట్ ఆఫ్ ఆర్డర్ సార్...

Mr. Speaker:– There cannot be any point of order.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అవి అన్నీ మిస్ యూజ్ అవుతున్నాయి. ఉపయోగకరం కావడంలేదు. వాటిని సమర్థవంతముగా ఉపయోగించడానికి కమిటీ వేశాము అన్నారు. ఈ ప్రాబ్లెమ్స్ అన్నీ ఉన్నాయి. మొదలు మంత్రిగారు క్యాసెట్స్ చూడాలి. What are the contents of cassettes. అందులో అన్ని విద్యా ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయా అన్న అంశం వారు పరిశీలించి చెప్పాలి.

(ఇంటరప్షన్స్)

శ్రీ టి. సీతారామ్:– పాయింట్ ఆఫ్ ఆర్డర్ సార్.

Mr. Speaker:– There is no point of order.

శ్రీమతి కె. ప్రతిభాభారతి:– అధ్యక్షా....

Mr. Speaker:– There can only be clarification.

డాక్టర్ పి.వి. రంగారావు:– విద్యాసాగరరావుగారు చాలా సునిశితమైన ప్రశ్న అడిగారు అనుభజ్ఞులు కదా. ఈ మీడియో క్యాసెట్స్‌కి సంబంధించిన కలర్ టి.వి.లకు మాత్రమే కేంద్ర ప్రభుత్వం 75 శాతం ఇచ్చింది. ఈ వి.సి.పి.లు రాష్ట్ర ప్రభుత్వానివి. వుడెన్ కేబినేట్స్ ఏర్పాటు చేయడం రాష్ట్ర ప్రభుత్వానిది. ఎలక్ట్రిఫికేషన ఏర్పాటు చేయడం కూడా రాష్ట్ర ప్రభుత్వానిది. ఇది ఎలా ఉంది అంటే గుర్రపునాడా దొరికింది కాబట్టి గుర్రాన్ని కొన్నట్లుగా ఈ మొత్తం ప్రణాళిక ఉంది. ఈ ప్రభుత్వం యొక్క వర్యను వీళ్ళెనంతవరకు సమర్థిస్తూ – గత ప్రభుత్వం రూ. 20 కోట్లవరకు ఖర్చుపెట్టింది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత రూ. 20 లక్షలు మాత్రమే అది కూడా గత ప్రభుత్వం యొక్క కమిట్‌మెంట్‌ను అనర్ చేయడానికి మాత్రమే ఖర్చుపెట్టడం జరిగింది. ఇకపోతే – ఎందుకంటే ప్రభుత్వాలు మారవచ్చు తప్ప ప్రణాళికలు మార్చడానికి అవకాశంలేదు కనుక....

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:– Mr. Vidyasagar Rao has asked. I have already given an opportunity.

డా పి వి. రంగారావు:- ఈ పార్యాంశాల విషయం చెప్పారు ఈ పార్యాంశాలలో ప్రార్థనా పరిచయం, తెలుగు ప్రార్థన, అ.ఆ.ల పాట, ఇంటిదగ్గర పాఠాలు ;5 నుంచి 21 సెకండ్స్, క, ఖల పాట, ఇంటి దగ్గర పాఠాలు, పాటలు, అక్షరాలు 14.36 సెకండ్స్ అ,ఆలతో మాటలు వ్రాయించడం...

(ఇంటరప్షన్స్)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఇవి మేము అడగలేదు.

మిష్టర్ స్పీకర్:- డాక్టర్ రంగారావుగారు, మీరు ఇప్పుడు చెప్పే మాటలో ఈ క్వశ్చన్స్ లెక్కలు అవసరంలేదు. క్వాసెట్స్ ఎన్ని ఉన్నాయి, ఏవి మస్ట్ అన్నాయి అనేది first the answer first. విద్యాసాగరరావుగారు అడిగినది విద్యా ప్రమాణాలకు ఎలా గుణంగా వరు ఉన్నాయా, క్వాసెట్స్ మీరు మార్చారా లేదా.

డా. పి.వి. రంగారావు:- ఈ వీడియో క్వాసెట్ పార్యాంశాలు తగిన ప్రమాణాలతో ఉన్నాయన్న సంగతి ఆర్థికాలు ఉన్న కేంద్రాలు, ఎక్స్‌పర్ట్స్ కమిటీ నిర్ణయించింది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఇవి కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి లక్షలాది మంది 9.00 విద్యార్థులకోసం రూపొందించిన క్యాసెట్స్, ఇవి ఎలా ఉన్నాయో మంత్రిగారు చూశారా? చూస్తారా? ప్రమాణాలు సరిగాలేవని మేము అంటున్నాం.

డా పి.వి. రంగారావు:- ప్రమాణాలు నిర్ణయించవలసింది విద్యాశాఖమంత్రిగారో లేక ప్రతిపక్ష నాయకులో కాదు, విద్యారంగంలో అనుభవం ఉన్నవారే తగిన ప్రమాణాలు ఉన్నాయని నిర్ణయించారు. ప్రతిపక్ష సభ్యులకు చూపించమంటే మాకు అభ్యంతరంలేదు.

నాగార్జునసాగర్‌ప్రాంగల సహకార ఎత్తిపోతల పథకాలకు నిర్వహణ ఛార్జీలు

141-

*5018-సర్వశ్రీ టి. వెంకటేశ్వరరావు (మధిర), యస్. రాఘవరెడ్డి (సత్తుపల్లి), డి. రాజగోపాల్, పి. రామయ్య (నిడుమోలు):- ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలుపగలరా:

(అ) నాగార్జునసాగర్ ఎడమకాల్వప్రాంగల సహకారరంగంలోని స్వాధీనం చేసుకోబడిన పథకాలకు నిర్వహణ ఛార్జీలను చెల్లించని విషయం వాస్తవమేనా, అయినచో, అందుకు కారణాలేవి;

(ఆ) 18 వేల ఎకరాలకు నీటి సరఫరా చేయగల ఈ పథకముల యొక్క రెండవదశ పని యింతవరకు పూర్తికాని విషయం కూడా వాస్తవమేనా; అయినచో, దానికి కారణాలేవి; వాటిని ఎప్పుడు చేపట్టి, ఎప్పుడు పూర్తిచేయగలరు;

(ఇ) అప్పటి హైదరాబాద్ మరియు మద్రాసు రాష్ట్రాల మధ్య చేసుకొన్న ఒడంబడిక ననుసరించి నాగార్జునసాగర్ ప్రాజెక్టులో భాగంగా తొలుత సంకల్పించిన ఎత్తిపోతల

ఎత్తిపోతల ద్వారా లక్షల ఎకరాలకు యింతవరకు నీరు సరఫరా చేయలేదా, అయినచో, అందుకు కారణాలేవి?

ముఖ్యమంత్రి తరఫున వైద్య, ఆరోగ్య శాఖామంత్రి (శ్రీ కె రోశయ్య):–

(అ) లేదండీ. మెస్సర్స్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాగునీటి అభివృద్ధి సంస్థ లిమిటెడుకు ఇంత వరకు రూ. 6,00,99,687/–ల మొత్తాన్ని చెల్లించడమయింగి ఇందులో నిర్వహణ ఛార్జీలు (అవసరమైన మరమ్మత్తులు) కూడా చేరివున్నాయి.

(ఆ) సహకారరంగంలోని 13 ఎత్తిపోతల పథకాల క్రింద 36,992 ఎకరాల ఆయకట్టును ఉద్దేశించడం జరిగింది 24,536 ఎకరాల ఆయకట్టును మాత్రమే అభివృద్ధిపరచడమయింది. మిగతా 12,387 ఎకరాలను అభివృద్ధిపరచలేదు. అభివృద్ధిపరచిన ఆయకట్టున కూడా సహకార సంఘాలు సక్రమంగా నిర్వహించలేదు. అందుచేత, వీటిని నిర్వహణ నిమిత్తం నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు స్వాధీనపరచడం జరిగింది. ఆ విధంగా వీటిని ఏజెన్సీ ప్రాతిపదికపై నిర్వహణ కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాగునీటి అభివృద్ధి సంస్థకు అప్పగించడం జరిగింది. అంతేకాకుండా, 1619 ఎకరాల ఆయకట్టుకు పారుదల సౌకర్యాన్ని కల్పించడానికై ఎల్.13, ఎల్.20 పథకాలను కూడా ప్రభుత్వం మంజూరుచేసింది. ప్రస్తుత ఆయకట్టు నిర్వహణకే కాకుండా, నవీకరణ కోసం కూడా ఇంకా నిధులు కావాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాగునీటి అభివృద్ధి సంస్థ కోరినందున, ప్రస్తుత మున్న ఆయకట్టును మాత్రమే నిర్వహించమని ప్రభుత్వం ఆ సంస్థను ఆదేశించింది. నిధుల లభ్యతనుబట్టి, ఆ సంస్థ రెండవదశను చేపట్టవచ్చును.

(ఇ) ఎత్తిపోత జలాలపై హైదరాబాదు, మద్రాసు రాష్ట్రాల మధ్య ఎట్టి ఒడంబడికలేదు. అయితే, 1954లో తయారుచేసిన నందికొండ ప్రాజెక్టుకు సంబంధించిన జాయింటు ప్రాజెక్టు నివేదికలో లక్ష ఎకరాలమేర తోడిపోత సాగునీటి సౌకర్యాలను విస్తరింపజేసే అవకాశాలున్నట్లు పేర్కొనడం జరిగింది. విస్తరింపచేసే అంశాల పథకంలో భాగం కానప్పటికీ ఆ విధంగా పేర్కొనడ మైంది. పవర్‌హౌస్‌ను నిర్మించిన తరువాత నివేదికలో సూచించిన సలహాలను దృష్టిలో పెట్టుకొని 94,883 ఎకరాల విస్తీర్ణానికి వర్తించే విధంగా 46 ఎత్తిపోతల సాగునీటి పథకాలను ఉద్దేశించడ మైంది. వీటిలో 27 పథకాలు పనిచేయడం ప్రారంభమయ్యాయి. 43,650 ఎకరాల విస్తీర్ణానికి నీటిని సరఫరా చేయడమవుతున్నది. 11 పథకాలు నిర్వహణలో ఉన్నాయి. 8 పథకాలను చేపట్టవలసి వుంది.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:– అధ్యక్షా, మంత్రిగారు ఎడమ చెయ్యికాదు, పుర్రచెయ్య అన్నట్లు చెప్పారు. ప్రధానంగా మద్రాస్, హైదరాబాద్ ప్రభుత్వాల మధ్య ఎలాంటి ఒడంబడికలేదట. 1954లో తయారుచేసిన నందికొండ జాయింట్ ప్రాజెక్టుకు సంబంధించిన నివేదికలో మాత్రం లక్ష ఎకరాలకు నీరు ఇవ్వే ఖరారువుందట. ఎడమకాలువ నుంచి తెలంగాణాకు తక్కువ నీరువస్తున్నందున ఎత్తి పోతలద్వారా నీరు ఇవ్వాలని ఆనాడు ఒప్పందం జరిగింది. ఆ ఒప్పందాన్ని ప్రభుత్వం గౌరవించడం లేదు సహకారరంగంలో 36 వేల ఎకరాలకొరకు 18 లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ రూపొందించి వాటికి వాటర్ ఎలొకేషన్ కూడా చేయడం జరిగింది. కాని ఈనాటివరకూ 24 వేల ఎకరాలకే నీరుపారుతున్నది అంటున్నారు మిగిలినవి నిధుల లభ్యతనుబట్టి చేస్తామంటే ఆనాడు లక్ష ఎకరాలకు నీరు ఇస్తా మన్నది గాలికిపోయినట్టేనా? పోతే పనుల నిర్వహణ ఐ.డి.సి.కి. ఇస్తే ఐ.డి సి. ఈ సంవత్సరం మెయింటినెన్స్ కొరకు రెండుకోట్ల పెట్టిలుకు అడిగిందా లేదా? మీరు 82 నుంచి నిన్నటివరకు చేసిన దానికి 6 కోట్ల లెక్కమాకు చెపుతున్నారు. అసలు ఈ సంవత్సరం ఐ.డి.సి. రెండుకోట్ల విల్లర

అడిగిలే దానికి దిక్కులేదు· రెండో వైపు రైతులు ప్రతి సంవత్సరం ప్రభుత్వం మట్టా తీరగవలసి వస్తోంది· అన్ని ప్రాంతాలకు నందికొండ ప్రాజెక్టు ఆయకట్టులో భాగంగా డెవలప్‌చేయవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది· ఇక్కడ నీళ్లు ఇచ్చే ఉద్దేశం ప్రభుత్వానికి ఉన్నట్టులేదు·

శ్రీ కె· రోశయ్య:– నేను ఉన్నటువంటి విషయాన్ని నివేదించాను, లక్ష ఎకరాలకు నేరు ఇవ్వడం జరగదని చెప్పలేదు· ఇప్పటికి ఏదో ఇచ్చాం, ఇక మావల్లకాదని చెప్పడం కానేకాదు· నిధుల లభ్యతనుబట్టి పూర్తిచేసే ప్రయత్నం చేస్తున్నాం· ఇక ఏ·పి·ఐ·డి·సి·కి· ఇస్తే వారు 2 కోట్ల 12 లక్షల అడిగిన మాట నిజంకాదా అన్నారు, నిజమే· దానిని సాధ్యమైనంత త్వరలో రిలీజ్‌చేయాలని మేము ప్రయత్నిస్తున్నాం· ఆర్థికంగా ఉన్న ఇబ్బందులన్నింటినీ సర్దుబాటు చేసుకొంటూ దబ్బులు రిలీజ్‌చేసేందుకు ప్రయత్నిస్తున్నాం· అంతేకాక 19,144 ఎకరాలకు 9 స్కీమ్స్, 24 647 ఎకరాలకు 11 స్కీమ్స్ కమీషన్ చేయడానికి ఎగ్జిక్యూషన్‌లో ఉన్నాయి· మరొక 8 స్కీమ్స్ బేకప్ చేయవలసిన అవసరం ఉంది· మొత్తానికి కమిట్‌మెంట్ ఈజ్ ఎ కమిట్‌మెంట్· ప్రభుత్వం దినితో చేతులు దులుపుకోవడంకాదు, అవసరంలేదని అనడంలేదు· కాని ఉన్న ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని సర్దుబాటు చేసుకొంటూ చేస్తాం· ఇక వారు చెప్పినట్టు సాధ్యమైనంత త్వంలో ఈ డబ్బును రిలీజ్‌చేసే ప్రయత్నం చేస్తాం·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– ప్రస్తు ఆయకట్టు నిర్వహణకే కాకుండా, నవీకరణ కోసం కూడా ఇంకా నిధులు కావాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాగునీటి అభివృద్ధి సంస్థ కోరినందున, ప్రస్తుత మున్న ఆయకట్టును మాత్రమే నిర్వహించమని ప్రభుత్వం ఆ సంస్థను ఆదేశించింది అన్నారు, అంటే ఏమిటి? ఇక అటుపోకండి, మోటారు చెడిపోతే బాగుచేయకండి, పైపులు పగిలిపోతే చప్పుడు చేయక కూర్చోండి అనే అర్థం కనపడుతోంది, ఆవిధంగా ప్రభుత్వం ఆదేశించడం సబబేనా?

శ్రీ కె· రోశయ్య:– రాఘవరెడ్డిగారూ, మొత్తం కలిపి ఒక సెన్సు ఏమిటంటే, అయ్యా, 9·10 పనిచేస్తున్నటువంటి మిగతావాటికి రిలీజ్ చేయడానికి ప్రయత్నం చేస్తామని అన్నాము కాని వద్దు అని మాత్రంకాదు·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– అధ్యక్ష·····

మిష్టర్ స్పీకర్:– ఇస్తామని చెప్పారు····

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– ఎన్నేళ్లకు ఇస్తారు? వైదరాబాదు ప్రభుత్వంపోయి ఎంత కాలం అయింది 'పెత్తరమాసదాక వుండు పెళ్లి చేస్తామన్నట్లు' వుంది·

శ్రీ డి· రాజగోపాల్:– ఈ రెండవ దశ ఎప్పుడు పూర్తిచేస్తారు? రెండవ విషయం ఏమిటంటే, రాష్ట్ర సాగునీటి అభివృద్ధి సంస్థకు ఎన్ని నిధులు కావాలి? 11 నిర్వహణలో ఉన్నాయి అన్నారు· ఎప్పుడు దాన్ని ప్రారంభిస్తారు?

శ్రీ కె· రోశయ్య:– బ్యాలెన్సు ఎమౌంటు టుబి రిలీజ్డ్ టువార్డ్స్ మెయిన్‌టెనెన్సు ఛార్జెస్ 2·19 కోట్లు అని చెప్పాను· మిగిలిన వాటికి 2·64 కోట్లు కావాలి· 11 స్కీమ్స్ 1/4 కంటీ బ్యూషన్‌తో బేకప్ చేస్తున్నారు· అవి 24,647 ఎకరాల ఆయకట్టుకు ఉద్దేశించింది· స్కీమ్స్ కంప్లీట్‌గా ఎ·పి·ఐ·డి·సి·కి సంబంధించి ముఖ్యంగా ఎనిమిది ఉన్నాయి· 14,200 ఆయకట్టు

అభివృద్ధి పరచడంజరుగుతుంది. ఫేజీలలో మొదటి 10 వేల ఆయకట్టు, 10 వేల ఎకరాల ఆయకట్టు అభివృద్ధి పరచడం, ఇది ఎపిఐడిసి చేపట్టి చేసింది

శ్రీ కే నందగోపాల్ (కోదాడ) – అధ్యక్ష, ఇది నాగార్జునసాగర్ ప్రాజెక్టు అప్పుడు తెలంగాణా ఏరియాలో లక్ష ఎకరాలు సేద్యం వారికి పెట్టడం జరిగింది దానికి కొరకు కాన్సవలగా మంత్రిగారు చెప్పినట్లు 12 ఎల్ఎండి లైనింగ్ కావలసి వచ్చింది దాంట్లో 36 వేల ఎకరాలు సేద్యం అవుతున్నది 36 వేల ఎకరాలు ఇంకా పూర్తి కావలసి ఉంది మూలమే ఉందురుంగ ఇంకా 12 వేల ఎకరాలు మిగిలిపోయింది ఉన్నారు ఎత్తిపోతల పథకాలలో 24 వేల ఎకరాలు చూసి ఇవ్వడం జరుగుతున్నది లేక్ నుండి నీరు తీసుకొని ఇవ్వడం జరుగుతుంది ఎంత వేగంగా పోతే అంత ఎకరాలు ఇవ్వడానికి వీలుంటుంది ఇప్పటికి ఎంతమంది ఎత్తిపోతల పథకాలు పెట్టారు, ఎన్ని ఎకరాలకు పెట్టారు, ప్రస్తుతం ఎంత ఖర్చు అవుతుంది ఇంకా ఎన్ని ఎకరాలకు పెట్టడానికి ఉద్దేశించారు ఎన్ని ఎకరాలకు ఇవ్వడానికి ఉద్దేశించారు ఎన్ని ఎకరాలకు ఇవ్వగలుగుతారు ఎంత ఖర్చు అవుతుంది ఎన్నేళ్ళలో పూర్తి చేస్తారు

(అంతరాయము)

కాలువల క్రింద ఉన్న ఆయకట్టు చేయడానికి ఇంకా 10 వేల ఎకరాలు ఉన్నాయి ఈ సంవత్సరం 54 ప్యాకేజీలు కడితే అక్కడ ఎకరాలు సేద్యం అవుతుంది ఇంకా 10 వేల ఎకరాలకు ఇవ్వడానికి ఏర్పాట్లు చేస్తున్నాము వాటి రిక్వైర్డ్ ఇంకా కొంత ఉంది అవుతుంది ఆ సంవత్సరం ఇవ్వగలుగుతాము ఈ సంవత్సరం పూర్తి చేసి, ఒకవేళ వర్షాలు పడినట్లయితే ఇంకా ఎక్కువ ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తాము కరువు ఉంటే ఎక్కువ ఇవ్వడానికి వీలుంటుంది ఇవ్వడం జరిగింది ఇరిగేషన్ తెలంగాణా ఏరియాకు ఎంతమంది అధికారులు ఇరిగేషన్ అన్నారు ఎంతమంది ఇంజనీర్లు ఉన్నారు 4 ప్యాకేజీలు అయిపోయినట్లయితే ఇంకా ఇంజనీర్లు అవసరం లేదు ఉన్నవారిని ఇతర ప్రాజెక్టులకు పంపిస్తారా లేదా అని అడిగారు ఇంకా 4 ప్యాకేజీలు అయిపోయే వరకు ఇంజనీర్లు అవసరం ఉంటుంది

ఉందో, వీటి నిర్వహణ బాధ్యత పూర్తిగా సాగర్ అధికారులదేనని అలువంటి హామీ ఇచ్చారు నాగార్జునసాగర్ అధికారులే నిర్వహణ చేస్తున్నారా? అలా కాకుండా, ఎ·పి·ఐ·డి·సి·కి ఇవ్వమని చెప్పితే వారికి నిధులు ఇవ్వరు, ఆ నిర్వహణ బాధ్యత స్వీకరించరు· అసలు యిదార్థమైన విషయం కాబట్టి, ప్రభుత్వం దీని మీద స్పష్టంగా చెప్పాలి· ఖమ్మం జిల్లాలో ఎన్ని ఎత్తిపోతల పథకాలు గ్రౌండు అయ్యాయి? ఎన్నిటిని మంజూరు చేశారు? ఇది కూడా అందులో భాగమా? అలాంటి హామీలు ఉన్నాయి· మొట్టమొదటే చెప్పాను – 94,883 ఎకరాలు ఇంతే, యిది 72 మైనర్ ఇరిగేషన్ భాగమా? ఖమ్మం జిల్లాలో సిద్ధేశించిన ప్రాజెక్టుల క్రింద ఎన్ని ఎకరాలు? ఎన్ని గ్రౌండ్ అయ్యాయి; దానితోపాటు వీటి నిర్వహణ బాధ్యత ప్రభుత్వమే తీసుకుంటుందని సాగ్గానం చేశారు చేస్తారా లేదా?

శ్రీ కె· రోశయ్య:– నిర్వహణ బాధ్యతకు సంబంధించినంతవరకు బాలా స్పష్టంగా చెప్పాను· నాగార్జునసాగర్ ప్రాజెక్టు వారే కోపరేటివ్ సొసైటీ నుంచి తీసుకున్నది· అయితే, నాగార్జునసాగర్ ప్రాజెక్టు వారే ఏజెన్సీ పద్ధతి మీద ఎపిఐడిసితో చేయిస్తున్నారు అప్పగించలేదు· ఏజెన్సీ సిస్టమ్ మీద నిర్వహణ చేయిస్తున్నారు· వారికి నిధులు యివ్వలేదు అనే మాట కాదు వారు· 6 కోట్ల 99 వేలు రూ· యివ్వడంజరిగింది ఇంకా యివ్వవలసి వుంది· ఇదికాకుండా, ఎలక్ట్రిక్ ఛార్జెస్ అన్ని కూడా సాగర్నీళ్ళపు నుంచే వేర్చేయడం జరుగుతున్నది· ఖమ్మంమెచేకు సంబంధించిన వివరాలు అడిగారు – మొత్తం డెస్క్రెడెడ్ ఆయకట్టు ఒక్కానల్‌గా కంటెంప్లేట్ చేసిన పథకాలు వున్నాయి కాని ఇందులో ఖమ్మం, నల్గొండకు ఎన్ని? ఎంత ఆయకట్టు అనే సమాచారం రెడిగా నా దగ్గర లేదు, లేసకుని యిస్తాను·

శ్రీ ఎం వెంకట రత్నయ్య (ప్రత్తిపాడు):– నాగార్జునసాగర్ పరిధిలోని ఎత్తిపోతల పథకం క్రింద వున్న సాగుబడికి, మెయిన్‌టెనెన్సుకు ఎకరాకు ఎంత ఖర్చు అవుతోంది? రాబోత, యీ స్కీమ్స్ మొదలు పెట్టినప్పుడు కూడా ప్రభుత్వానికి ఒక అలోచన వుండేది· ఎత్తిపోతల పథకానికి సంబంధించి అయా ఏరియా రైతులతో ఒక కమిటీ వేసి యీ లిఫ్టుగాని, కాలువలుగాని, మెయిన్‌టెనెన్సుగాని కమిటీ పరిధిలోకి యివ్వాలని ఏమైనా అలోచన చేస్తుందా?

శ్రీ కె· రోశయ్య:– అధ్యక్షా, ఆ అలోచన ఏ స్టేజిలో ఉన్నది తెలియదు· వుంటె, మాడమని చెప్పుతాను· ఇటీవల, మిత్రులు శ్రీ దామోదర్‌రెడ్డిగారు ఎత్తిపోతలకు సంబంధించి ఒక సమావేశం పెట్టారు· ఒక వారంలో సమావేశం పెట్టి కోపరేటివ్ సొసైటీ ····

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– ఆ నియోజకవర్గంలో మమ్మల్ని పిలవకుండా పెట్టారు ఆ మంత్రిగారు ····

శ్రీ కె· రోశయ్య:– ఆ సారి, 'కాడా' మీటింగ్‌కు రాఘవరెడ్డిగారిని కూడా తప్పకుండా పిలుస్తాము·

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– మా నియోజకవర్గానికి సంబంధించి, మమ్మల్ని పిలవకుండా మీటింగ్ పెట్టారు· మీరు మా రక్షణకు రావాలి·

మిస్టర్ స్పీకర్:– మీ రక్షణకు వచ్చాను కనుకనే 15 నిమిషాల సమయం ఇచ్చాను· రామయ్యగారూ చెప్పండి·

శ్రీ పి. రామయ్య:– ఈ పథకాలన్నీ కూడా నాగార్జునసాగర్ అయకట్టు క్రింద నిర్వహించాలి అట్లా నిర్వహించకుండా, సాగునీటి అభివృద్ధి సంస్థకు కిరాయికి ఇవ్వారు వారు ఈ సంవత్సరానికి రూ 2 కోట్లకుపైగా అర్పించారు అవునా కాదా? ఈ విషయంలో క్లుప్తంగా సమాధానం చెయ్యాలి మీటింగ్ కూడా పెట్టమనండి.

శ్రీ కె రోశయ్య:– రామయ్యగారు ఎప్పుడు ఏ పథకానికి ఎంత డబ్బు అయిందో, అంతా ఇచ్చే స్థితిలోవాలని నేను కూడా పార్టిసిపేట్ అవుతున్నాను కానీ ఇన్ని పరిస్థితుల్లో అన్నింటి మీదకోవాలి అలోచిస్తానని ఇంతకే చెప్పాను

శ్రీ పి. రామయ్య – అధికారులను, సంబంధిత ఎం ఎల్ ఏ లను సమావేశపరచి, ఏది ముందు, ఏది వెనుక అనేది ఆలోచించాలి ఫలానా క్లియర్ చెయ్యమని ఎందుకు చెప్పారు, క్షుణ్ణంగా పరిశీలించుకున్నట్లుగా లేదు

శ్రీ కె. రోశయ్య:– అమ్మగారు రిలీజు, తెరవని మాడండి స్పష్టంగా చెప్పాను. ఇదివరకే ఇచ్చింది రూ 6 కోట్ల 49 వేలు ఇంకా రూ. 2 కోట్ల 9 లక్షలు అడుగుతున్నారు. దానిని ప్రాధ్యమయినంత త్వరలో రిలీజ్ చేయ్యడానికి ప్రయత్నం చేస్తాననే మాట చెప్పాను. కనుక అది ఎస్యూరెన్స్.

శ్రీ వి వెంకటేశ్వరరావు. – సమావేశం ఏర్పాటు చెయ్యమనండి.

(ఇంటరప్షన్స్) .

మిష్టర్ స్పీకర్:– నో. ఇంక అవకాశంలేదు. కూర్చోండి.

డిగ్రీ కళాశాలలకు యు.జి.సి. గ్రాంట్లు

144–

*4600–సర్వశ్రీ పి. అశోకగజపతిరాజు (విజయనగరం), జి. ముద్దుకృష్ణమనాయుడు:– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఇతర రాష్ట్రాలలో ఎక్కువ శాతం ఉండగా దానికి విరుద్ధంగా, రాష్ట్రంలో సుమారు 340 డిగ్రీ కళాశాలలు ఉండగా అందులో 48 శాతం మాత్రమే యు.జి.సి. మరియు ఇతర కేంద్ర ప్రభుత్వ సహాయం పొందుతున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, అందుకుగల కారణములేవి; పెద్ద సహాయాన్ని పొందుటకు తీసికొన వలసిన చర్యలేవి?

ముఖ్యమంత్రి తరఫునన ప్రాథమిక, మాధ్యమిక విద్యాశాఖమంత్రి (శ్రీ పి.వి. రంగారావు):–

(అ) రాష్ట్రంలోని 405 డిగ్రీ కళాశాలల్లో 193 కళాశాలలు విశ్వవిద్యాలయ గ్రాంట్ల సంఘం నుండి సహాయం పొందుతున్నాయి. రాష్ట్రంలో 47.6 శాతం కళాశాలలు విశ్వవిద్యాలయ గ్రాంట్ల సంఘం సహాయం, ఇతర కేంద్ర సహాయం పొందుతున్నాయి.

(ఆ) సభ సమక్షంలో ఉంచిన వివరణలో సూచించినట్లుగా, కొన్ని షరతులు హరి చేసిన కళాశాలలకు మాత్రమే విశ్వవిద్యాలయ గ్రాంట్ల సంఘం గ్రాంట్లు లభ్యంగా ఉన్నాయి·

ఈ క్రింది చర్యలను తీసుకోవడం జరిగింది:

(i)కళాశాలలకు శాశ్వత గుర్తింపు ఇచ్చేటట్లు చూడవలసిందిగా విశ్వవిద్యాలయాలకు, కళాశాల విద్యాశాఖ డైరెక్టరుకు విద్యాశాఖ లేఖ వ్రాసింది·

(ii)కళాశాలలకు అభివృద్ధి ప్రణాళికలను తయారుచేయడం. విశ్వవిద్యాలయ గ్రాంట్ల సంఘంతో సంబంధం పెట్టుకొని, విశ్వవిద్యాలయ గ్రాంట్ల సంఘం నుండి సహాయం పొందడానికి తీసుకొనే చర్యలను పర్యవేక్షించే బాధ్యతను ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్య రాష్ట్రమండలికి అప్పగించడం జరిగింది·

(iii) విశ్వవిద్యాలయ గ్రాంట్ల సంఘంవద్ద 12 కళాశాలలకు సంబంధించిన ప్రతిపాదనలు పెండింగులో ఉన్నాయి· ప్రణాళికా సహాయాన్ని ఖరారు చేయడానికి విశ్వవిద్యాలయ గ్రాంట్ల సంఘానికి చెందిన బృందం 1992, జనవరిలో రాష్ట్రాన్ని సందర్శించనున్నది·

ప్రశ్నలోని (ఆ)కు వివరణ:–

<u>విశ్వవిద్యాలయ గ్రాంట్ల సంఘం సహాయాన్ని పొందడానికి కళాశాలను అనుమతించే షరతులు</u>:–

1· సంబంధిత విశ్వవిద్యాలయాలు, కళాశాలకు శాశ్వత గుర్తింపు ఇవ్వాలి·

2 కళాశాలలో కనీసం నాలుగు బోధనా విభాగాలు ఉండాలి· ప్రిన్సిపాల్, ఫిజికల్ ట్రయినింగ్ ఇన్స్ట్రక్టర్/ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టరును మినహాయించి కనీసం పదిమంది శాశ్వత ఉపాధ్యాయులు ఉండాలి·

3· డిగ్రీ కళాశాలల్లో కనీసం 250 మంది విద్యార్థులు అంతకంటే ఎక్కువగా ఉండాలి· (2 దశ తరువాత) మహిళా కళాశాలలకు, వెనుకబడిన/గ్రామీణ ప్రాంతాలలో ఉన్న కళాశాలలకు 150 మంది విద్యార్థులు ఉండే విధంగా సడలింపు ఉంది·

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, the Minister, in his answer, has stated that 405 degree colleges exist in the State out of which only 193 colleges are getting UGC grant, i.e. about 47.6 per cent. He has also stated that 12 colleges only are going to be considered by 1992. There are large number of States which are getting higher percentages of UGC grant. Can the Minister tell us how much the States of Uttar Pradesh, Gujarat and Maharashtra are getting? Even out of these 405 degree colleges which are yet to get the UGC grant, how many are managed by the State Government?

Dr. P.V. Ranaga Rao:- The Hon. Member is right. In other States there are more number of colleges which are recognised and the UGC is extending assistance to them. For instance, in Karnataka out of 677 colleges 330 colleges are admitted, i.e.,

48 per cent colleges are being given assistance by the UGC. In Kerala, out of 208 colleges 151 colleges are getting the assistance from UGC, i.e. 72 per cent. In Madhya Pradesh out of 530 colleges 362 colleges are getting the assistance from UGC i.e. about 68.3 per cent. In Maharashtra out of 880 colleges, 550 colleges are getting the assistance from UGC, i.e. 62.5 per cent. In Orissa out of 252 colleges 133 colleges are getting the assistance from UGC i.e. 52.7 per cent. In Tamil Nadu, out of 314 colleges 239 colleges are getting the assistance i.e. 75.8 per cent.

Dr. P. Ashoka Gajapathi Raju:- Our State is getting much less. The Minister has given the position obtaining in Uttar Pradesh, Maharashtra, etc. Our State is backward. It proves that the Andhra Pradesh State Council of Higher Education, which is entrusted with this job, is not doing any job. What steps the Government will initiate to see that the colleges in Andhra Pradesh receive the UGC assistance to which they are entitled?

Dr. P.V. Ranga Rao:- There are pre-conditions.

Sri P. Ashoka Gajapathi Raju:- Those are fulfilled.

Dr. P.V. Ranga Rao:- Let me explain. The Council for Higher Education has recently called a meeting of all the Deans of various Universities. They are trying to help colleges as to how best they come under the norms envisaged by the University Grants Commission and get as much assistance as possible. Now the Deans are supposed to assist each college about their requirements and send the proposals to the University Grants Commission so that the UGC could extend full assistance to these colleges.

శ్రీ జి· ముద్దుకృష్ణమనాయుడు:– అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెబుతూ దేశంలోనే మన రాష్ట్రం తక్కువ శాతం గ్రాంట్లు పొందుతున్నట్లు చెప్పారు· 47.6 శాతం వచ్చినట్లు చెబుతున్నారు· మొత్తం మీద కేరళ తప్ప, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలలో కూడా 50 శాతం బిలో ఉంది· యు·జి·సి· ఢిల్లీలో ఉంది· ఆ చుట్టుపక్కల రాష్ట్రాలలో 80 నుండి 90 శాతం వరకూ గ్రాంట్లు తీసుకున్నారు· యు·పి·, రాజస్థాన్, హర్యానా, మహారాష్ట్ర, ఎం·పి· రాష్ట్రాలు దగ్గరగా ఉన్నాయి కనుక అక్కడకు వెళ్ళి, మేనేజ్ చేసుకుంటున్నాయి· పాపం రావడంవల్ల కూడా లాభం పొందుతున్నారు· మనం మూరం కావడంవల్ల వెళ్ళలేకపోతున్నాము· సెంట్రల్ గవర్న మెంటుకు సంబంధించి అన్ని ఆఫీసులకూ రీజనల్ ఆఫీసులు మద్రాసు, బెంగుళూరు, హైదరాబాదులలో ఉన్నాయి· యు·జి·సి· రీజినల్ ఆఫీసు కూడా హైదరాబాదులో పెట్టాలని ఇప్పుడు ప్రధానమంత్రిగా ఉన్న పి·వి· నరసింహారావుగారు, అప్పుడు మానవవనరుల శాఖామంత్రిగా ఉండగా, నేను విద్యాశాఖామంత్రిగా ఉన్నప్పుడు రికమెండ్ చెయ్యడం జరిగింది· వారు కన్విడర్ చేస్తామనీ, ప్రధానమంత్రిగారితో చెబుతాననీ అన్నారు· వారే ఇప్పుడు ప్రధానిగా ఉన్నారు· మంత్రిగారి ఫాదరే కనుక వారు ప్రధానిగా ఉన్నారు కనుక వారి యొక్క గుడ్ ఆఫీసెస్ ఉపయోగించి, యు·జి·సి· రీజినల్ ఆఫీసు హైదరాబాదులో పెట్టడానికి ప్రయత్నం చేస్తారా?

మిష్టర్ స్పీకర్:– ఇక్కడ ఫాదర్‌కీ, వారికీ సంబంధం ఏమిటి? ప్రధాన మంత్రితో అని అనవచ్చును·

శ్రీ జి· ముద్దుకృష్ణమనాయుడు:– నేను ప్రధానమంత్రి అనే అన్నాను· రెండవది పర్మనెంట్ 9·3 ఉ·
ఎఫిలియేషన కావాలి· యూనివర్సిటీ శాంక్షన్ కావాలన్నాము· యూనివర్సిటీ వాళ్ళు ఇవ్వడంలేదు· అన్ని కండిషన్స్ ఫుల్‌ఫిల్ చేయమని కండిషన్స్ పెడుతున్నారు· కనుక యూనివర్సిటీ శాంక్షన్‌చేసి పర్మనెంట్ ఎఫిలియేషన్ ఇవ్వమని ఆదేశాలు ఇస్తారా?

Sri P.V. Ranaga Rao:- Permanent affiliation is one of the pre-conditions the University is imposed to be eligile to get UGC grant or assistance. ముద్దుకృష్ణమనాయుడుగారు చెప్పినట్లు యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ నుంచి వచ్చే సహాయాన్ని వీలయినంత ఎక్కువగా మన రాష్ట్రానికి తీసుకురావడానికి తప్పకుండా ప్రయత్నం చేస్తాము· కాకపోతే వారు చెప్పిన విధంగా అవకాశంలేదు· కానీ ఈ రాష్ట్రానికి బాధ్యత ఉన్న సభ్యునిగా తప్పకుండా ప్రయత్నం చేస్తాను· నిజానికి ముద్దుకృష్ణమ నాయుడు చెప్పినట్లు ఆంధ్రప్రదేశ్‌లో యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ యొక్క శాఖపెట్టాలని నాకు కూడా చాలా సంవత్సరాలుగా ఉండేది· అదృష్టవశాత్తు ప్రస్తుతం యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ అధ్యక్షులుగా ఉన్నవారు ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన వారే· వారి దగ్గరకు ఈ సమస్య తప్ప కుండా తీసుకువెళతాను· మన అందరి కోరిక ప్రకారం మన ప్రయత్నం సఫలం అవుతుందని ఆశిస్తున్నాను·

శ్రీ జి· ముద్దుకృష్ణమనాయుడు:– ప్రధానమంత్రిగారు చేయాలి· యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ రిజినల్ ఆఫీసు పెట్టాలంటే ప్రధానమంత్రిగారు అప్రూవ్ చేయవలసి ఉంటుంది· పి·వి· నరసింహ రావు గారు మానవ వనరులశాఖ మంత్రిగా ఉన్నప్పుడు మేము రిక్వెస్టు చేసాము· అప్పుడు నేను విద్యాశాఖ మంత్రిగా ఉన్నాను· నిజంగా జెన్యుయిన్, తప్పకుండా ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు· ఇప్పుడు వారే ప్రధాన మంత్రిగా ఉన్నారు· యు·జి·సి చెర్మన్ రామిరెడ్డిగారు ఉన్నారు· ప్రధాన మంత్రిగారే చేయాలి కాబట్టి వారి దృష్టికి తీసుకు వెళతారా? యు·జి·సి· రీజినల్ ఆఫీసు హైదరాబాదులో పెట్టడానికి ప్రయత్నం చేస్తారా? స్పెసిఫిక్‌గా చెప్పమనండి·

మిస్టర్ స్పీకర్:– నో నీడ్ – దృష్టికి తీసకు వచ్చే ప్రయత్నం చేస్తామన్నారు·

శ్రీ జి· ముద్దుకృష్ణమనాయుడు:– సర్, ప్రధానమంత్రిగారే చేయాలి·

మిస్టర్ స్పీకర్:–ప్రధానమంత్రిగారి దృష్టికి తీసుకువెళతాము అన్నారు·

డాక్టర్ పి·వి· రంగారావు:– ముద్దుకృష్ణమనాయుడు గారు ప్రధానమంత్రిగారి దృష్టికి తీసుకువెళతారా అంటే నేనేమి చెప్పగలను· రామిరెడ్డిగారని చెప్పాను· మీకు కొన్ని ఛానల్స్ ఉంటాయి· ఆ ఛానల్స్ ప్రకారం మానవవనరులశాఖ దృష్టికి తీసుకు వెళ్లాలి· యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ దృష్టికి తీసుకువెళ్లాలి· అవకాశం ఉంటే అన్ని ప్రయత్నాలు చేయడానికి శాయశక్తులా ప్రయత్నం చేస్తాను· అన్ని విధాల ప్రయత్నం చేస్తాము· ఇంతకంటే ఎక్కువ చెప్పకూడదు·

శ్రీ ఏ· మాధవరెడ్డి (థోన్సిర్):– అనుమానం వస్తోంది – పోరా ఏమిటి?

Mr. Speaker:- No. I have not asked you, Mr. Madhava Reddy. You should leave this habit. No. I have not given you opportunity.

శ్రీ టి.వి. మోహన్‌రెడ్డి (ఎమ్మిగనూరు):– గత ప్రభుత్వ హయాములో డిగ్రీకాలేజీ ఏర్పాటు కోసం నిధులు కేటాయించడం జరిగింది. ఈ ప్రభుత్వం 1991-92లో డిగ్రీకాలేజీ బిల్డింగ్ కనస్ట్రక్షన్ కోసం ఎంత డబ్బు కేటాయించడం జరిగింది? నా నియోజకవర్గం ఎమ్మిగనూరులో ఇంకా అసంపూర్తిగా ఉంది ఏమయినా నిధులు కేటాయిస్తారా?

Mr. Speaker:– It does not pertain to the question. వారి కాన్‌స్ట్రక్షన్ ట్యుయన్సీ నిధుల గురించి అడుగుతున్నారు. చెప్పండి.

శ్రీ బి.వి. మోహనరెడ్డి:– అధ్యక్షా, ఇక్కడ వినండి. మీరు ఊరికె కాన్‌స్ట్రక్టుయన్సీ అంటే ఎట్లా? గత ప్రభుత్వంలో డిగ్రీకాలేజీ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్‌కు నిధులు కేటాయించడం జరిగింది. 1991-92 డిగ్రీకాలేజీ బిల్డింగును ఎంత డబ్బు కేటాయించడం జరిగింది? అదేవిధంగా నా కాన్‌స్ట్రక్టుయన్సీలో అసంపూర్తిగా ఉంది. ఎంత డబ్బు కేటాయిస్తున్నారు? ఎంతలోపల పూర్తి చేస్తారు?

డా. పి.వి. రంగారావు:– యూనివర్శిటీ గ్రాంట్స్ కమీషన్‌వారు సహాయంలో డిగ్రీ కళాశాలల బిల్డింగ్సు కూడా ఉంటుంది. అది 20 శాతం వరకూ వారు సహాయం అందజేస్తారు. ఆ వనరులను బట్టి మా విద్యాశాఖ యొక్క ఆర్థిక వనరులనుబట్టి వారి కోరికను మన్నించడానికి ప్రయత్నం చేస్తాము. వారి దగ్గర వివరాలుంటే పంపించండి. మేము పరిశీలిస్తాము.

శ్రీ కె. శివరామరాజు (అత్తిలి):– వారు ఇచ్చిన రిప్లయిలో 405 కాలేజీలలో 193 మాత్రం యు.జి.సి. గ్రాంట్సు రిసీవ్ చేసుకుంటున్నాయని చెప్పారు. ఈ 405లో ప్రభుత్వ కళాశాలలు ఎన్ని? ఈ 193లో ప్రభుత్వ కళాశాలలు ఎన్ని? యు.జి.సి. గ్రాంట్స్ రిసీవ్ చేసుకుంటున్నవి ఎన్ని ప్రభుత్వ కళాశాలలు? నారమ్స్ ప్రకారం ప్రభుత్వం కళాశాలలు ఈ పర్సనెంట్ అఫిలియేషన పొందడానికి ఏమిటి అభ్యంతరం? అలాగే టీచింగ్ డిపార్టుమెంటు ఉండి 250 స్ట్రెంగ్త్ ఉంటే యు.జి సి.కి అర్హత ఉందని తమరే ఒప్పుకున్నారు. కనీసం ప్రభుత్వ కళాశాలల్లో మీరయినా ఎందుకు ఇంతవరకూ ప్రయత్నం చేయలేదు? స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ దాని పరిధిలో ఈ ఎన్‌రొన్‌మెంట్ విషయం వాస్తవమయితే ప్రభుత్వ కళాశాలలు పూర్తిగాపొందే అవకాశం ఉంది. దానిని మీరు ఎందుకు ప్రయత్నం చేయడంలేదు?

డా. పి.వి. రంగారావు:– 153 కళాశాలల్లో 65 కళాశాలల్లో యు.జి.సి. గ్రాంట్ క్రింద అర్హత సంపాదించుకున్నాయి. అందులో ఇప్పటికే 12 కళాశాలలు ప్రతిపాదనలు యూనివర్శిటీ గ్రాంట్స్ కమీషను క్రింది పెండింగ్‌లో ఉన్నాయి.

శ్రీ డి. వినమల్లయ్య:– పెండింగ్ ఉన్న కళాశాలల పేర్లు చెప్పమనండి.

మిషన్ స్పీకర్:– పెండింగ్ కళాశాలల లిస్టు పంపుతారులెండి. దానికేముంది.

ఉస్మానియా ఆసుపత్రిలో ప్రాణరక్షక ఔషధాలు

145–

*3172–(యం)–శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ (చాంద్రాయణగుట్ట):– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) హైదరాబాదు, ఉస్మానియా జనరల్ ఆసుపత్రి ప్రాణరక్షక ఔషధాలు మరియు పరికరములు కూడా లేకుండా పనిచేస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, సదరు ఆసుపత్రి పరిస్థితులను మెరుగుపరచడానికి తీసికొన్న చర్యలేవి?

శ్రీ కె· రోశయ్య:–

(అ) లేదండీ, అవసరమైన ప్రాణరక్షణ మందులు, పరికరాలు లభ్యంగా ఉన్నాయి·

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు·

శ్రీ ఎం· ఓంకార్ (నరసంపేట):– అందరికీ తెలిసిన విషయమే· నిత్యం ఇక్కడే చర్చిస్తున్నాం· నిధుల కొరత వల్ల సరయిన మందులు లేవని అనేక సందర్భాలలో, అనేక విషయాలలో మంత్రిగారి దృష్టికి తేవడం జరిగింది· కావలసిన పరికరాలు లేకపోగా కనీసం ఎక్స్-రే ప్లాంట్లు లాంటి యంత్రాలు ప్రాపర్ రిపేర్స్ లేక సంవత్సరాల తరబడీ మూలపడి ఉంటున్నాయి· వాటి విషయంలో తగిన నిధులు కేటాయించి సరిచేస్తారా?

శ్రీ కె· రోశయ్య:– కొంచెం ఎలాబరేట్‌గా చెబుతాను· ఉస్మానియా హాస్పిటల్ రాష్ట్రంలో ఒక ప్రధానమయిన హాస్పిటల్‌గా ప్రభుత్వం ట్రీట్ చేస్తూ ప్రత్యేకమయిన శ్రద్ధ తీసుకుంటోంది· 1990-91 ప్లాన్, నాన్-ప్లాన్ క్రింద రు 6·07 కోట్లు పెడితే ఆ సంవత్సరం ఎ·క·90 కోట్లు పెట్టడం జరిగింది· మొత్తం మీద మందులకు సంబంధించి లాస్టియర్ రు· 165 లక్షల ఖరీదుచేసే మందులు కొన్నాము· ఈ సంవత్సరం ఇప్పటి వరకూ రు· 104 లక్షల ఖరీదుచేసే మందులు కొన్నాము· అందులో లైఫ్ సేవింగ్ డ్రగ్స్ రు· 10 లక్షలకు ఉన్నాయి· అయితే వారు అడిగిన మాట – ప్రతి ఒక్కరికీ ప్రతి మందూ మనం ఇచ్చే పరిస్థితి ఉందీ అని నేను వాదించేదానికి సిద్ధంగా లేను ఉన్నటువంటి నిధులను ఉపయోగించి చేయగలిగినంత చేస్తున్నాము· ఎక్స్-రే ప్లాంట్ మీగతా మెడికల్ ఎక్విప్‌మెంట్ ఔటాఫ్ ఆర్డరయ్యి రిపేర్స్ కావాలి· వాటి గురించి కూడా ప్రయత్నం చేస్తున్నాము· ఎక్స్-రేలు మొత్తం 18లో 4 మాత్రమే పని చేస్తున్నాయి· 14 పనిచేయడం లేదు· వాటికి కావలసిన రిపేర్స్‌కు అయ్యే ఖర్చు రు· 15 లక్షలు· పాత వాటిని బాగుచేయడం అవసరమా లేక కొన్ని కండెమ్ చేసి కొన్నయినా లేటెస్ట్ మెకానిజం ఉన్నవాటిని పెట్టుకోవడము అవసరమా అని ఆలోచిస్తున్నాను· I am attending to it. I assure the Hon'ble Member that every care will be taken as far as medicines are concerned.

శ్రీ ఎం· ఓంకార్:– సర్, రిలవెంట్ ప్రశ్న ఒక్కటే – ఒక సజెషన్ సర్· హాస్పిటల్స్‌కు సంబంధించిన అధికారులతో, అన్ని హెడ్స్ ఆఫ్ డిపార్ట్‌మెంట్‌లతో మీటింగు పెట్టుకుని ఎక్కడెక్కడ, ఏ ఏ యంత్రాలు ఏ రకంగా మూలపడ్డాయో పరికలించమని చెప్పండి· ఆ హోమే ఇవ్వమనండి

శ్రీ కె· రోశయ్య:– ఆ ప్రయత్నం నేను ఇదివరలోనే నేను మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయగానే ఉస్మానియాతో మొదలుపెట్టాను· మిగిలిన హాస్పిటల్స్‌లో కూడా డౌన్ అప్ టు క్లాస్-4 ఎంప్లాయీస్‌తో కూర్చుని హాస్పిటల్స్ అభివృద్ధి చేయడానికి ప్రయత్నం చేస్తాను·

జిల్లా కారాగారములు

146–

*5219– సర్వశ్రీ డి· నరసయ్య, పి· పురుషోత్తమరావు (సిరిపూర్):– హోం శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) అన్ని జిల్లా కేంద్రాలలో జిల్లా కారాగారములను ఏర్పాటుచేయని విషయం వాస్తవమేనా,

(ఆ) తీవ్రమైన క్రిమినలు నేరాలకు విచారణలో వున్న ఖైదీలను సబ్-జైళ్ళలో రిమాండు చేసిన విషయం కూడా వాస్తవమేనా,

(ఇ) మంజూరుచేసిన కొన్ని జిల్లా కారాగారములను యితర ప్రదేశములకు తరలించినారా, అయినచో అందుకుగల కారణములేవి?

హోం శాఖామంత్రి (డాక్టర్ ఎం·వి· మైసూరారెడ్డి):-

(అ) అవునండీ·

(ఆ) అవునండీ

(ఇ) కాదండీ·

శ్రీ పి· పురుషోత్తమరావు:- రెండవ ప్రశ్నకు జవాను అని సమాధానం ఇచ్చారు· ఆదిలాబాద్‌లో సబ్ జైలు నుంచి ఆదిరెడ్డి అన్న నక్సలైటు పారిపోయిన సందర్భంలో అక్కడి జైలు డిస్ట్రిక్ట్ జైలుగా చేయడానికి శాంక్షన్ ఇవ్వడం జరిగింది· అది వాస్తవం కాదా? మారుమూల ప్రాంతంలో ఉన్న జైలును విజయవాడకు తరలించిన మట వాస్తవమా?

డాక్టర్ ఎం·వి· మైసూరారెడ్డి·:- ఆదిలాబాదు జిల్లాలో అసిఫాబాదు వద్ద ఒక సబ్ జైలు అప్‌గ్రేడ్ చేయడం జరిగింది· దానికి కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ ఉన్నాయి· డిస్ట్రిక్ట్ జైలును మార్చింది ఏమీలేదు· విజయవాడ డిస్ట్రిక్ట్ జైలును కూడా అప్‌గ్రేడ్ చేసారు· ఇక్కడ అల్‌రెడీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అంతా ఉంది· డిస్ట్రిక్ట్ జైలు అసిఫాబాదులో కావల్సిన సౌకర్యాలు ఉన్నాయి· ఇక్కడ విజయవాడలో ఉన్న జైలు తాలూకా ఆఫీసులో ఉంది కాబట్టి దానిని డిస్ట్రిక్ట్ జైలుగా అప్‌గ్రేడ్ చేశారు· దానిని కన్‌స్ట్రక్షన్ చేసేదానికి మాత్రం నిధులు మంజూరు చేయడం జరిగింది·

తరకటూరులో వేసవిలో నీరు నిలువచేయు ట్యాంకు

147- ×

*4656-(ఎ)- సర్వశ్రీ బి· వేదవ్యాస్(మల్లేశ్వరం), కె· మదనమోహనరెడ్డి(రాజంపేట):- పురపాలక శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) మచిలీపట్నం పురపాలక ప్రాంతంలోని పౌరులకు త్రాగునీరు సరఫరా చేయుటకై తరకటూరు గ్రామంలో వేసవిలో నీరు నిలువచేయు ట్యాంకుకు 2·50 ఎకరాల భూమిని యిదివరకే కేటాయించిన విషయం వాస్తవమైనా,

(ఆ) అయినచో, దాని కార్యనిర్వహణలో జాప్యమునకుగల కారణమేమి?

పురపాలక శాఖమంత్రి (శ్రీ ఎమ్· నరసింహారెడ్డి):-

(అ) అవునండీ·

(ఆ) మొదటి అంచనాలో వేసవిలో నీరు నిలువచేసే చెరువు నిర్మాణానికి రు· 43·55 లక్షలు కేటాయించడమయింది· వేసవిలో నీరు నిల్వచేసే చెరువు సవరించిన మొత్తము వ్యయాన్ని రు· 4·78 కోట్లకు ఖరారు చేయడమయింది· రు· 935·85 లక్షలు వ్యయంచేసే మొత్తం పథకానికి సంబంధించిన సవరించిన అంచనాను చీఫ్ ఇంజనీర్ (ప్రజారోగ్యం) పరిపాలక మంజూరుకొరకు పంపారు· కాగా, దీనికి మొదటి మంజూరుచేసిన మొత్తం రు· 262·88 లక్షలు· సవరించిన పరిపాలక మంజూరు ప్రకారం 26·4·91 తేదీగల మున్సిపల్ పరిపాలనశాఖ జి·ఓ·ఎం·ఎస్· నెం· 237లో రు· 935·85 లక్షల మొత్తానికి ఉత్తరువులు జారీచేయడం జరిగింది· ఈ పనికొరకు టెండర్లు ఆహ్వానించడమయింది·

డాక్టర్ ఎస్· వేణుగోపాలాచారి (నిర్మల్):– అధ్యక్షా, చెరువు నిర్మాణం నిమిత్తం 2·50 ఎకరాలు సేకరించారు· మరి పనులు ఎప్పటిలోగా పూర్తి చేస్తారు?

శ్రీ ఎం· నరసింహారెడ్డి:– మిగతా పనులు పూర్తి అయ్యాయి· సమ్మర్ స్టోరేజ్ రిజర్వాయర్ పని పూర్తి కావలసి వున్నది· 20·11·91 వరకు టెండర్స్ పూర్తి అవుతాయి· దానికి ఈ సంవత్సరం బడ్జెట్‌లో రు· 100 కోట్లు పెట్టారు· అదివరకు వున్న కెపాసిటీ కంటే రెండున్నర టి.ఎం.సి. ఎక్కువ పెంచినారు· ఒరిజినల్ కెపాసిటీ 1385 మిలియన్ ఘన్నులు వుండినది· ఇప్పుడు 33 వందల మిలియన్ ఘన్నులకు చేసే ప్రయత్నం చేస్తాము·

మెజొగ్‌లో సూపర్ తాప విద్యుత్ కేంద్రము

148–

డా. పి.వి. రంగారావు:– అధ్యక్షా, ఇంతకుముందు నేను చాలసార్లు వారు అడగడం నేను దానిని చర్వితచరణం అని అనుకోకుండా చెప్పడం జరిగింది. వారు ఉపాధ్యాయ వృత్తిని తీసుకో డానికి అర్హత ఉన్న నిరుద్యోగులైన వారు. కాని క్వాలిఫైడు టీచర్సు కారు. అందులో వారు టీచర్సుగా రావడానికి క్వాలిఫైడు టీచర్సు కాదు. ఇది చాలా సున్నితమైనటువంటి రాజ్యాంగ సమస్య. ఈవేళ మధ్యాహ్నం మూడు గంటలకు....

(ఇంటరప్షన్లు)

ప్రాథమికంగా చర్చలు జరపడానికి ప్రతిపక్ష నాయకులను ఆహ్వానించడం జరిగింది.

శ్రీ కె. ఎర్రన్నాయుడు:– అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లాలో రైతాంగానికి వరప్రసాదం వంశధార. వంశధార రెండవదశ గురించి ఒరిస్సా ప్రభుత్వంతో సంప్రదించి కేంద్ర ప్రభుత్వం క్లియరెన్సు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం జాప్యము చేస్తున్నది, రాష్ట్ర ప్రభుత్వ లోపము అని చెప్పి ఈ మధ్యన పార్లమెంటులో ప్రశ్నోత్తరాల సమయంలో అక్కడ ఇరిగేషన్ శాఖామంత్రిగారు ప్రస్తావించారు. అది రాష్ట్ర ప్రభుత్వ లోపము అని చెప్పి మినిష్టరుగారు పార్లమెంటులో చెప్పారు కాబట్టి రాష్ట్ర ప్రభుత్వము ఏమి చర్యతీసుకుంటుందో తెలియచేయాలి. మరి రోశయ్యగారు ఉన్నారు ఇప్పుడు. మేజరు ఇరిగేషన్ మాస్తున్నారు. కాబట్టి వంశధార రెండవదశ గురించి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి జాప్యము వల్లే మేము క్లియరెన్సు ఇవ్వలేకపోతున్నాము అని చెప్పి ఈ మధ్య ప్రశ్నోత్తరాల సమయంలో పార్లమెంటులో నీటిపారుదలశాఖ మంత్రి స్పష్టంగా చెప్పారు. అసలు మన దగ్గర జాప్యము లేదు అని చెప్పి ముఖ్యమంత్రిగారు ఎన్నోసార్లు ఈ శాసనసభలో

చెప్పారు· అంటే ఇక్కడ చెప్పినటువంటి సమాధానానికి పార్లమెంటులో ఆ మంత్రిగారు ఇచ్చిన సమాధానం భిన్నంగా ఉంది కాబట్టి దీనిని గురించి మీరు అధికారులతో సంప్రదించి మన మీద బాధ్యము అని చెబుతున్నారు కాబట్టి ఇది శ్రీకాకుళం జిల్లా ప్రజలకు చాల నిరాశగా ఉంది కాబట్టి మీరు వెంటనే అధికారులతో సంప్రదించి ఈ రాష్ట్ర ప్రభుత్వం బాధ్యము అయితే వెంటనే మీరు కేంద్రానికి నివేదిక పంపించాలి అని చెప్పి మీ ద్వారా నేను గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను·

శ్రీ కె· రోశయ్య:- అధ్యక్షా, ఈ వంశధార స్టేజీ 2 గురించి గతములో కూడ ఒరిస్సా ముఖ్యమంత్రి అయినటువంటి బీజూ పట్నాయక్‌తో ఉత్తరప్రత్యుత్తరాలు జరపడమే గాకుండా వారితో నేను ఒక సందర్భంలో పెర్సనల్‌గా కలిసి కూడ మీతో మాట్లాడాలి మేము రావడానికి తయారుగా ఉన్నాము అని అంటే వారు నేను సమయాన్ని కేటాయించి మీకు ఉత్తరం వ్రాస్తాను అని చెప్పారు· ఏమైనప్పటికి కూడ మరల ఒకసారి రిమైండుచేసి ముఖ్యమంత్రిగారి చేత ఉత్తరం వ్రాయించి త్వరిత గతిని ఉభయులం కూడ చర్చించుకుని ఈ సమస్యను సార్థ్యం అయ్యే దానికి ప్రయత్నం చేస్తానని చెబుతున్నాను·

Sri Mohd. Virasat Rasool Khan (Charminar):- Mr. Speaker Sir, I would like to bring to your kind notice the pathetic condition of the M.C.H. roads and its financial crisis.

There are number of open S.W. drains and man-holes without covers in the twin cities. Some pedastreans have died by falling n the coverless man-holes.

Yesterday, a child of 2½ years Fatema Tabassum, in my Constituency, has fallen down in open S.W. drain and her body was traced at 9-00 p.m. During the last two years 4 children were died and this is the fifth case. We have referred this matter to the Municipal authorities. Till now they have not taken any action and the people in the locality are so agitated that they have not allowed to remove the dead body. They wanted to take the dead body to the Municipal Administration Minister. It was only at my intervention the body was removed.

I request the Minister for Municipal Administration to give instructions to the Municipal authorities immediately to lay the S.W. drains and announce exgratia to the parents of the girl who has died by falling in the S.W. drain.

Minister for Municipal Administration (Sri M. Narasimha Reddy):- Yesterday itself, it was brought to my notice, I have instructed the Municipal Commissioner to announce exgratia and execute the work i.e., laying the covers on the open man-holes immediately.

శ్రీ ఎం· ఓంకార్:- అధ్యక్షా, ఇది విద్యుచ్ఛక్తి శాఖకు సంబంధించిన విషయం· ఎలక్ట్రిసిటీ మంత్రి సమరసింహారెడ్డిగారు దీనిపై కోరుతున్నాను· వరంగల్ జిల్లా నర్సంపేటలో కరెంటు ఫెల్యూర్స్ చాలా ఉంటున్నాయి· ఎలక్ట్రిసిటీ వాడకందారుల సంఖ్యపెరిగి కరెంటు లోడ్ ఎక్కువ అయి మీటర్లు కాలిపోతున్నాయి· ఈ విషయంలో అక్కడ రైతులు అందరూ నా దగ్గరకు వచ్చారు· కాబట్టి యీ విషయంలో నర్సంపేటలోని సబ్‌స్టేషన్ కెపాసిటీ పెంచాలంటే చూస్తామని పరిశీలిస్తామన్నారు· పైరులు ఎండిపోతున్నాయి· ఇది చాలా కష్టపరిస్థితి· కాబట్టి ఎలక్ట్రిసిటీ సప్లయి ఆగకుండా సబ్ స్టేషన్ కెపాసిటీ పెంచాలని మంత్రిగారిని కోరుతున్నాను·

Sri D.K. Samarasimha Reddy:- I have made a note of it. I will call the officials concerned, enquire and see that the matter is settled.

Dr. J. Geetha:- Sir, thank you very much for the opportunity which you have given and for which I am awaiting for the last few days. అధ్యక్ష, గత కొద్ది రోజుల క్రితము డక్కన్ క్రానికల్‌లో నేను ఒక బాధాకరమైన వార్త చదివాను· అదేమంటే ఒక చిన్నపిల్లవాడు స్కెంట్ ఆన్స్ స్కూలు ముందు బస్సు క్రిందపడి చనిపోయినాడు· ఆ విషయంలో వారి తల్లితండ్రులు ఎంతో ఆందోళన చెందుతున్నారు· వారి తల్లితండ్రులకిది ఒక గంభీరమైన సమస్య· బస్సు డ్రయివరు ఆ సమయంలో స్పీడు తగ్గించుకొని ఉంటే, లేకపోతే స్కూలు ముందు స్పీడు బ్రేకర్స్ ఏర్పాటు చేసి ఉంటే యీ ప్రమాదం జరిగి ఉండేది కాదు· అంతేకాకుండా స్కూలు టైమింగ్సు కూడా మారిస్తే యీ ప్రమాదాలు జరగవు· స్కూల్సు టైమింగ్సు మార్చడానికి ప్రభుత్వమువారు ఏమైనా ఆలోచన చేస్తారా?

مسٹر اسپیکر :۔ اگر آپ ہندی میں کہیں تو تین زبانوں میں کہے جیسا ہوتا ہے۔

شریمتی جی گیتا ریڈی :۔ میں وہی پوچھنا چاہتی ہوں کہ اس ڈرائیور کے خلاف کیا کاروائی کرنے والے ہیں۔ اور ایسے حالات رونما نہ ہونے کے لئے منسٹر صاحب کیا اقدامات کرنے والے ہیں۔

శ్రీ సివాచ్· విద్యాసాగరరావు:- అధ్యక్ష యిపుడు మంత్రులు ఎవరూ యీ సభలో లేనపుడు మీరు ఎవరో ఓ మంత్రిగారు దానిని నోటీచేసుకొని సమాధానం ఇవ్వమని అంటే ఎట్లాగు? బాధ్యతతో విషయాలు చెబుతాము కాబట్టి బాధ్యతగల మంత్రి నోటీచేసుకొని మాకు సమాచారం యివ్వాలి కదా?

Indian Express Dt. 18-9-1991---

"But information made available to Indian Express indicates that an amount of Rs. 39 crores was already paid either by way of commission to the Consultant M/s. Rheinbrau Engineering or to M/s. Krupp, SCCL had informed the public investment Board of the Central Government that the payment had been made.

Letter of Intent:- Another point to be noted is that the Minister insisted that no letter of intent was issued by SCCL, leave alone an agreement.

A Telex message received by the Company speaks for itself. We just learned that the Kreditanstat Fuer wiederanfbau (KFW) has sent a telex to you with their comments on the contract drafts. We understand that KFW have agreed to the contract drafts as initialed by SCCL and KOS Consortium only a few points need clarification by SCCL and KOS consortium" the telex message says, indicating that a draft agreement existed and that a nod of approval was all that was required."

Mr. Speaker:- You must send a petition.

శ్రీ కె· విద్యాధరరావు:- అధ్యక్ష, న్యాయశాఖ మంత్రిగారు సింగరేణి కాలరీస్ మీద లెటర్ ఆఫ్ ఇంటెంటు కొరకు రెండు కోట్ల రూపాయలు తీసుకొన్నందుకు We demanded his resignation also. We must know what action he has taken.

ఇపుడే వైద్య, ఆరోగ్య శాఖామంత్రి రోశయ్యగారు వారి శాఖలో అవినీతి జరిగిందని 5 గురు ఉద్యోగులను సస్పెండు చేసారు· కాని మన న్యాయశాఖ మంత్రిగారు మాత్రం సింగరేణి గనులలో జరిగిన అవినీతిమీద అక్కడ ఉద్యోగుల మీద ఏమి యాక్షన్ తీసుకోలేదు· అంతేకాకుండా యిక్కడ సమరసింహారెడ్డిగారు యీ హౌస్‌ను తప్పుదోవ పట్టిస్తున్నారు· అయన అన్నది ఏమిటంటే సింగరేణి గనులలో ఉద్యోగులు ఒక్క రూపాయి కూడా డబ్బు తీసుకోలేదన్నారు·

Mr. Speaker:- You give a petition. You cannot raise more than this.

Sri K. Vidyadhara Rao:- Yes. We want to send it. It is a breach of privilege.

Mr. Speaker:- Let me look into it.

Sri K. Vidyadhara Rao:- Sir, the mike is withdrawn. How it is withdrawn? How can you withdraw the mikes for Opposition Members?

మిష్టర్ స్పీకర్:- సభ్యులు అందరూ ఒకేసారి మాట్లాడితే ఎట్లాగు మైకు వస్తుంది·

Sri K. Vidyadhara Rao:- I am demanding. The Hon.ble Minister has assured the House previously. What is the action taken on the erring officials in regard to the awarding of the contract? An amount of Rs. 25 corres was misappropriated. We want to know the details. We demand to know.

Mr. Speaker:- You please see the rule, 149 which says "A Member wishing to raise a question of privilege shall give notice in writing to the Secretary before the commencement of the sitting on the day the question of privilege is proposed to be raised. If the question of privilege raised is based on a document, the notice shall be accompained by the document."

The understanding is - that you want to raise and you want "no objection" for it. You want to be given the answer immediately. This is not the thing - What is this?

శ్రీ కె· విద్యాధరరావు:- సార్, మీరు దయచేసి నన్ను అర్థంచేసుకోవాలి· నేను ప్రివిలేజ్ నోటీసు ఒకటి ఇచ్చాను· దాని మీద మీరు రూలింగ్ ఇవ్వండి మేము కాదనడంలేదు· కాని, మంత్రిగారు ఎస్యూరెన్స్ ఇచ్చారు·

Mr. Speaker:- I will look into it.

శ్రీ కె· విద్యాధరరావు:- మంత్రిగారు ఎస్యూరెన్స్ ఇచ్చారు· ఆ ఎస్యూరెన్స్ గురించి ఇక్కడ సమాధానం ఇవ్వాలి·

శ్రీ ఎ· మాధవరెడ్డి:– మాటమాటికి లేచే సమరసింహారెడ్డిగారు ఈవేళ లేవడంలేదు·

Mr. Speaker:– Again – you want to raise such things.

Sri K. Vidyadhara Rao:– He is right Sir. అనవసరంగా లేచే మనిషి ఈవేళ లేవరేమి?

Mr. Speaker:– (Indicating to Sri D.K. Samarasimha Reddy) – Do you want to give a clarification?

శ్రీ సిపాచ్· విద్యాసాగరరావు:– ఇప్పుడు విద్యాధరరావుగారు ఏ సబ్జెక్టు అయితే మాట్లాడుతున్నారో – బ్రీచ ఆఫ్ ప్రివిలేజ్ మోషన్ మీద మేము సంతకం పెట్టాము, మేము కూడా ఇచ్చాము· ఆ ప్రివిలేజ్ మోషనులో మీకు ఏదయితే క్లెమ్ ఉందో ఆ క్లెమ్ డిస్‌పెన్స్ చేయవచ్చు· ఎందుకు డిస్‌పెన్స్ చేయమంటున్నాము అంటే మంత్రిగారి యొక్క ఉత్సాహం మీరు చూశారు ఆయన ఏ విధంగా జవాబు ఇచ్చారో?

మిష్టర్ స్పీకర్:– దానికి దీనికి సంబంధంలేదు·

శ్రీ సిపాచ్· విద్యాసాగరరావు:– వారికి అవసరంలేదు· మేరు డిస్‌పెన్స్‌చేసి··· kindly you can ask the Minister to clarify. He is ready to reply Sir. Because he has said – he has vehemently said, that not even a single pie was spent.

Mr. Speaker:– As per 149, I shall look into.

Sri Ch. Vidyasagar Rao:– Kindly refer this to Privileges Committe Sir.

Mr. Speaker:– Definitely – you have to apply. Please send the petition and as per rules, I will examine it.

శ్రీ సిపాచ్· విద్యాసాగరరావు:– మీరు అది రిఫర్ చేయండి· ప్రివిలేజ్ కమిటీకి రిఫర్ చేయండి·

Mr. Speaker:– Now let us go for 304 notices please.

శ్రీ పి· నాగేశ్వరరావు:– మీరు ఏదో డెసిషన్ తీసుకోవాలి·

మిష్టర్ స్పీకర్:– నేను ఇప్పుడు చెప్పాను· పిటిషన్ రిఫర్ చేయమన్నారు· దాని డెసిషన్ తీసుకుంటాను· చూసి 15 నిముషాలలో తీసుకుంటాను·

Sri P. Ashoka Gajapathi Raju:– Sir, there is a Point of Order.

Mr. Speaker:– Let the Minister reply please.

శ్రీ కె. విద్యాధరరావు.- హౌసుకి ఎస్యూరెన్స్ ఇచ్చారు. He has assured the House to inform about the action taken against the person - Mr. Sethuraman for misapproriation of lakhs of rupees Sir.

మిష్టర్ స్పీకర్:- అసెంబ్లీ అయ్యే లోపుగా అని చెప్పినట్లు ఉన్నారు.

శ్రీ కె. విద్యాధరరావు.- ఎప్పుడు సమాధానం చెపుతారు? చెప్పమనండి.

మిష్టర్ స్పీకర్:- అది వారు చెపుతారు. ఎప్పుడు సమాధానం చెపుతారో అన్నది చెపుతారు. ఇప్పుడే చెప్పేయ్యండి అంటే if you want now - you cannot demand. No. No. It cannot be. Let them reply.

Sri K. Vidyadhara Rao:- Sir, (looking at Sri D.K. Samarasimha Reddy) he wants to be more active than Mr. Rosaiah Sir. Let him reply. Rs. 250 crores has been misappropriated.

Mr. Speaker:- I could not have allowed but he has come forward.

శ్రీ కె విద్యాధరరావు:- రెండు కోట్ల రూపాయలకే ఆయన అయిదుగురిని సస్పెండ్‌చేశారు. రూ. 250 కోట్ల నష్టం జరిగినప్పుడు ఈయన ఊరుకుంటారా?

Sri D.K. Samarasimha Reddy:- Sir, I do not deny any crucial pleasure in suspending the officers. Sir, if it is necessary, if the things warrant to suspend, definitely we will not hesitate even for a minute... Sir, if he has any crucial pleasure to be derived by that, I can only sympathise with him. Sir, I gave an assurance to this august House. I stick to it. I will abide by the statement what I made before this august House.

Sri K. Vidyadhara Rao:- Sir, he cannot go on using unparliamentary words such as "Crucial pleasure" - what does it mean? It may be a pleasure for him always to insult the Opposition...

Sri D.K. Samarasimha Reddy:- Sir, I can vouchsake the Hon.ble Member that the word what I used is not unparliamentary.

(Interruptions)

(Bell)

మిష్టర్ స్పీకర్:- 304 ఎప్పటికి కంప్లీట్ అవుతుంది? You will not allow to go ahead with the 304 please. he does not mean it unparliamentary. If it is unparliamentary I will look into it, but it is not the way.

(Interruptions)

మీరు రెండు 304లు తీసుకోనివ్వరా?

Sri K. Vidyadhara Rao:- Sir, he may be.... thinking....

Mr. Speaker:- I said - if it is unparliamentary, I will look into it please. నేను చెప్పాను - అన్‌పార్లమెంటరీ ఉంటే అది చూస్తాను· ఆయన అసెంబ్లీ అయ్యేలోపల అని ఎజెండ్ అయి ఉంటాను అన్నారు·

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, there is a point of order. Please allow me to raise the point of order sir.

శ్రీ కె· విద్యాధరరావు:- నేను మాట్లాడుతూ ఉండగా మైక్ వితీడ్రా చేశారు·

మిష్టర్ స్పీకర్:- వారు వితీడ్రా చేయలేదు· మీకు ఎప్పటికి ఇమ్మనే - మీరు అల్‌వేజ్ మాట్లాడతారని·

శ్రీ కె· విద్యాధరరావు:- ఇప్పుడు మంత్రిగారు - when we have demanded that action should be taken against the corrupt Official - on it, he has also admitted that Rs. 1.25 crores was misappropriated by Mr. Sethuraman. Demanding the suspension and action against that person - if he feels that it is a crucial pleasure, does it mean that he wants to support that man? He himself has made that statement. Has he received a part of that money? Has he recived a part of that money for....

Mr. Speaker:- He would like to abide by the statement. He would like to take action as per his promise. As he has promised, he will take action. ఇప్పుడు అంతకన్నా మీరు ఎక్కువ తీసుకునేది ఎందుకు - ప్రామిస్ చేసినది ఇస్తారు·

Sri K. Vidyadhara Rao:- Sir, if the Government feel to punish the corrupt official, not necessary - I do not know where the Government is going to lead to - but people are there to judge the Government.

Mr. Speaker:- Yes - thank you. We are going behind the time. How do you complete the agenda before time please?

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, Point of Order is there. I quote the Rule Sir. Please permit me.

Mr. Speaker:- How do you expect me to complete before 10 minutes to 12 please?

Sri P. Ashoka Gajapathi Raju:- Sri, I want to draw your kind attention to Rule 43 and sub-rule 22 and rule 56. As per rule 56: "No motion which seems to raise discussion on a matter pending before any statutory tribunal or statutory authority performing any judicial or quasi-judicial functions or any commission or Court of Enquiry appointed to enquire into or investigate any matter shall ordinarilly be permitted to be moved. This is the rule Sir.

Here, the Government in their answer they have clearly said "Hence the Government orders were issued in G.O.Ms.No. 892, Revenue Department dated 6th October 1990 - pending the Commission of enquiry to enquire into the above allegation" this is their answer Sir. Here also there is some mischief Sir, which I wanted to bring to your notice Sir. In this, under rule, 304 is about the occupation of land belonging to small and marginal farmers and tribals by benami in the village of Vuyyalapalli mandal of Nellore district. While you see the answer, you please see the title of the answer Sir. It is "Statement to be made by the Minister for Revenue, in connection with the notice given under rule 304 of the Assebmly rules - by Shri P. Penchalayya and Sri N. Chandrababu Naidu, M.L.As., regarding the extent of 360 acres of land, acquired by benami names of selfish people in Nindali village of Nellore district during the T.D.P., Government's time by threatening small and marginal farmers - further an extent of 16 acres of land assigned to girijans was forceably taken away by him and drove them out of the village Sir.

This is a misleading statement Sir. The rule says itself, something else - according to the rule book, it says, that when the Commission of enquiry exists, the matter cannot be discussed Sir. So, Sir, we would like to have a Ruling on this 304, before the discussion is taken up.

Sir, I personally do not mind for discussion on any subject but the rules are here.

Mr. Speaker:- Yes - please you see second para i.e. para 2 of the rule. "provided that the Speaker may in his diseretion allow such matter being raised in the House as is concerned with the procedure or subject or stage of enquiry if the Speaker is satisfied that it is not likely to prejudice the consideration of such matter by the Tribunal or Commission or Court of Enquiry".

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, we want a Ruling here.

Mr. Speaker:- You please wait -

(Interruptions)

·00 శ్రీ పి అశోక్‌గజపతిరాజు:- మేము భయపడుతున్నాం అంటున్నారు, మేమేం భయపడడంలేదు We are not afraid at all.

(Interruptions)

Mr. Speaker:- You please, all of you sit down. When you have asked me, I will get the reply. If you want the Government to answer first or not? He will give the anwser. What is there? Let him answer please.

Sri. P. Ashoka Gajapathi Raju:- Sir, this is a Point of Order I have raised. There is a Commission of Enquiry under G.O.Ms.No.892, Revenue Department...

Mr. Speaker:- Yes - Commission of Enquiry is there. But the Rule 43 does not pertain with it. Regarding rule, 56....

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, then the notice is one thing and the matter has been discussed in this House Sir. As the Government had ordered an enquiry, obviously they are dragging their legs on the enquiry Sir. Because there is nothing to enquire about.

Mr. Speaker:- Wait for a minute please. The Government has come forward to say. Let the Government say on this para.

Sri P. Ashoka Gajapthi Raju:- For my Point of Order, we want your Rulling Sir.

(Interruptions)

Mr. Speaker:- Please wait for a minute.

Sri K. Vidyadhara Rao:- Sir, you please give a ruling. We are not against any ruling you give. What you give, will be appreciated in the House.

Mr. Speaker:- You please wait for a minute.

శ్రీ పి నాగేశ్వరరావు – నా సబ్మిషన్ విన్నాక మీ ఇష్టం వచ్చిన నిర్ణయం తీసుకోండి ఈ హౌస్ సక్రమంగా నడవడం కోసం మేమంతా మీకు సహకరించాలి, అందువల్ల ఒక బ్యాడ్ ప్రిసిడెంట్ క్రియేట్ చేస్తే ఇబ్బంది వస్తుంది

మిష్టర్ స్పీకర్ – జుడీషియల్ ఎంక్వయిరీలో ఉన్న మేటర్ గురించి డిస్కస్ చేస్తే ఇబ్బంది, అది రాకుండా డిస్కషన్ చేయవచ్చు ఆ మేటర్ ఉందా, లేదా విచారణ చేయాలి అయినా వారు చెప్పేది విందాం

శ్రీ పి. నాగేశ్వరరావు – ఈరోజు సభ నడవదనే ప్రమాదాన్ని ఇది సూచిస్తున్నది

మిష్టర్ స్పీకర్ – ఎప్పుడూ ప్రమాదమే సూచిస్తుంది, దానిని తట్టుకోవాలి.

శ్రీ సిహెచ్ విద్యాసాగరరావు.– హరిజనులు, గిరిజనులకు చెందిన భూములను ఎవరు బినామీ ట్రాన్జాక్షన్స్ ద్వారా స్వంతం చేసుకొన్నా చర్య జరగవలసిందే మొదటే మీకు మనవిచేశాను, అధికారులు సభను తప్పుదోవ పట్టించారు సింగరేణి కాలరీస్‌కు సంబంధించిన ప్రశ్న వచ్చినప్పుడు సమరసింహారెడ్డిగారు చెప్పింది ఏమిటంటే సబ్జెక్ట్ స్పెసిఫిక్‌గా ఉంటేనే రూల్ 304 క్రింద తీసుకోబడుతుందన్నారు పేపర్లో వచ్చింది, అందరికీ తెలిసింది, అయినా వారు టెక్నికల్‌గా అబ్జక్షన్ ఉందని అనడంతో మేము మళ్ళీ నోటీసు ఇచ్చాం షార్ట్ నోటీస్ క్వశ్చన్ వేసిన తరువాత మళ్ళీ 304 క్రింద నోటీసు ఇచ్చారని వారు స్పష్టంగా చెప్పారు నోటీస్ వేగ్‌గా ఉండకూడదన్నారు అయిన తరువాత అసలు పాత హ్యాసిడింగ్స్ తీసి వందబొబునాయుడుగారిపై ఉన్న ఆరోపణలకు సంబంధించిన విషయంలో ఎంక్వయిరీ పెండింగులో ఉందని అఫిషియల్స్ చెప్పవలసిన బాధాకరమైన పరిస్థితి ఎందుకు వచ్చింది? ఆఫీసర్స్ వారి స్వంత ఒపీనియన్ చెప్పి కేవలం ఎవరి మీదనో బురదచల్లేందుకు మొత్తం సభను తప్పుదోవ పట్టించారు ఈ క్వశ్చన్ ప్రకారంగా అసలు ఎలాంటి సమస్య లేదని చెపితే సరిపోతుంది? అంతేకాకుండా మీరు చెప్పకముందే వారు బాధ్యతారహితంగా ఇదివరకో

శాసనసభలో జరిగిన చర్చను గురించి చెప్పడం అంటే అది బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజ్, గతంలోని హౌసింగ్ బయటకుతీసి దానిపై ఎంక్వయిరీ కమీషన్ ఉంది, కమిషన్ రిపోర్ట్ రావాలన్నారు వివరి పేరాలో క్లియర్‌గా చెప్పారు - "Unless and until the commission submit its report to the Government, it is not possible to say whether the extent of 360 acres of land was secured on benami names by the selfish people at Nandali village, Balayapalli Mandalam of Nellore District, as alleged in the notice. It is also not possible to say whether an extent of 16 acres of land assigned to girijans was focibly taken away by him driving the girijans out of the village. వారికి కూడా అంటే రిపోర్ట్ ఇవ్విన రవీంద్రారెడ్డిగారికి కూడా తెలియదు వారు అంటే ఎవరో, అది తెలియకుండానే సభకు నోట్‌ను సబ్మిట్ చేయడం జరిగింది Focibly taken by him - forcibly driving girjans out of the village - కాబట్టి దీనిని రిజక్ట్‌చేయాలి, and the concerned officials, without any direction from the Hon'ble Speaker - how dare they are to mention the names of two Legislators, Mr. N. Chandrababu Naidu and Mr. G, Muddu Krishnama Naidu, taking the advantage of the proceedings of the House. వాళ్లకు ఏవిధంగా హక్కు ఉంటుంది? What made them to presume? ఏ సభ్యుడు ఇది మాట్లాడారని తీసుకొంటారు? మీరు 304లో ఉన్న అంశాలను ప్రివిలేజ్ మోషన్‌గా బ్రీచ్‌చేసి కన్‌సర్న్‌ఫ్ అఫిషియల్స్‌కు మీరు నోటీసు ఇవ్వండి

శ్రీ సి నర్సిరెడ్డి.- అధ్యక్షా, మనం ఈ సభయొక్క కాలాన్ని సద్వినియోగం చేసుకోవాలి· ఈ పద్ధతికి మనం అలవాటుపడడం చాలా అవసరం అనుకొంటాను· 304లో మాకు క్లియర్‌గా జవాబు వచ్చింది, ప్రతిపక్షం, స్వపక్షం అనే సమస్య కాదు····

Mr. Speaker:- One point Mr. C. Narsi Reddy, I would like to ask you i.e., సబ్‌జుడిస్ కానటువంటి క్వాజిజుడిషియల్ ఎంక్వయిరీలో ఉన్న అంశాన్ని డిస్కస్ చేస్తే ఏంపోయింది?

(అంతరాయం)

Mr. Speaker:- Let him say please. Wait for one minute - అంతా మీరే మాట్లాడితే ఎట్లా?

శ్రీ సి· నర్సిరెడ్డి.- నేను చెప్పేది పూర్తిగా విన్న తరువాత మీరు నన్ను ఏమైనా ప్రశ్నిస్తే సమాధానం చెప్పగలను· నేను ఏమి చెప్పబోతున్నారో ఇంకా చెప్పనేలేదు· నేను చెప్పేది ఏమిటంటే సభలో ఈ విషయం ఇంతకుముందు చర్చించబడింది· చర్చించినప్పుడు ఒక నిర్ణయం తీసుకొన్నామని ప్రభుత్వంవారు చెపుతున్నారు, ఆ నిర్ణయం ఏమిటి? ఈ విషయాన్ని గురించి విచారణ చేయడానికి ఒక విచారణా సంఘాన్ని వేశామన్నారు, అంటే ఈ విషయమ్మై మనం ఖచ్చితమ్మైన ఒక నిర్ణయం తీసుకొన్నాం, మళ్లీ దాని గురించి చర్చించే అవసరం లేదు· అది ఒక కమీషన్ ముందు ఉంది, ఆ రిపోర్ట్ తెప్పించి సభముందు ఉంచే బాధ్యత ప్రభుత్వంపై ఉండింది· సభ ముందుపెట్టి అందులో నిజానిజాలు ఏమిటో కనుక్కొనే అవకాశం కల్పిస్తే బాగుండేది· అదేమీ లేకుండా ఒక విచారణ సంఘం ముందు ఉందనే జవాబు చెప్పినప్పుడు మళ్లీ దాని గురించి చర్చించే అవసరం ఏమి ఉంటుంది? ఈ సభ కాలాన్ని వృధా చేస్తున్నామనేది ఆలోచించాలి

శ్రీ యం. ఓంకార్:- అధ్యక్షా, నేను రెండు అంశాలమీద నా అభిప్రాయాన్ని చెపుతున్నాను, మొదటిది దీనిని 304 క్రింద అడ్మిట్ చేయవచ్చా లేదా అనేది...

మిష్టర్ స్పీకర్:- రిప్లయి తరువాత వస్తుంది కనుక 304 రూల్ క్రింద అడ్మిట్ చేయడానికి అనుమానంలేదు, అడ్మిట్ చేయవచ్చు

శ్రీ యం. ఓంకార్:- నాకు తెలిసింది చెపుతున్నాను టెక్నికల్ కారణంచేత దీనిని 304 క్రింద అడ్మిట్ చేయకపోవడం మంచిది కాదు కాబట్టి అడ్మిట్ చేశారు, ఆ అధికారం మీకు ఉంది. ఇదివరకు సాంప్రదాయం ఉంది. కాని వారు అధికారంలో ఉన్నారు, కలెక్టరుగారు సువోమోటోగా గానే లేక ఎవర్నైనా అప్లికేషన్ ఇస్తేగానీ దురాక్రమణదార్లను తొలగించి భూమిని స్వాధీనం చేసుకొనే హక్కు ఉండనే ఉంది. ఆ పని మీరు ఎందుకు చేయలేకపోతున్నారు? రెండవది - ఎన్. చంద్రబాబు నాయుడుగాని, ముద్దుకృష్ణమనాయుడుగాని అనేకసార్లు ఏమి చెప్పారంటే, హౌసు కమిటీ వేసి పరిశీలించండి అన్నారు మీ యొక్క అధికారులతో కూడా తీసుకొండని అన్నారు. దేనికైనా అనుభవించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు అనేకసార్లు చెప్పినా, చేయకపోతే యీ ప్రభుత్వం చేతగాని తనమా? లేక, క్యారెక్టర్ అసాసినేషన్ కొరకు చేస్తున్నారా? ఏమిటి అసలు యీ సమస్యను చర్చించ కుండా ఉండాలని కాదు, చర్చించండి? అడ్మిట్ చేయడం మంచిదే యీ త్రీపాయింట్సు మీద చెప్పాలి. The Chair has also to see that the House is not debarred from discussing an urgent matter of public importance. Suppose the discussion does not involve a matter width which is pending in the court of law, what would happen? I would like to get that. యీ విషయంలో ప్రిసిడెంట్స్ ఉన్నాయి - అంటే, కోర్టు ముందు ఉన్నంత మాత్రానా ఆ సమస్యను చర్చించ కుండా ఆగలేదు కాబట్టి, ప్రిజుడిస్‌కాని పద్ధతిలో మాట్లాడవచ్చు సార్. మీరు అన్నది కరెక్టు 304 గురించి అడ్మిట్ చేయడం కూడా కరెక్టు... అని చెప్పుతూనే నేను ఏమి అంటున్నాను అంటే, ఇదివరకు సమస్య చర్చకు వచ్చినప్పుడు ఇందులో పేర్కొన్న ఎన్. చంద్రబాబునాయుడు, ముద్దుకృష్ణమనాయుడు ఏమన్నారంటే, మేము అలాంటి భూములను ఆక్రమణ చేయలేదు, చేసి నట్లయితే, మీ అధికారులతో అయినా విచారించి భూముల నుండి తొలగించండి; లేదా హౌసు కమిటీని వేయండని, మీరు ఏది ఛేసినా అనుభవించడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఆ పని ఎందుకు చేయలేదు. క్యారెక్టర్ అసాసినేషన్ కోసమా ఇది నేను అనేది?

మిష్టర్ స్పీకర్:- బాధ్యతలు తీసుకోవడం అనేది....

శ్రీ ఎం. ఓంకార్:- పాలకపక్షం తన యొక్క చేతగాని తనాన్ని, దుర్బుద్ధిని బయటపెట్టు కోవడం తప్ప మరొకటి కాదు.

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, I draw your attention to the matter in the notice. This is the crux of the matter. 'Occupation of lands belonging to small and marginal farmers and title on benami names in Nandali village of Balayapalli Mandal in Nellore district.' In the first paragraph of the answer given by the Government it is stated: Since the name of the individual is not mentioned in the notice, it is difficult to make a specific statement in this regard. However, during discussion on the floor of

the House on allegations raised by some other Members in the Assembly and the discussion that took place in April, 1990 in the august House, the Government has presumed that it is the same subject matter which these people have given notice of. We are not against the discussion. But, this is a continuous attempt to blackmail our legislators by raising incorrect things.

(Cries of 'Shame, 'Shame' from Opposition)

That is our feeling. We are not against discussion.

(ఇంటరప్షన్)

మిష్టర్ స్పీకర్:- మాట్లాడనిచ్చేందుకు సిద్ధంగా లేకుంటే నేను ఏమి చేయాలి .. మ్మె పాయింటు యూ... ఎంక్వయిరీ ఉన్నది, ఎంక్వయిరీలో కూడా చెప్పవచ్చు అయాం నాట్ గివింగ్ రూలింగ్ నౌ .. మిమ్మల్ని అడుగుతున్నాను. దీన్ని, క్వాడ్ పిటిషన్‌గాని, ..

(ఇంటర్వన్స్)

శ్రీ సిహెచ్ విద్యాసాగరరావు:- పాయింట్ ఆఫ్ ఆర్డర్ . 281 క్రింద మీకు తెలుసు - 'No allegation of a defamatory or incriminatory nature shall be made by a member against any person unless the member has given intimation to the Speaker and also to the Minister concerned."

Mr. Speaker:- They have given notice under 304.

Sri Ch. Vidyasagar Rao.- Let us be very serious about it. మాకు అభ్యంతరంలేదు చర్చిస్తాము హరిజన, గిరిజనుల లాండు గ్రాబ్‌చేస్తే - We are the first persons to speak. But, did the learned Members mention these allegations in their notice? No, they have not mentioned in the notice. Only in the reply we have got.

మిష్టర్ స్పీకర్:- రిప్లయి వస్తున్నది కాని, దానిది ఏమీ బాధలేదు .

Sri Ch. Vidyasagar Rao:- Sir, this answer is incriminatory against two Members. As per Rule 281, without notice no incriminatory document or allegation can be made against Members. But, in the reply it is made. Without giving notice can anybody make allegations?

(ఇంటరప్షన్స్)

1.20 నోటీసు ఇవ్వకుండా, ముందుగా చెప్పకుండా, అధికారులు వీరి పేర్లని తెచ్చి, శాసనసభలో ప్రెస్టీజ్ చేసి, పాపం చాలా కష్టపడ్డారు ఇటువైపే కష్టపడ్డారు. అధికారపక్షం వారికెవరి కయినా కావేయాలనే ఆలోచన రాలేదు .

మిష్టర్ స్పీకర్:- 304 నోటీసు క్రింద ఇచ్చిన దానికి జవాబు ఎప్పుడు వస్తుంది? డిస్కషన్ తరువాత వస్తుంది

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- నోటీసులో మెన్షన్‌చేస్తే బాగుండేది. అట్లా చెయ్యలేదు

మిష్టర్ స్పీకర్:- మెన్షన్ చెయ్యఎలసిన అవసరంలేదు దీనికి రూల్ 281 అప్లయికాదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- నోటీసు ఇవ్వకుండానే ఎవరయినా ఎలిగేషన్ చేయవచ్చునా? అధికారులే....

మిష్టర్ స్పీకర్:- ముందు నోటీసుకు ఆన్సర్ వచ్చింది కనుక టేబుల్ మీదకు అట్లా వచ్చింది. అది సెపరేట్ నేను అడ్మిట్‌చేసే విషయంలో నోటీసులో లేకున్నా, అడ్మిట్ చేయవచ్చును. దానికి నాకు బార్‌లేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మాకేమీ అర్థం కావడంలేదు.

మిష్టర్ స్పీకర్:- కమ్యూనల్ రైట్స్ గురించి అప్పుడు వాదించినప్పుడు కూడా మనం వాదించుకుని, తేల్చుకుని - Again we have discussed the matter.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- నోటీసులో లేని అంశాన్ని ఇద్దరు సభ్యులకు ఇన్‌క్రిమినేట్‌గా ఉన్నప్పుడు, ఎలిగేషన్స్‌చేసే అధికారం అధికారులకు లేదు. ఇది సమంజసంకాదు ఉపసంహరించుకోవాలి.

(ఇంటరప్షన్స్)

శ్రీమతి ఎన్. రాజకుమారి (వినుకొండ):- అధ్యక్షా, దయచేసి వినండి. ఈ సభలో ఎవరయినా గ్లాసుతో మంచినీళ్లు తెచ్చుకుని త్రాగవచ్చా? టిఫిన్ బాక్సులు కూడా తెచ్చుకుని తినవచ్చా?

మిష్టర్ స్పీకర్:- దీని మీద తరువాత రూలింగ్ ఇస్తాను. అసలు సబ్జెక్ట్ డీవియేట్ అయి పోతోంది. అసలు సమస్యని డిల్యూట్ చెయ్యాలనుకుంటున్నారా?

(ఇంటరప్షన్స్)

ఇది మంచి పద్ధతి కాదు. వెంకటేశ్వరరావుగారూ మాట్లాడండి.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, నేను సీనియర్‌ని కాను నాకు అవగాహన ఉన్నంత వరకూ ప్రభుత్వ చీఫ్ విప్ అంటే సభా కార్యక్రమాలు సాఫీగా నడిపించడానికి కృషి చెయ్యాలి. దయచేసి ఈ పద్ధతి మంచిది కాదు.

(ఇంటరప్షన్స్)

నాకు అవకాశం ఇచ్చిన తరువాత ఇదే పద్ధతి? మర్యాదేనా?

శ్రీమతి ఎన్ రాజకుమారి:- సభలో గ్లాసుతో మంచినీళ్లు..

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:- Don't make noise. Do you want to dilute the issue?

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- 1990వ సంవత్సరంలో గౌరవమంత్రి రామచంద్రారెడ్డిగారు స్పీకరుగా ఉన్నప్పుడు వ్యక్తుల పేర్లతో ఒక రకమైన చర్చ చాలా ఉద్రిక్త స్థాయిలో జరిగింది. తమరు కూడా ఉన్నారు. రూల్ 281 క్రింద సభలో గల ఏ సభ్యుడినయినా పేరు మెన్షన్ చెయ్యాలంటే, నోటీసు ఇవ్వకుండా చేయరాదనే దానిపై చాలా తీవ్రమైన చర్చ జరిగి, ఒక అవగాహనకు రావడం జరిగింది రూలింగ్ ఇచ్చారు 281 రూల్ గురించి చెప్పారు. దానిలోకి పోను. అయితే ఆ సందర్భంగా ఎలిగేషన్స్, కౌంటర్ ఎలిగేషన్స్ వచ్చాయి. అప్పటి హ్యాసిడింగ్స్ తెప్పించుకుని చదివితే తెలుస్తుంది. ఇదే సభలో గల చంద్రబాబునాయుడుగారి మీద ఒక ఎలిగేషన్ వచ్చింది. అప్పుడు అయన ఛాలెంజి చేశారు. మేము అందరం చెప్పింది ఏమంటే బతకమ్మకుంట, మెహబూబ్ మెన్షన్ వగ్గైరా సమస్యలు వచ్చాయి. ఇటువైపు కానీ అటువైపు కానీ వారి ప్రభుత్వం ఉన్నప్పుడు కానీ, వీరి ప్రభుత్వం ఉన్నప్పుడు కానీ జరిగిన వాటిపై ఒక కమిటీవేసి విచారించాలని కోరాము. కానీ ప్రభుత్వం ఇందులో పక్షపాత ధోరణితో వ్యవహరించి, ఒకవైపే వేశారు. చంద్రబాబునాయుడుగారి మీదే వేశారు. ఛాలెంజ్ చేసిన వారి మీదే వేశారు. అవతలివారు కూడా ఆ ఛాలెంజిని తీసుకుంటే బాగుండేది. అట్లా జరగలేదు అనాడు రెవిన్యూ మంత్రిగా ఉన్నవారు ఆ ఛాలెంజిని సహృదయంతో తీసుకుని రెండు వైపులావేస్తే బాగుండేది. ఈరోజు వచ్చిన అన్సర్ కూడా, నోటీసులో పేరు మెన్షన్ చేయ్యకుండా వచ్చిన దానిని – నేను లాయర్ని కాను కానీ సభా వాక్కుల క్రిందకు వస్తుందని భావిస్తున్నాను. 43వ నిబంధన చూడండి.

మిష్టర్ స్పీకర్:- చూశాను. ముందే చూశాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- ఇది చాలా తీవ్రమైన విషయం. అధికారులు చేశారు. అయితే అధికారులతో ఈ ప్రభుత్వమే చేసింది. కావాలని వారితో చేయించింది. వారి మీద చర్యతీసుకోవాలని, మీరు రూలింగ్ ఇవ్వాలని నా అభిప్రాయం. ఇది పూర్తిగా సభా నియమాలకు విరుద్ధంగా వచ్చిన పరిస్థితి.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, రెండు పాయింట్స్‌కు క్లేరిఫికేషన్ కోరుతున్నాను. ఒకటి. తమరు ఆ స్థానంలో కూర్చొని చాలాసార్లు రూలింగ్ ఇచ్చారు. నోటీసు లేకుండా ఎవరి మీదా కూడా, ఏ సభ్యుడి మీదా కూడా ఆరోపణ చేయరాదని చెప్పారు. రూల్ 281 స్పష్టంగా ఉంది. విద్యాసాగరరావుగారు చెప్పారు. ఈనాడు 304 నిబంధన క్రింద నోటీసును చూస్తే ఎంత వేగంగా ఉందో చూడండి. మంత్రిగారు అంగీకరించారు. వారి జవాబులోనే అంగీకరించారు. అటువంటప్పుడు నోటీసులో లేని అంశాలను తీసుకుని స్పష్టంగా ఇద్దరు శాసనసభ్యులపైన ఆరోపణలుచేస్తే, మంత్రిగారు దానిని డెబిట్ చేశారు. చెయ్యకపోతే – We cannot say that he has made. Because it is tabled in the House, it is the property of the House. Without it being mentioned or raised in the motion moved, he has made an allegation against a Member, that too presuming on the discussion that took place in 1990. 1990లో జరిగిన డిష్కషన్స్ చూస్తే, శ్రీ ముద్దుకృష్ణమనాయుడు మీద ఆ గ్రామానికి చెంది ఏ ఆరోపణా లేదు. I have got the proceedings here. That is again a clear breach of privilege. ఎమరు చాలాసార్లు రూలింగ్ ఇచ్చారు. నోటీసు లేకుండా చెయ్యరాదని 281 రూల్‌తో క్లియర్‌గా

ఉంది· అటువంటప్పుడు మంత్రిగారు ఏ బేసిస్ మీద ఈ సమాధానం ఇచ్చారు? అధికారులు ఏ బేసిస్ మీద ఈ సమాధానం సమకూర్చి, మంత్రిగారి వద్దకు పంపారు? దీనిని బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజ్ క్రింద బ్రేట్‌చేసి, వెంటనే చర్యతీసుకోవాలి· తమరు రూలింగ్ ఇవ్వాలి· ఆ రోజున సింగరేణి కాలరీస్‌లో ఎంప్లాయిమెంట్ ఆఫ్ ఫండ్స్ గురించి, జరిగిన అవకతవకల గురించి స్పష్టంగా మేము నోటీసు ఇచ్చాము· మంత్రిగారు లేవి క్లియర్‌గా లేదనీ, క్లారిటీ లేదనీ అంటూ ఏ సబ్జెక్ట్ మీద చెప్పాలంటే, వెంటనే అడ్జర్న్ చేశారు· ఇక్కడ The Minister himself has agreed that since the name of individual is not mentioned in the notice, it is different to make a specific statement in this regard. నేను ఒకటే అడుగుతున్నాను· పిచ్‌హాంటింగ్, బ్లాక్‌మెయిలింగ్ కాకపోతే, అసమర్థత ప్రకటించడం కాకపోతే ఈ స్టేట్‌మెంట్ ఇచ్చి, ఏ రకంగా వాలంటీర్ చేశారు అని అడుగుతున్నాను· ఒకవైపున మంత్రిగారు····

Mr. Speaker:- I have taken notice, but you are not leaving.

శ్రీ కె· విద్యాధరరావు:- దయచేసి వినండి· సమరసింహారెడ్డిగారు ప్రిసిడెంట్ క్రియేట్ చేశారు· నోటీసు క్లియర్‌గా లేదన్నారు· నోటీసులో లేకుండా ఎలిగేషన్స్ చెయ్యరాదని మీరు చెప్పారు· ఈ 304 నోటీసు అడ్మిజిబిలిటీ క్రింద అడిగారు· Except the procedure or the stage of inquiry, the matter cannot be discussed or raised here.ఇంత వరకే మనకు పరిమ్యూ ఉంది·

Mr. Speaker:- Already it is subjudice and it cannot be discussed. Apart from that, if the Chair feels that if it is a matter of public importance, I have a right to allow it also.

Sri K. Vidyadhara Rao:- I am coming to that. We can discuss the procedure or stage of inquiry. Regarding the matter of urgent public importance, they are in the Government and they could have taken action. But, the Government felt it necessary to appoint a Commission of Inquiry for the purpose of making an inquiry and orders were issued on 6th October, 1990 appointing the Commission of Inquiry.

ఇది కాకుండా అధ్యక్షా ఆ గ్రామంలో ఇంకా ఎవరయినా ట్రైబల్స్ భూములను ఆక్రమించుకున్నారని ఎత్తారు - ఫలానా వారని చెప్పలేదు· దోజ్ హూ హేవ్ ఆక్యుపైడ్ ది ట్రైబల్స్ ల్యాండ్స్ టు ఫోర్స్ అన్నారు· He is at freedom. ఆ గ్రామంలో.- The Department could have furnished the information to him. If the people have occupied the tribal lands, they could have said it. But, when he has not given specific answer that the tribal lands have been occupied by those villagers, how could he volunteer this answer? Is it not prejudicial? Is it not mischevous? Is it not black-mailing? దయచేసి మీరు కనుక ఎలాచేస్తే మా మెంబర్స్‌కి సెల్ఫ్ ఎక్స్‌ప్లనేటరీ క్రింద 284 క్రింద ఎలాచేయండి· We are prepared.

Mr. Speaker:- It is separate. Now, as far as the discussion on sub judice matter also I have given a lot of time.

శ్రీ పి· నాగేశ్వరరావు:- మేము టైం తీసుకోవటంలేదు· మీరు రూలింగు ఇచ్చే ముందు మా అభిప్రాయం కూడా వినండి· మీరు రూలింగు ఇవ్వండి· మేము దానికి ఎట్మెంట్ చేస్తాము· మంచి మాట చెప్పాలనే అభిప్రాయంతో బ్యాడ్ ప్రిసిడెంట్ క్రియేట్ చేయడం మంచిది కాదనే అభిప్రాయంతోనే మొదట్లో మిమ్ములను కోరాను· నేను ఎక్స్పెయిన్ చేయబలమికోరేదు· ఇంతా ఎక్స్పెయిన్ చేసారు· దీనివల్ల రాబోయే సమావేశాలలో చాలా ఇబ్బందులు క్రియేట్ అవుతాయి· అధికారపక్షాన్ని కూడా నేను అడుగుతున్నాను· మిమ్ములను మళ్ళీ ఒకసారి పునరాలోచన చేయమని కోరుతున్నాను· ఇటువంటి బ్యాడ్ ప్రిసిడెంట్ క్రియేట్చేసి మీ రూలింగు ద్వారా ఈ చర్చలు – ఇవ్వాళ ఎందుకో అర్ధప్రవశాత్తు బిజినెస్ త్వరత్వరగా పూర్తిచేస్తున్నాము – ఈ చర్చలు జరిపి రెండు గంటల సమయాన్ని ఉపయోగించే విధంగా మనం డిశ్ప్లే అవుతున్నాము· I am having my apprehension.

Mr. Speaker:- Yes. With regard to the discussion on the sub judice matter, when I have seen it·ఆన్సర్ ఎట్లా వచ్చిందో నాకు కూడా తెలియదు· ఆన్సర్ ఎప్పుడు వస్తుందంటే మీకు ఆన్సర్ తరువాత ఇవ్వబడుతుంది· The Chair has also to see that the House is not debarred from discussion on any urgent and public important matter on the ground that similar, alike or related matter is before the Court of law. Previously also there were even agitations and communal riots. If names are mentioned they can also take part. There is no bar for them. Reply is to be given only after the discussion is over. Now, we are at the discussion stage. Let the discussion take place. Now, 304 starts.

శ్రీ ఎం·వి· కృష్ణారావు (ఇచ్ఛాపురం):- అధ్యక్షా, ఈ రూలు కూడా ఒకసారి వినండి· సర్· పాయింటాఫ్ ఆర్డర్ సర్·

Mr. Speaker:- I have given that chance. There cannot be any more discussion on my ruling.

శ్రీ ఎం·వి· కృష్ణారావు:- పాయింటాఫ్ ఆర్డర్·

మిష్టర్ స్పీకర్.- రూలింగు మీద పాయింటాఫ్ ఆర్డర్ ఏముంది? మీకు తెలుసు కృష్ణారావుగారు·

రూలు-304 క్రింద ప్రభుత్వం దృష్టికి తేసుకువచ్చిన విషయము
నెల్లూరు జిల్లా, సిందలి గ్రామంలో బినామీ పేర్లతో
గిరిజనులకు చెందిన భూముల ఆక్రమణ గూర్చి

శ్రీ పి. పెంచలయ్య (సూళ్ళూరుపేట):- అధ్యక్షా, మీకు తెలుసు - కాంగ్రెస్ పార్టీ విధానాలు, కాంగ్రెసు పార్టీ సిద్ధాంతాలు కూడా మీకు బాగా తెలుసు.

(అంతరాయం)

అధ్యక్షా, వారిని కూర్చోమని చెప్పండి - గ్రామీణ పేద ప్రజలు ఏ విధంగా బాధపడుతున్నారో, ఆర్థిక పరిస్థితుల్లో చిక్కుకుని నలిగిపోతున్న విషయం కూడా మీకు తెలుసు. అందువల్ల కాంగ్రెసు పార్టీ సిద్ధాంతాల ప్రకారం, ప్రభుత్వ సిద్ధాంతాల ప్రకారం గ్రామీణ పేద ప్రజానీకానికి ముఖ్యంగా బడుగువర్గాలకు, బలహీన వర్గాలకు, హరిజనులకు, గిరిజనులకు, వెనుకబడిన తరగతులకు కూడా ప్రభుత్వం యొక్క బంజరు భూములయితేనేమి, పోరంబోకు భూములయితేనేమి ల్యాండ్ సీలింగు భూములయితేనేమి వారికి పట్టాలు ఇవ్వడం జరిగింది. అయితే మనం పట్టాలు కొన్ని లక్షల ఎకరాలకు ఇచ్చి పంపకం చేసాము కానీ అందులో ఎంత భూమి వారి స్వాధీనంలో ఉన్నదీ పరిశీలిస్తే మనం ఆశించిన ఫలితాలు చూడలేక పోతున్నాము. ఈ విధంగా పేదవర్గాలకు ఇచ్చిన భూములకు ప్రభుత్వం ఈనాడు అనేక పథకాల ద్వారా ల్యాండ్ డెవలప్‌మెంట్ స్కీమ్ ద్వారా కూడా ఏర్పాటు చేయడం జరుగుతోంది. ఈ భూములు వారి స్వాధీనంలో ఉన్నాయా, లేదా అని చూడవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈనాటి ముఖ్యమంత్రి ఆనాడు రెవిన్యూ మంత్రిగా ఉన్నారు. వారు ఒక ప్రత్యేకమయిన కార్యక్రమం ఏర్పాటు చేసారు. పేదవారికి ఇచ్చిన భూములను వారికి స్వాధీనపరచేవరకూ వారికి పట్టాలు ఇవ్వకూడదని చెప్పారు. అందువల్ల ప్రత్యేక వారోత్సవాలలో హరిజనులకు, గిరిజనులకు, పేదవర్గాల వారికి ఇచ్చిన భూములను స్వాధీన పరచడం కూడా జరిగింది. ఈ విధంగా కొంతవరకూ ఆ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఇంకా చాలా చెప్పవలసివుంది. నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నది తెలుగుదేశం ప్రభుత్వం 1983 సంవత్సరంలో వస్తే పేదవర్గాలకు, బడుగువర్గాలకు, బంజరు భూములు పంపకం చేయకపోగా, ఇళ్ల స్థలాలు ఇవ్వకపోగా ఉన్న కాస్త భూమిని, వారికి కేటాయించిన భూములను అక్కడక్కడా కొంతమంది గ్రామపెద్దలు, రాజకీయ నాయకులు వారి అధికారాలను దుర్వినియోగంచేసి వాటిని ఆక్రమించుకోవడం జరిగింది. అసలు విషయానికి వస్తాను. నెల్లూరు జిల్లాలో బాలయ్యపల్లి మండలం ఉంది. ఈ బాలయ్యపల్లి మండలం చాలా వెనుకబడిన ప్రాంతం. మెట్ట ప్రాంతం. అంతా చిన్నకారు, సన్నకారు, పేదవర్గాలవారు మాత్రం ఉన్నారు. అది కేవలం మెట్టపైరుల్ని సాగు చేసుకుని బ్రతుకు జీవనం చేస్తున్నారు. 1983 సంవత్సరంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారం లోకి రాగానే అనాటి ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావుగారి *** ఆ ప్రాంతం పర్యటించడం జరిగింది. సిందలి గ్రామం వారి మాపులో పడింది. ఆ సందర్భంగా వారు తమ తాబేదార్లను అక్కడ ఉపయోగించుకుని సన్నకారు, చిన్నకారు, పేదవర్గాల వారిని పిలిపించుకుని వారి భూములను చాలా తక్కువ ధరకు అంటే రూ. 1000లు ఖరీదుచేసే భూమిని కేవలం రూ. 100 లకు కొన్నారు.

(అంతరాయం)

Mr. Speaker:- The matter is sub-judice.

*** Expunged as ordered by the chair.

శ్రీ ఎమ్· రఘుమారెడ్డి (నల్గొండ):- రూలు 281 క్రింద - ఇది ఒక ప్రిసిడెంటయితే ఇక ముందు మేము కూడా చెబుతాము·

Mr. Speaker:- I am saying that it is sub-judice. I am telling that again.

Sri K. Vidyadhara Rao:- He is taking names. We have no objection. But, it should not be....

శ్రీ పి· పెంచలయ్య:- బాలయ్యపల్లి మండలం·

మిష్టర్ స్పీకర్:- పెంచలయ్యగారూ అన్సర్ వచ్చిందే తప్పు· మీరు సబ్‌జుడీస్ మ్యాటర్ ఉన్న దానిని పేర్లు తీసుకురాకుండా చెప్పవచ్చు· Why do you take names? This is sub-judice matter.

శ్రీ పి· పెంచలయ్య:- నా వద్ద రికార్డులో ఉన్న పేర్లు మాత్రమే చెబుతాను· సబ్‌జుడీస్ కాదు· రికార్డులో ఉన్న పేర్లు మాత్రమే చెబుతాను·

Sri K. Vidyadhara Rao:- He is specifically naming the persons. Are you allowing the names mentioned by him to go on record?

Mr. Speaker:- No. They cannot take names. They will be expunged. Penchalaiah Garu, when once I have given a ruling you must follow it.

శ్రీ పి· పెంచలయ్య:- నేను ఒక కాపీ మీకు పంపిస్తాను· రికార్డు యొక్క కాపీ ఉంది·

Mr. Speaker:- Penchalaish Garu, one should learn the basic principle when he attend the Assembly. It is my request. When I have given a ruling without imposing every thing, you have to follow it.

శ్రీ పి· పెంచలయ్య:- ఈ రికార్డులో ఉన్న విషయం మాత్రం చెబుతాను· అది మీకు కూడా కాపీ ఇస్తాను చూడండి·

మిష్టర్ స్పీకర్:- నా దృష్టికి తెచ్చేముందు నేను చెప్పిన రూలింగు కూడా మీరు ఫాలో కావాలి·

శ్రీ పి· పెంచలయ్య:- బాలయ్యపల్లి మండలం, నిందలి గ్రామంలో 139-1 సర్వే నెంబరులో 139-2, 3,4,5,6,7 నెంబర్లలో *** 42·82 ఎకరాల భూమి వారు తీసుకోవడం

*** Expunged as ordered by the chair.

జరిగింది. ఇది కేవలం అధికార దుర్వినియోగంచేసి పేదవారిని బెదిరించి, చెక్కులను బెదిరించి ఆ యొక్క భూమి తీసుకోవడం జరిగింది. *** కూడా....

(శ్రీ కె. ప్రభాకరరావు అధ్యక్ష స్థానములో ఉన్నారు)

Sri K. Vidyadhara Rao:- Sir, I am on a point of order. It is again a subject of Commission of Inquiry. Do you give a ruling on that? I want a ruling from you that with regard to a matter which is sub-judice under Commission of Inquiry, are you allowing it to go on record?

చైర్మన్:- గతంలో కూడా ఇదే హౌసులో కమీషనర్ ఆఫ్ ఎంక్వయిరీ జరుగుతున్నప్పుడు కూడా విథౌట్ ప్రిజుడీస్ ఆఫ్ ది ఎంక్వయిరీ ఇక్కడ గంటల తరబడి చర్చచేసినవి ఉన్నాయి. కాబట్టి దీనికి అభ్యంతరంలేదు.

శ్రీ కె. విద్యాధరరావు:- అగ్రీడ్.

శ్రీ పి. పెంచలయ్య:- 139-8ఏ లో 35 ఎకరాలు *** అదే నెంబరులో 14.33 ఎకరాలు *** 139.8 సిలో 35.63 సెంట్లు *** పేరిట ఉంది. 139-8 డీలో 40 ఎకరాలు *** 139-8 ఇలో 18.66 ఎకరాలు *** పేరిట ఉంది. అదేవిధంగా 139.8 ఎఫ్‌లో 40 ఎకరాలు *** పేరిట ఉంది. 138-1లో 23.50 1/2 ఎకరాలు *** పేరిట ఉంది. వీరంతా కూడా *** దగ్గర బంధువులు. వీళ్ళంతా బినామీ పేర్లతో సాగు చేసుకుంటున్నారు. ఇంకా 139.4 లో 114.1, 133.3, 119.6, 130.2, 130.1, 129.4,-5, 1,2,6,7 సర్వే నెంబర్లలో 26.21 ఎకరాల భూమి *** పేరిట ఉంది. అదేవిధంగా 131.3, 131.11, 1,5,6,7, 131-5లో కూడా....

శ్రీ పి. కృష్ణమూర్తి:- సిధానంగా చెప్పండి. మేము కూడా నోట్ చేసుకుంటున్నాము.

శ్రీ పి. పెంచలయ్య:- అదేవిధంగా 131-3, 131-11, 131-13, 131-5, 131-7, 131-6, 131-8, 131-1, 131-9, 131-10, 131-2, 131-4, 131-12 సర్వే నెంబర్లలో 10 ఎకరాల 22 సెంట్లు *** పేరుతో ఉన్నది. తరువాత 127-1, 127-2, 127-3, 127-4, 127-5, 127-6, 133-4, 133-5, 133-6, 133-8, 133-9 ఈ సర్వే నెంబర్‌లలో 8 ఎకరాల 91 సెంట్లు *** మీద ఉన్నది. ఇదీగాకుండా 139-8 (బి) సర్వే నెంబర్‌లో 13 ఎకరాల 88 సెంట్లు 18 మంది గిరిజనులకు సి.డి.ఎఫ్. ల్యాండ్స్ క్రింద ఇవ్వడం జరిగింది. అంటే 139-ఎ., అదేవిధంగా 139-సి. మరి మధ్యలో ఉన్న 139-8(బి)లో 13 ఎకరాల 88 సెంట్లు *** 18 మంది గిరిజనులకు ఈ 13 ఎకరాల 88 సెంట్లు, ఇంకా ఇప్పుడు బినామీ పేర్లతో 300 ఎకరాలు వోగుచేసుకొని ఒక కేష్టం ఏర్పాటు చేసుకున్నారు. ఈ 13 ఎకరాల 88 సెంట్లు ఆ మధ్యలో ఉన్నది. చుట్టూ వారు ఫెన్సింగ్ వేసినందువలన గిరిజనులు ఆ పొలము సాగుచేసుకొనుటకు వీలులేని పరిస్థితి ఏర్పడినది. పైగా అక్కడి నుంచి ఆ గిరిజనులను తరిమివేయడంతో వారు

*** Expunged as ordered by the chair.

రూలు-304 క్రింద ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చిన విషయం : నెల్లూరు జిల్లా, సిందలి గ్రామంలో బినామీ పేర్లతో గిరిజనులకు చెందిన భూముల ఆక్రమణ గూర్చి.

వారు చెట్టుకొకరు, పుట్టకొకరు పెళ్లడం జరిగింది. ఈ పరిస్థితులలో వాళ్ళు ఏ కమీషన్ ముందు నిలబడి సాక్ష్యం చెప్పగలరో ఆలోచించాల్సిందిగా మనవిచేస్తున్నాను. ఇదిగాకుండా సిందలి చెరువు క్రింద ఉన్న సోరంబోకు భూమి 4 ఎకరాలు, గుంట పోరంబోకు భూమి 1 ఎకరం, గిరిజనులకు ఇచ్చిన సి.జి.ఎఫ్ ల్యాండ్స్ ఇవన్నీ కూడా *** బినామీ పేర్లతో తీసుకున్నారు వాటి మధ్యలో ఈ భూములు ఉన్నవి ఈ భూములు సాగుకోసం వెంకటగిరి దగ్గర కెనాల్ రివర్ మధ్యలో రెండు బావులు ఒక్కొక్కటి లక్ష రూపాయల విలువచేసే వాటిని చాలా లోతుగా త్రవ్వడం జరిగింది. ఏదయినా ఒక రివర్ మధ్యలో ఉన్న బావులను లోతుగా త్రవ్వాలంటే పి డబ్ల్యు డి. వారి పరిశీలన తీసుకోవాలి. అలాంటి పరిశీలన ఏమీ తీసుకోకుండా త్రవ్వడం జరిగింది సిందలి గ్రామం పడ్డ రాపూర్ ఏరు ఉన్నది. అక్కడ కూడా చాలా లోతుగా ఒక బావి త్రవ్వడం జరిగింది అదేవిధంగా యింకొక ఫిల్టర్ పాయింట్ వేయడం జరిగింది. ఈ బావిలోకి 20 హెచ్.పి. మోటార్లు, 10 హెచ్.పి. మోటార్లు, రెండు ట్రాన్స్‌ఫారమ్‌లు కూడా పెట్టించడం జరిగింది. ఈ బావులు త్రవ్వడంలో పి.డబ్ల్యు.డి. యొక్క పరిశీలన తీసుకోకుండా ఇంత లోతు బావులు త్రవ్వడం వలన అక్కడి కాంట్రాక్టరు పెరు సాగు చేసుకోలేక అల్లాడిపోతున్నారు. 5,6 గ్రామాల రైతులు అధికారులను నివేదించుకున్నారు. అయినా ప్రయోజనం లేకపోయింది. ఇది నిబంధనలకు వ్యతిరేకం కాబట్టి ఇలాంటి విషయాలు కూడా కమిషన్‌లో చెప్పాలని కోరుతున్నాను. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఇలాంటి సంఘటనలు ఎన్నో జరిగాయి. 1983వ సంవత్సరం నుంచి ప్రారంభం అయింది. అందువలన నేను కోరేది ఏమిటంటే గిరిజనులు సి.జి.ఎస్ భూములు *** స్వాధీనంలో ఉన్నవా, లేదా అనేది తేల్చి చెప్పాలి. నేను మాత్రం ఉన్నాయని చెబుతున్నాను. ఎందుకంటే ఈ భూమి ఆ యొక్క క్వేత్రాల మధ్యలో ఉన్నది కాబట్టి వారు ఏమి అంటారంటే ఉంటే తీసుకోమని అంటారు. గానీ అక్కడకు పోయే దానికి వీలులేదు. రెండవది అనాడు ఎన్.టి. రామారావు అధికారంలో ఉన్నందువలన వారు ఇలాటి చేసిండ్ కాబట్టి *** ఈ భూములు అవసరమని అక్కడున్న తాబేదారులు, కొంత మందిని పిలిపించి ఒక సమావేశం ఏర్పాటుచేసి వారిని బెదిరించి అతి తక్కువగా నామినల్ ధరలో తీసుకున్నారు.

మూడవది అగ్రికల్చర్ ఆగ్రో ఇండస్ట్రీస్‌కు సంబంధించిన ట్రాక్టర్లు, బుల్‌డోజర్లను ఆ భూమి డెవలప్‌మెంట్ కోసం దుర్వినియోగంచేసి ఆ భూములన్నీ సాగుచేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలను వ్యతిరేకించి మూడు బావులు కెనాల్ నదిలోను, రాపూర్ ఏరులోను కట్టడం జరిగింది. దీనికి పరిశీలన తీసుకున్నారా, లేదా? ఈ భూములకు బినామీదారుల ల్యాండ్ సీలింగ్ డిక్లరేషన్ కూడా ఉండదు. వీరంతా ఆ ప్రాంతానికి చెందిన వారు కారు. ఎక్కడనో పిత్తూరు జిల్లాకు చెందిన వారు. ఇక్కడ నెల్లూరు జిల్లాలో వచ్చి కొనడంలో అభ్యంతరంలేదు కానీ కొనే ముందు కానీ, కొన్న తరువాత కానీ వీరియొక్క భూమి డిక్లరేషన్స్ కూడా యివ్వలేదు అని మాత్రం ఖచ్చితంగా చెబుతున్నాను. ఇక్కడ 200 గేదెలతో ఒక డైరీఫారం కూడా నడపడం జరిగింది. ఆ మట్టుప్రక్కల గ్రామ ప్రజలు కానీ, పశువులు కానీ, మేకలు కానీ, గొర్రెలు కానీ ఆ దారిన పోతే వెంటనే వాటిని బంధించి రూ. 100లు జుర్మానా వేశారు. 1983వ సంవత్సరం నుంచి 1989వ సంవత్సరం వరకు అక్కడ ఒక రాక్షస పరిపాలన సాగించారు. ఇది చాలా సీరియస్ ప్రాబ్లమ్. అక్కడున్న గ్రామస్థులు భయాందోళనలకు గురి అవుతున్నారు. ఈ దొంగ సారా ప్యాకెట్లు కూడా ఆ వ్యవసాయ క్షేత్రాములోనే తయారు అవుతున్నాయనే సమాచారం అందింది. అదేగాకుండా చదునుచేసేటప్పుడు దొంగ నోట్లు పేద ప్రజానీకానికి ఇచ్చి వారి చేత కూలిపనులు చేయించుకున్నారు. ఈ విధంగా ఇంత భూమిని వారు

*** Expunged as ordered by the chair.

స్వాధీనపరుకొని ఈరోజు పెద్ద రాజకీయ నాయకులుగా చెలామణి అవుతూ అందరిపైన ఆరోపణలు చేస్తూ ఈ సభలో అన్ని విధాలుగా అపనిందలు వేస్తున్నారు. అందువలన నేను కోరేది ఏమిటంటే దీనిపైన ఒక సభా సంఘాన్ని వేస్తే ఈ గిరిజనులు అయితేనేమి, పేదవారు అయితేనేమి, ఆ సభా కమిటీ ముందు వచ్చి వారియొక్క సాక్ష్యధారాలు చెప్పగలరేమో కానీ అధికారుల ముందు చెప్పలేరని విన్నవిస్తూ సభా కమిటీ నిర్ణయించాల్సిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ విరమించుకుంటున్నాను.

ఛైర్మన్:- ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో నుండి ఒకరు మాట్లాడారు. వివిధ పార్టీల నుండి మెంబర్సు ఉన్నారు. అందుచేత నెక్స్ట్ టి.డి.పి. నుండి మాట్లాడుతారు. తరువాత స్పీకరుగారికి వచ్చినటువంటి ఎడిషన్సు ఉన్నవి. 17 పేర్లు వచ్చినవి మొట్టమొదట ప్రింటు అయిన లిస్టులో ఆరు పేర్లు ఉన్నవి. తరువాత 17 పేర్లు వచ్చినవి. ఇందులో టి.డి.పి., సి.పి.ఐ., సి.సి.యం., యం.సి.పి.ఐ., వారి పేర్లు కూడ ఉన్నవి. గతములో ఉండే సాంప్రదాయం ప్రకారము మొట్ట మొదట లిస్టు అవుట్ చేసిన పేర్లే గాకుండా ఎడిషనల్‌గా నోటీసు యిస్తే అవి కూడా టాగాన్ చేస్తున్నారు. That is the convention. వాటిని ఎలా చేస్తున్నారు. ఇవి స్పీకరుగారి పెన్లులో ఉన్నవి. మొట్టమొదట యిచ్చినటువంటి ఆరుపేర్లే గాకుండా యింకొక 17 పేర్లు రావడం జరిగింది. కాబట్టి ముందు ఒక్కొక్క పార్టీకి ఒక్కొక్కరికి అవకాశం యిచ్చిన తరువాత....

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి (మడికసిర):- పాయింటు ఆఫ్ ఆర్డరు సర్. నిన్నటి రోజు చిత్తూరులో సారా వేలాలకు సంబంధించి 304 జరిగినప్పుడు కూడ నేను అక్కడ అధ్యక్ష్యుల వారికి నా పేరు యిచ్చి నాకు అవకాశం యివ్వండి అంటే 304లో ఎవరిదైతే ముందు పేర్లు దానిలో వ్రాయడం జరిగిందో, వారికి మాత్రము పరిశీషను యివ్వడం జరుగుతుంది, మీకు యివ్వడానికి వీలుకాదని అధ్యక్ష్యులు వారు చెప్పడం జరిగింది. నిన్నటికి యీ రోజుకు రూల్సు, రెగ్యులేషన్సు మారి పోతున్నాయేమో మాకు అర్థం కావడంలేదు. వారు మాట్లాడడానికి మాకు అభ్యంతరం లేదు...

ఛైర్మన్:- దయచేసి వినండి. మీరు యిక్కడికి పోడియం దగ్గరు వచ్చి అడిగారు అంటున్నారు. అట్లాగాదు. సెక్కటరీగారికి ప్రొపర్ ప్రొఫార్మాలో వారు 304 సబ్మిట్ చేయడం జరిగింది.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి:- నేను కూడ ప్రొఫార్మాలోనే 304...

ఛైర్మన్:- ఇక్కడ కాదు. బహుశ: వారు 24 గంటల ముందే స్పీకరుగారి ఛాంబర్‌లోకి వెళ్లి యిచ్చి ఉంటారు. అప్పటికే ప్రింట్‌కు వెళ్లిపోవడం జరిగింది. కాబట్టి ఆరు పేర్లు వచ్చినవి.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి:- నేను నిన్నటి రోజు యిచ్చాను, వారు మాట్లాడడానికి మాకు అభ్యంతరం లేదు. You please allow us to speak first.

Chairman:- Let us go as per the convention. Please cooperate with me.

Sri N. Raghuveera Reddy:- You please allow us to speak first. రోజు అధ్యక్ష స్థానములో ఎవరు కూర్చున్నా, దురదృష్టం కొద్ది బ్రిజరీ బెంచెస్ గురించి

 రూలు-304 క్రింద ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చిన విషయం : నెల్లూరు జిల్లా, నిందలి గ్రామంలో చినామీ పేర్లతో గిరిజనులకు చెందిన భూముల ఆక్రమణ గూర్చి.

ఆలోచించే వారు లేరు అపొజిషన్‌వారు ఏదో గలాటా చేస్తుంటే వారి వైపే మీరు మాట్లాడితే ఎట్లా అధ్యక్షా?

ఛైర్మన్:- మొట్టమొదట ఒక్కొక్క పార్టీకి యిస్తాను...

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి.- అదే స్కోర్ అయితే మేము కూడ మాట్లాడుతాము, అల్లరి చేస్తాము.

ఛైర్మన్:- టైం అయిపోయింది, పుణ్యకాలం కాస్త పూర్తి అయిపోతుంది. 12 గంటలకు గవర్నమెంటు బిజినెస్ తీసుకుంటాము.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి:- దయచేసి మాకు అవకాశం యివ్వండి, తరువాత వారిని మాట్లాడనివ్వండి.

ఛైర్మన్:- 12 గంటలకు గవర్నమెంటు బిజినెస్ అనవలసివస్తుంది, యివి అన్నీ పోతాయి. Please cooperate with me.

Sri N. Raghuveera Reddy:- Sir, you should come to our rescue. ఈ సబ్జెక్టును వారు నీరు కార్చడానికి బహుశ: ప్రయత్నం చేస్తున్నారు. మీరు ఏ మాత్రం అవకాశం యిచ్చినప్పటికీ దానికి సహకరించిన వారు అవుతారు.

ఛైర్మన్:- టైము ఉంటే మీకు యివ్వడం జరుగుతుంది. For the time being, as a matter of convention, let us proceed. మీగతా పార్టీల వారికి కూడా అవకాశం యివ్వవమ్మ.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి:- నాకు అవకాశం యిచ్చిన తరువాత వారిని మాట్లాడనివ్వండి.

(ఇంటరప్షన్స్)

ఛైర్మన్:- దయచేసి కోఆపరేట్ చేయండి, వినండి. ఇక్కడ ఒక కన్వెన్షన్ ఉంది, ఒక సాంప్రదాయం ఉంది, ఆ సాంప్రదాయం ప్రకారముగా వెడుతున్నాము. అందరికీ అవకాశాలు రావు, ఒకే ఒక పార్టీలో పదిమంది వంతకాలు పెట్టినా అందరికి అవకాశాలు రావు. మూడు నాలుగు పార్టీలు ఉంటే సాంప్రదాయం ప్రకారముగా ప్రతి పార్టీకి అవకాశం యిస్తున్నాము. Please hear me. Please resume your seat. I cannot say more than that. I will go according to the convention. దయచేసి కూర్చోండి వెంకటేశ్వరరావుగారు మీరు మాట్లాడండి

(ఇంటరప్షన్స్)

కన్వెన్షను ప్రకారము పోతున్నాను. ఇక్కడ స్వీకరుగారి ఫ్లోలో 17 పేర్లు ఉన్నవి డిఫరెంటు పార్టీలవారు ఉన్నారు, డిఫరెంటు పార్టీల వారికి అవకాశం యివ్వాలి. ఇది ఏకపక్షంగా జరిగేది కాదు. You please cooperate with me. I am sorry and I cannot help.

(Interruptions)

మిగతా పార్టీలు అయిపోయిన తరువాత మీకు యిస్తాను.

(ఇంటరప్షన్స్)

You please resume your seat. That is my Ruling. You cannot question it.

(ఇంటరప్షన్స్)

మీరు కూర్చోండి. ఎన్నిసార్లు చెప్పాలి మీకు. స్పీకరుగారికి మొట్టమొదట ఆరుపేర్లు వచ్చినవి. తరువాత స్పీకరుగారి ఫ్లోలో 17 పేర్లు ఉన్నవి. అన్ని పార్టీలకు అవకాశం యిచ్చిన తరువాత మీకు యిస్తాను అని చెప్పాను గదా. కాదంటే ఎట్లా? It is a convention. I cannot go back from it.

(Interruptions)

వెంకటేశ్వరరావుగారు, మీరు మాట్లాడండి.

(Interruptions)

Without my permission, if anybody speaks, it will not go into records.

శ్రీమతి ఎన్. రాజకుమారి:- స్పీకరు సర్....

ఛైర్మన్:- ఏమిటమ్మా, మీరు అక్కడి నుండి. You are a Chief Whip. You please sit down. Please see the list.

శ్రీమతి ఎన్. రాజకుమారి:- అవి తరువాత వచ్చినవి సర్. మార్నింగ్ యిచ్చారు ఆ పేర్లు. ఈ పేర్లు ముందు యిచ్చారు. ఎవరు ముందు నోటీసు యిచ్చారో, వారే మాట్లాడాలనేది మన సాంప్రదాయం. ఎవరు నోటీసు యిస్తే వారి పేర్లు ముందుంటాయి. తరువాత యాడ్‌చేసినవి తరువాత వస్తాయి. ముందు వీరు యిచ్చారు. వారు నోటీసు యిచ్చినా వారే మాట్లాడుతారా? వీరు నోటీసు యిచ్చినా వారే మాట్లాడుతారా? ఏమిటి సర్ యిది? అంటే పాలకపక్షము నుండి ఏమి మాట్లాడడానికి లేదా? రూలు చూడండి, నాకు పెద్దగా రూల్సు తెలియవు. మీరు న్యాయం చేయాలి అధ్యక్షులుగా. రోజు ఏవిధంగా జరుగుతుందో ఆ విధంగా యీ సభను జరిపించండి దయచేసి.

ఛైర్మన్:- మీరు చీఫ్ విప్. దయచేసి మీరు అధ్యక్ష స్థానానికి వూరికే పాఠాలు బోధించకండి.

(ఇంటరప్షన్స్)

శ్రీమతి ఎన్. రాజకుమారి:- పాఠాలు బోధించడంలేదు సర్. రిక్వెస్ట్ చేస్తున్నాము. దయచేసి ప్యార్డిస్తున్నాను, ఆజ్ఞాపించడంలేదు. ఐయామ్ వెరీ సారీ.

 రూలు-304 క్రింద ప్రభుత్వం దృష్టికి లేనుకు వచ్చిన విషయం : నెల్లూరు జిల్లా, నిందలీ గ్రామంలో దినామీ పేర్లతో గిరిజనులకు చెందిన భూముల ఆక్రమణ గూర్చి.

ఛైర్మన్ – ఫస్ట్ ఆఫ్ ఆల్, నేను స్పీకరును కాదు. నేను ప్యానల్ ఛైర్మన్‌ను. డెసిషను తీసుకున్నది స్పీకరుగారు. స్పీకరుగారి ఛైంబర్‌లో 17 ఎడిషనల్ పేర్లు ఉన్నవి. స్పీకరుగారు యాక్సెప్ట్ చేశారు. యాక్సెప్ట్ చేయకుండా యీ ఛైంబర్‌లోకి రావు. వచ్చిన తరువాత సభా సాంప్రదాయం ప్రకారం...

(ఇంటరప్షన్స్)

దయచేసి వినండి నేను ప్యానల్ ఛైర్మన్‌గా స్పీకరుగారి ఆదేశము మేరకు సభను నడిపిస్తాను. నేను అల్టర్ ఏమీ చేయలేను. కాబట్టి కన్వెన్షన్ ప్రకారముగా తరువాత మీకు యిస్తాను. వారిని కూడా మాట్లాడనివ్వండి. I cannot help it. కావాలంటే హౌస్ ఎడ్జర్న్ చేయమంటే చేస్తాను. అంతే.

శ్రీమతి ఎస్ రాజకుమారి:– అధ్యక్షా,....

ఛైర్మన్:– మీరు రూలింగు పార్టీలో ఉండి కూడ యీ మాత్రము రెస్పాన్సిబిలిటీ లేకపోతే ఎట్లా? You have to solve the issues.

You please resume your seat.

(Interruptions)

మీకు ఒక అవకాశం వస్తుంది, ఉండండి అంటే వూరుకోరు ఏమిటి?

Minister for Major Industries (Sri P. Ramachandra Reddy)– Sir, I will suggest some solution. అందులో పేర్లు ఉన్నవారికి మొదట అవకాశం యిచ్చి తరువాత యాడ్ చేసిన వారికి యివ్వమంటున్నారు వారు. Now, let us sort out it. అందులో పేర్లు ఉన్న వారిని మాట్లాడదలచుకుంటే మాట్లాడనివ్వండి. తరువాత వీరికి యివ్వండి, సరిపోతుంది.

(ఇంటరప్షన్స్ ఫ్రం అపోజిషన్ బెంచీస్)

ఇంత మంది మాట్లాడడం న్యాయం కాదు. ఇది పద్ధతి కాదు. దయచేసి కూర్చోండి. వినండి ఈ విధంగా అందరు లేచి ఒకేసారి మాట్లాడడం పద్ధతి కాదు. Sir, in any crisis, there must be a solution.

(Interruptions)

If you all agree, my suggestion to save time is, let us evolve a procedure. Each party, one Member could speak. అందరూ ఒకేసారి లేచి మాట్లాడడం పద్ధతి కాదు. ఈజ్ వీర్ ఒకరు అని పెట్టుకున్నాము. Members are very keen to speak on that. రిస్కులోనికి అందరూ మాట్లాడకపోవచ్చు, కొంతమంది మాట్లాడవచ్చు. మాట్లాడిన తరువాత దీని కంటిన్యూయేషన్ అక్కడ వారినందరినీ మాట్లాడనిస్తే ఈ కాంట్రవర్సీ పోతుంది, పని నడుస్తుందని చెబుతున్నాను. 10 రోజుల నుంచి నా డిమాండ్ల కోసం నేను

విషయము : నెల్లూరు జిల్లా, సిందలి గ్రామంలో బీనామీ
పేర్లతో గిరిజనులకు చెందిన భూముల ఆక్రమణ గూర్చి.

ఇక్కడకు వచ్చి కూర్చుంటున్నాను. ఆ బిజినెస్ నడవకుండా పోతున్నది. ఎక్కడ్నైనా, ఏదైనా కాంట్రవర్సీ వస్తే దానికి ఏమైనా మార్గం చూపించాలి కాని మనం అనుకుంటూ పోతే లాభంలేదు. నార్మల్ కోర్సులో పార్టీకి ఒకరు మాట్లాడాలి, మండిడే. అబ్‌నార్మల్ సిట్యుయేషనులో కొందెము ఎడ్జస్టుమెంటు, మోడిఫికేషన్సు ఉంటాయి. ఇప్పుడు ఇక్కడ అందరినీ మాట్లాడనీయండి, అక్కడ కూడా అందరినీ మాట్లాడనీయండి. అది ఒక సొల్యూషను. It cannot be an example, for future.

ఛైర్మన్:- 12 గంటలు దాటితే గవర్నమెంటు బిజినెస్ అని బి.ఎ.సి.లో అన్నారు. దానిని మీ లీడర్సు అందరూ అక్కడ యాక్సెప్ట్ చేశారు. ఇప్పుడు 12 గంటలు అయిపోయింది. మీరు కోఆపరేట్ చేయకపోతే ఎట్లాగ? నేను ఆల్టర్‌నేటివ్‌గా అందరికీ అవకాశం ఇస్తాను. ఇప్పుడు సి.పి.ఎమ్. నాయకులు శ్రీ బి. వెంకటేశ్వరరావుగారు మాట్లాడతారు.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, మనం ఈ రోజు....

(ఇంటరప్షన్సు)

Chairman:- I will try to accommodate all the Members.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి:- అధ్యక్షా, ఇంకొక 304 ఉంది. మేము దానికి పేర్లు ఇవ్వలేక పోయాము. ఇప్పుడు ఇస్తాము. దయచేసి ఇప్పుడు మాకు కూడా మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి. శ్రీ జక్కంపూడి రామమోహనరావుగారి ప్రాసిక్యూషన్ పిత్తడ్రాయల్ ఏదైతే ఉందో దానిలో మాట్లాడడానికి మా నుంచి ఇద్దరి పేర్లు ఇస్తాము. ఆ పేర్లు కూడా ఇన్‌క్లూడ్‌చేసి మాకు కూడా అవకాశం ఇవ్వండి.

ఛైర్మన్:- మీరు స్పీకరుగారి ఛాంబరులోకి వెళ్లి వారిని కన్‌సల్ట్ చేయండి, నాకు అబ్జక్షను లేదు.

Sri P. Ashoka Gajapathi Raju:- Point of Order, Sir. Hon.ble Member to raise the issue under 304 and speak. The Rule reads like this, Sir: "(1) No matter, however, important and urgent may be, shall be raised by any Member, without having given atleast half an hour's notice to the Speaker before the commencement of the sitting for the day and obtained his permission."

Chairman:- Nothing has been done. It is over. No permission was accorded to him for discussion on this.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, దురదృష్టం. గత సంవత్సరం సీరియస్‌గా చర్చ జరిగిన సందర్భంలో ఆనాడున్నటువంటి స్పీకరుగారు ఒక రూలింగు యిస్తే, అంచరం ఆమోదించిన దానికి విరుద్ధంగా ఈనాడు శాసనసభలో ఒక సాంప్రదాయాన్ని ప్రవేశపెట్టాము. ఇది నా అభిప్రాయం. ఈ సభ జరగకుండా ఉండడానికి అవసరమైనటువంటి మార్గాలన్నీ వెతికి రావాలని పెట్టుకున్నామని నా అభిప్రాయం. శాసనసభ్యుని యొక్క పేరు పెట్టేటప్పుడు ముందు స్పీకరుగారికి

రూలు-304 క్రింద ప్రభుత్వం దృష్టికి తేసుకు వచ్చిన విషయం : నెల్లూరు జిల్లా, సిందలి గ్రామంలో బినామీ పేర్లతో గిరిజనులకు చెందిన భూముల ఆక్రమణ గూర్చి.

ఇవ్వాలని, ఆ తరువాత మాత్రమే చదవాలని, ఆ తరువాత అయన సమాధానం చెప్పుకొనడానికి అవకాశం ఇవ్వాలని – ఇట్లాగ సీరియస్ చర్చలు జరిగిన తరువాత ఈ సభలో ఆ రకమైన నిర్ణయానికి వచ్చాము. సభపతి రూలింగు ఇచ్చారు. ఈ శాసనసభలో ఉన్నటువంటి గౌరవనీయులైన శ్రీ చంద్రబాబునాయుడుగారి మీద పరస్పరంగా రాబడిన ఆరోపణల సందర్భంలో మేమందరం చెప్పాము. ప్రొసీడింగ్సు ఉన్నాయి చూడండి. ఆనాడు ఒక్కాయన పేరే వచ్చింది. ఆనాడు అయన ఛాలెంజ్ చేసారు. నా మీద సభాసంఘాన్ని వేయడానికి నాకు అభ్యంతరంలేదు, అలాగే రెండవ వైపున కూడా వేయండని అన్నారు. ఈనాడు అనేక ఆరోపణలు వస్తున్నాయి. వేయవద్దని నేను అనను, వేసారు, సంతోషం. మీరు ఇచ్చినటువంటి దానిలో పేరుపెట్టి ఇవ్వలేదు. గౌరవనీయులైన శ్రీ పెంచలయ్యగారు కాని వారెవరూ కాని పేరు పెట్టలేదు. వ్యక్తి పేరు నోటీసులో పేర్కొనక పోవడం వల్ల ఈ విషయానికి సంబంధించి నిర్దిష్టమైన వివరణ చేయడం చాలా కష్టం అని ఒక అంశం ఉంది. ఆరోపణలు వచ్చాయి – ప్రభుత్వం భూములను ఆక్రమించుకున్నారని. అందువల్ల పై ఆరోపణలు దర్యాప్తు చేయడానికి విచారణ సంఘాన్ని నియమిస్తూ 1990 అక్టోబరు 6వ తేదీన రెవిన్యూశాఖ జి.ఓ.ఎమ్.ఎస్.నెం. 892 ద్వారా ఉత్తర్వులు జారీచేయడమైంది. ఈ సంఘం నివేదిక అందవలసి ఉంది ఈ సంఘం తమ నివేదికను ప్రభుత్వానికి సమర్పిస్తే తప్ప నోటీసులో ఆరోపించిన విధంగా నెల్లూరు జిల్లా బాలాయపల్లి మండలం, సిందలి గ్రామంలో స్వార్థపరులైన వ్యక్తులు బినామీ పేర్లమీద 360 ఎకరాలు పొందారు అని చెప్పడానికి వీలుకాదు అని రెవిన్యూ మంత్రి శ్రీ డి.ఎల్. రవీంద్రారెడ్డిగారు చెప్పారు. నిజంగా ఆ నివేదిక వస్తే ఆ వ్యక్తులపైన ఆరోపణలు రుజువు అయితే ఇది ఏమాత్రం క్షమించదాని నేరం. కాని ఒకవైపున పేరు పెట్టకుండా ఆమోదించడం – రెండవవైపున ఆనాడు గౌరవసభ్యుడు ఛాలెంజ్ చేసాడు. ఈవేళ న్యాయశాఖ మంత్రిగా ఉన్నటువంటి వారు ఆనాడు రెవిన్యూ మంత్రిగా ఉన్నారు. ఆయన వేయలేదు. నేను అనుకొంటున్నాను. ఖచ్చితంగా ప్రభుత్వం యొక్క అసమర్థత ఇందులో ఉందనీ నేను అనుకొంటున్నాను. ఎందకని అంటే ఆనాడు మీరు ఎందుకు వేయలేదు ఒకవైపునే వేసారు, సంతోషం. ఆహ్వానించదగిన పరిణామం. మీరు వేసారు. వేసిన తరువాత నివేదిక కూడా రాకుండా మీరు ఈ పెద్ద సాంప్రదాయం పెడితే రేపటి నుంచి ప్రతిపక్షాలు ప్రతి సభ్యుడి మీద కావలసినన్ని ఆరోపణలు చేయవచ్చు. ఇదివరకే బోలెడన్ని ఆరోపణలు ఉన్నాయి.

(ఇంటరప్షన్సు)

గౌరవనీయులైన సభాపతిగారికి నా విజ్ఞప్తి. ఆ ప్రక్కనుంచి సభ్యులు మాట్లాడినప్పుడు మేము మాట్లాడలేదు. గౌరవనీయులైన మంత్రులు శ్రీ లక్ష్మీనారాయణగారు, శ్రీ కృష్ణమూర్తిగారు జాగ్రత్తగా విన్నారు. మీరెవరూ ఏ సందర్భంలో అయినా మా మీద ఎన్నిమాటలు అన్నా – మీరు మాట్లాడేప్పుడు మేము మాట్లాడలేదు. ఎదుట వ్యక్తిపై ఆరోపణలు చేసినప్పుడు రెండవ వైపు నుంచి వచ్చేటటువంటి విమర్శను కూడా తట్టుకోగలిగే శక్తి ఉండాలి. అది పరిస్థితి.

(ఇంటరప్షన్సు)

10 ఆనాడు ఈ కమీషనును వేసినందుకు నేను వ్యతిరేకిని కాను. చాలా సీరియస్ ఆరోపణలు రావడంవల్ల మీరు ఒక కమీషనును వేసారు, విచారించండి. నివేదిక వచ్చిన తరువాత చర్చించండి. అది సత్సంప్రదాయంగా ఉంటుంది. దానివల్ల ఉపయోగకరంగా ఉంటుంది, ప్రజలు అర్థం చేసుకొంటారు. ఒక వైపున మీరు యిచ్చిన వివరణలో నోటీసులో పేరు లేకపోతే – మీరు పేరు పెట్టారు. ప్రభుత్వము కమీషను వేసింది 281 నిబంధన కావాలంటే చదివి వినిపిస్తాను.

43వ నిబంధనలో 22వ ఉపనిబంధన ప్రకారం విచారణలో ఉండగా దీనిని ప్రాస్తావించరాదని ఉంది. కాని మీరు దీనిని అనుమతించారు. మీరు రూలింగు యిచ్చారు. మాకేమీ అభ్యంతరంలేదు. చెడ్డ సాంప్రదాయాలు ప్రవేశపెట్టారు. ఆరోపణలన్నె చాలా తీవ్రమ్మైన ఆరోపణలు వచ్చినవి మీ మీద. మీ మీద అనేకమ్మైన ఆరోపణలు వస్తూ ఉంటే మీరు తప్పుకున్నారు. మీకున్నటువంటి బలము మీద మీ బలాన్ని ఉపయోగించుకుని తప్పుకున్నారు. వారిన్నె వచ్చిన ఆరోపణల మీద కూడా విచారించమని కోరుతున్నాము. యిదివరలో ఉన్నప్పుడు హోంమినిష్టరు మ్నెసూరారెడ్డిగారు, మంత్రులు చెంగారెడ్డిగారు, సమరసింహారెడ్డిగారు, బాపిరాజుగారు – వారు యిదివరకు మా ప్రతిపక్షంవ్నెపే ఉండేవారు. చాలా తీవ్రమ్మైన ఆరోపణలు చంద్రబాబునాయుడుగారి మీద వచ్చినప్పుడు – సభా సంఘాన్ని వేయాలన్నప్పుడు – మీరు అంతా –

(శ్రీ కె. బాపిరాజు మాట్లాడడానికి లేచారు)

బాపిరాజుగారూ మిమ్ములను నేను ఏమీ అనడంలేదు మీ మీద ఏమీ ఆరోపణలు చేయడంలేదు. యిదివరలో మీ వ్నెపు ప్రతిపక్షం వ్నెపు ఉన్నారని అంటున్నాను. న్యాయమ్మైన సమస్యను తెచ్చినప్పుడు ఎవరికి సంబంధించినదన్నెనా మాకు సంబంధించినంతవరకు ఏ మంత్రి చెప్పినా దానిని బలపరుస్తాము. యిదివరలో మనం యిటువంటి సందర్భాలలో అనేక సందర్భాలలో వాకౌట్ చేసినాము. విచారణా సంఘాలు విషయంలో – నిగ్గదీశాము. రికార్డులోన్కి వోయి చూడండి. సభా సంఘాన్ని వేయడానికి తిరస్కరించారు. మీరు చెడ్డ సాంప్రదాయాన్ని ప్రవేశపెట్టారు. సభసవ్యంగా నడిచేందుకు ఉపయోగపడే విధంగా చూడండి. కాంప్లికేట్ చేయడానికి వీలులేదు. బి.జె.పి. సభ్యులు, కాంగ్రెసు సభ్యులు మాట్లాడడానికి అవకాశం యివ్వండి. పూర్తిగా తమ తప్పులు ప్రక్కకు పెట్టుకుని వేరే వారి మీద బురద వల్లడానికి చేస్తున్న ప్రయత్నం అని నేను మనవిచేస్తున్నాను.

శ్రీ యం. రఘుమారెడ్డి:– అన్ని అపొజిషను పార్టీస్‌కు ముందు యివ్వే పద్ధతిని తప్పుతున్నారు, అధ్యక్ష.

డా. టి. వెంకయ్య (తాడికొండ):– అధ్యక్ష, నేను వివరాలలోకి పోకుండా – నెల్లూరు జిల్లాలో ఆ గ్రామంలో యిచ్చినటువంటి స్థలాలు బీదవార్నెన యస్.టి.లకు యిచ్చినటువంటి స్థలాలు. నేను ఒకరి క్యారెక్టర్ను ఎసాసినేట్ చేయడం అని గాని, దుయ్యబట్టడం అని కాకుండా – ప్రభుత్వము వారు బీదలకు యిచ్చినటువంటి స్థలం విషయంలో వారు ఎంజాయ్ చేయనీయకుండా ఉన్న సందర్భంలో యిచ్చినటువంటి నోటీసు. గౌరవసభ్యులను విమర్శించాలనే ఉద్దేశ్యము కాదు. రూలు 304 క్రింద ఎడ్మిట్ చేసినప్పుడు దానిని తిరిగి యిప్పుడు చర్చించాలా, లేదా అనే విషయాలు వచ్చినప్పుడు టెక్నికల్‌గా దాటవేయాలని చూడడం అనేది సరియ్నెన విధానం కాదు. అపొజిషను నాయకులు దీని మీద అసహనము చూపవలసిన అవసరంలేదు. వారు చేసినటువంటి రిమార్క్సు విషయంలో – వారు టెక్నాలిటీస్ మీదకు వెళ్లారే తప్ప న్యాయం అన్యాయాలు విచారించి ఎవరిక్నెతే ఆ భూములు కేటాయించారో ఏ నిరుపేదలక్నెతే కేటాయించారో వారు ఎంజాయ్ చేయాలనే ఆలోచన చేయడంలేదు. ఆ విధమ్మైన ఆలోచన చేయాలని నా హార్దన. ప్రభుత్వం వారు కమీషను రివోర్టు తెప్పించుకుని సరియ్నెన న్యాయం చేయించాలి. పెంచలయ్యగారు చెప్పిన విషయాలు క్షుణ్ణంగా పరిశీలించి ఎంక్వోచ్‌మెంటు కాకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వమున్నెన ఉంది. అక్కడ విచారణలో పట్టాలు రావలసినటువంటి వారిని పిలిపించి క్షుణ్ణంగా పరిశీలించి చేయవలసినటువంటి విచారణ యిది. ఒకరిని ఎసాసినేట్ చేయడం అని కాదు. We are not concerned with the assasination

of the character and conduct. Our concern is to allot lands. They must enjoy these lands which are allotted to them. అంతే కదా సభ్యులు. దాని గురించి ఆలోచనచేసి ప్రభుత్వము వారు తగుచర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

ఛైర్మన్:- తెలుగుదేశం పార్టీ తరపున ఎవరు మాట్లాడుతారు ...

శ్రీ యం. రఘుమారెడ్డి.- మీరు ఎవరు మాట్లాడమంటే నాగు మాట్లాడుతాము. మీరు కొత్తం సాంప్రదాయం సృష్టించారు. మాకేమీ అభ్యంతరంలేదు. మీరు ఏది చెబితే అదే చేస్తాము. ఈ నోటీసులో యిచ్చిన దానికి మంత్రిగారు యిచ్చిన సమాధానికి పొంతనలేదు. కనీసము సంబంధ సామ్యము లేకుండా ఉంది కొంతమంది వ్యక్తులు ఈ ప్రభుత్వము చేస్తున్నదుమంటే అక్రమాలు, కుంభకోణాలు జరుగుటకు తీసుకుని వస్తున్నారని దురుద్దేశంతో ఈ విధముగా యిక్కడ యిప్పుడు తీసుకుని రావడం జరిగింది. వాస్తవాలు చర్చించుదాము. అందులో ఏమున్నదో చూడలేదు. వాస్తవాలు చర్చించడానికి, న్యాయం చేయడానికి ఉండే విధంగా పరిస్థితులు మీ ద్వారా ఏమైనా కలుగజేస్తున్నారా? ఎక్కడైనా, ఎప్పుడైనా కొన్ని సాంప్రదాయాలు పాటించాలి. యిచ్చిన నోటీసు విషయంలో టెక్నికాలిటీస్ విషయం తీసుకున్నప్పుడు - సభ దృష్టికి తీసుకుని రావాలని ఉంటుంది. నోటీసులో యిచ్చిన దానికి వ్యతిరేకం చేశారు. న్యాయం జరగాలనే దాంట్లో ఎవరికి అభ్యంతరం ఉండదు. ఏదైనా చర్చించుకుందాము. పెంచలయ్యగారు చిత్తూరు జిల్లా నుంచి వచ్చి నిందలి గ్రామంలో భూములు కొన్నారు అన్నారు. నెల్లూరు జిల్లా నుంచి ముఖ్యమంత్రిగారు కొనలేదా? ఎవరు ఎక్కడైనా కొనే హక్కువుంది. కొనడం తప్పు ఏమీ లేదు - అయిన అంటున్నారు - నెల్లూరు జిల్లా నుంచి జనార్దనరెడ్డిగారు ఒక్క యిట్టు - ప్రక్కన కలిసి సగమందని మూడు యిండ్లు కొనుక్కున్నారు - మాకేమీ అభ్యంతరంలేదు. కొనుకు పేర గ్రానైటు లీజు, క్వారీ లీజు తీసుకున్నా మాకేమీ అభ్యంతరంలేదు. యిప్పుడు యిక్కడ వచ్చిన అభ్యంతరం - వంద్రబాబునాయుడుగారు 40 ఎకరాల భూమి కుటుంబ సభ్యులు కొనుక్కోవడంలో అభ్యంతరం వచ్చింది ఒక గ్రామం నుంచి మరొక గ్రామానికి వచ్చి ఒప్పందం చేసుకుని భూమి కొనుక్కోవచ్చును. ఒప్పందం జరగకుండా ఉన్న భూమిని ఎవరూ కొనుక్కోవడంలేదు. వంద్రబాబానాయుడుగారు ప్రభుత్వం ఏర్పాటు చేసిన లాండుగాని రెస్ట్రిక్షను పెట్టిన లాండుగాని ఏజెన్సీ ఏరియాలో ఏ ఆదిలాబాదులోని భూమిని కొనుక్కోవడానికి వీలులేదు. షెడ్యూల్డ్ ఏరియా, షెడ్యూల్డ్ ట్రైబ్స్ లాండు కొనుక్కోవడానికి వీలు లేదు. సన్నకారు, చిన్నకారు రైతుల దగ్గర నుంచి కొనుక్కోవచ్చును. రంగారెడ్డి జిల్లాలో ఎంతో మంది సన్నకారు, చిన్నకారు రైతుల దగ్గర నుంచి భూములు కొనుక్కున్నారు. నాగార్జునసాగరు, శ్రీరాంసాగరు ప్రాజెక్టు క్రింద భూములు విషయంలో ఎంతమంది కొన్నారో ఆలోచించండి. ఈ విషయాలన్నీ ఆలోచించారా? 1956 సంవత్సరం నుంచి ఎంతమంది ఎవరెవరు ఏ ఏ విధముగా ఎంత భూమిని కొన్నారో ప్రత్యేకించి నేను మీ ద్వారా సభను కోరుతున్నాను.

ఒక గౌరవసభ్యుడు:- సబ్జెక్టులోకి రండి.

శ్రీ యం. రఘుమారెడ్డి.- నేను సబ్జెక్టే మాట్లాడుతున్నాను - ఎవర్నైనా ఎవరి భూములు న్నైనా అండర్ లా పరిశీలను ఉంటేనే ఎవరు అయినా కొనవచ్చును. కొనే యిష్టము ఉంటే కొనేటప్పుడు ప్రభుత్వము నిర్ణయించిన ధరకే కొనవచ్చును. ఎకరం 5000 రూపాయలు చొప్పున కొన్నారు. 200, 500 రూ.లకు కొన్ని ఎకరాలు కొన్న ఉదంతాలు కొకొల్లలు ఉన్నాయి. కాబట్టి కొనడానికి తప్పుందని కారు. లేదా ఒకరు తోటలు వేసుకుంటే తప్పని, బోర్లు వేసుకొంటే తప్పుందని

గానీ, పండ్లతోటలు వేసుకొంటే తప్పుందని గానీ, అంటే ఎట్లా? ఎక్కడయినా నియమ నిబంధనలను ఉల్లంఘిస్తూ భయభ్రాంతులను చేశారా? ఏదయినా అధికార దుర్వినియోగముచేసి, వాళ్లను భయ పెట్టించారా? లేదే ఒక గ్రామంలో ఉన్నవారు మరొక గ్రామం వెళ్లి, అక్కడ ఉంటూ అక్కడ భూములు కొంటే అది నియమ నిబంధనలకు వ్యతిరేకమవుతుందా? ఏదిఏమైనా ఈ విషయాన్నింటిని చర్చించాలనే ఉద్దేశంగా, ఆరోజే ఒక ఎన్నికల కమిటీని సమరసింహారెడ్డిగారు ఏర్పాటు చేశారు. ఆరోజే సమరసింహారెడ్డిగారు చంద్రబాబునాయుడుగారి మీద ఎన్నికల పిటిషన్ రావడానికి కారణాలున్నాయి. ఆరోజే బతకమ్మకుంట, మహబూబ్‌మెన్షన్‌తో సహా సమరసింహారెడ్డిగారు దీనిలో కూడా కొన్ని కేసులు ఉన్నాయని సబ్ కమిటీలో వెంటనే తెల్లారి రియాక్షన్ వచ్చింది, నీవెంత, అంటే నీవెంతనే అభిప్రాయంగా తర్కం వచ్చింది. దానికి దురదృష్టవశాత్తూ, ఒక చెడ్డ సంప్రదాయాన్ని సృష్టించాలనే ఉద్దేశముతో - వ్యక్తులు కరప్షన్‌చేస్తే, వ్యక్తులు అవినీతికి పాల్పడితే సాక్ష్యధారాలుంటే చర్చించడంలో తప్పులేదు. కానీ కేవలం వ్యక్తిమీద బురదచల్లాలనే దురుద్దేశముతో ఈరోజు చంద్రబాబునాయుడుగారు కటువుగా ఉంటారు, వారు కాంగ్రెసు వారు చేసే కుంభకోణాలను బట్ట బయలు చేస్తున్నారు.

(ఇంటరప్షన్స్)

అవినీతి - పులిమావిడే కాదు, మీరు చేసిన అవినీతి పనులను సభా సంఘాన్ని వేసిన తరువాత, సంఘము ముందు రుజువు చేసుకోలేమని ధైర్యము కోల్పోయి, సంఘము ముందు నిలువలేమని, సాహసంలేక ముఖ్యమంత్రిగారు జీ ఓ.ను విత్‌డ్రా చేశారు. ఇది సిగ్గుచేటయిన పరిస్థితి. అలాంటి ధైర్యాన్ని కోల్పోయిన మంత్రిగారు ఏదో కొంత మంది ద్వారా...

(ఇంటరప్షన్స్)

Chairman:- Don't deviate from the subject.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. విద్యాధరరావు:- స్పీకరుగారు రూలింగ్ ఇస్తే అందుకు కాంట్రడిక్టరిగ్‌గా మీరు రూలింగ్ ఇచ్చారు. Speaker has given a ruling earlier that it will not go into the records. When you have allowed them....

(Interruptions)

మీ ముందు కూర్చొని ఎక్స్‌పండ్ చేశారు. మీరు రాగానే తిరిగి ఎలాచేశారు.

శ్రీ ఎం రఘుమారెడ్డి:- హౌస్ కమిటీకి నిలువలేక, మీకు ధైర్యములేక, చేసిన లోపాలన్నీ బయటకు వస్తాయని, చేసిన అవినీతి కుంభకోణాలన్నీ బయటకు వస్తాయని విరమించుకొన్నవారు, ఈరోజు న్యాయంగా, ధర్మంగా తోటలను అభివృద్ధి చేసుకుంటే, భూములను కొందే ఇది తప్పు వచ్చింది. అట్లా అయితే, ఈరోజు ఇదే చర్చించాలని అనుకుంటే, 1956 తరువాత, ఆంధ్ర రాష్ట్రము పార్టేషన అయిన తరువాత, తెలంగాణా ప్రాంతములో ఎంతో మంది, సన్న, చిన్నకారు రైతుల భూములను కొన్నారు. అవన్నీ చర్చించాలి. దీన్ని నేను డిమాండు చేస్తున్నాను న్యాయం

రూలు-304 క్రింద ప్రభుత్వం దృష్టికి తేసుకు వచ్చిన విషయం : నెల్లూరు జిల్లా, సిందలి గ్రామంలో బినామీ పేర్లతో గిరిజనులకు చెందిన భూముల ఆక్రమణ గూర్చి.

కొరకు మనము పాటుపడుతున్నాము. అగ్రికల్చర్ చేసుకొనడంలో తప్పులేదు. భూములను కొనవచ్చు అమ్మేవారి ఇష్టంవుంటే, కొనవచ్చు. చేసుకోవచ్చు. ఈరోజు 40 ఎకరాల భూమిని కొంటేనే ఇంత కండ్లు మండితే, ల్యాండు సీలింగుకు లోబడి భూమిని కొంటేనే ఇది చేస్తే, కోట్లాది రూపాయలు ఈరోజు దుర్వినియోగంచేసి, ఈరోజు ఎన్నో కుంభకోణాలను మాస్తున్నాము. ఈ సభలో వాటిని గురించి చర్చిస్తున్నాం. ఈరోజు బతకమ్మకుంట పరిస్థితి ఏమ్నెంది? లేక యమునా కోపరేటివ్ సొసైటీ ఏమ్నెంది? గ్రానైట్ లీజ్ ఏమిటి? ఈవిధంగా ఎన్నో మాస్తున్న పరిస్థితి ఉంది. వాటిని గురించి ఏమి చేయబోతున్నారు? కేవలం వ్యక్తులను భయపెట్టి, వ్యక్తులను ఏదో మాస్తామని లేదా వాళ్ల క్యారెక్టరును ఎసాసినేట్ చేయాలనే దురుద్దేశము మీకుంటే - ఇపుడొకటి సీనియర్ ఐ.ఏ.ఎస్. రెవిన్యూ సెక్రటరీ ఎంక్వయిరీ చేస్తున్నారు. మేము కాదని అనడంలేదు. అది ఉండగానే ఏ దురుద్దేశంతో ఈరోజు ఇది చేశారు? బ్లాక్‌మెయిల్ ఎవరిని చేస్తారు? ఎంత మందిని భయపెడతారు? మాకేమీ అభ్యంతరంలేదు. ఇపుడు ఎంక్వయిరీ కమిటీ ఒకటి ఉంది. బయటికి వాస్తవాలను రానియ్యండి. అప్పుడు చర్చిద్దాం. రిపోర్టు వచ్చేవరకు ఎందుకు తొందర? ఎందుకు పులికిక్కిపడుతున్నారు? మీరు చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడం కోసం, ఎదుటి వారిని అధైర్య పరచడానికి, మీ అవినీతులు బయటకు రోజా ఎక్కుతూ ఉంటే - ఇదే ముఖ్యమంత్రిగారు తన ఇంటి ప్రక్కన మూడు ఇండ్లను కొన్నారు. ఒక ఆర్.ఎండ్.టీ.ఎస్.ఇ.ని ముందు పెట్టి వారి ద్వారా చేశారు. అది తప్పని మేము అంటున్నామా? మేము ఎంత చేసినా అది తప్పుకాదు అని మీరు భావిస్తున్నారు. మంది భూములను ఎందుకు కొనాలి? మంత్రులు ఎందుకు కొనాలి? అధికారులను ఉపయోగించుకొని, అధికార దుర్వినియోగం ఎందుకు చేయాలి? పులిమామిడిలో ఏమి జరిగింది? అక్కడ వేలాది ఎకరాల భూములను ఉంచుకొన్నారు. దానికి కేసులేదా? హ్యాచరీబాదు మట్టుప్రక్కల వందలాది ప్లాట్స్ వేస్తున్నారు. దానిలో అవినీతి లేదా? కొడుకు పేర కారు, బార్ లైసెన్స్ తీసుకొన్నారు తప్పుకాదా అది? ఏదయినా ఒక విషయం ఎంక్వయిరీలో ఉన్నప్పుడు, తప్పు జరిగినట్లు అందులో తేలితే, ఆరోజు మీరు చర్చకు తీసుకోవచ్చు. ఇద్దరి గౌరవసభ్యుల పేర్లను ఇందులో తీసుకొనిరావడం, రెవిన్యూశాఖమంత్రిగారు, రెవిన్యూ అఫిషియల్స్ ఈ సభయొక్క గౌరవాన్ని, వ్యక్తుల యొక్క గౌరవాన్ని వ్యక్తుల క్యారెక్టరును ఎస్సాసినేట్ చేయడానికి పాల్పడ్డారు కాబట్టి, ముందు వారిని బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజ్ క్రింద ఆ మంత్రిగారిని లేక ఆఫీసర్లను శాక్ చేయవలసిందిగా కోరుతున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ సి.వి. శేషారెడ్డి (సర్వేపల్లి):- అధ్యక్షా, వెంకటగిరి నియోజకవర్గంలో సిందలి గ్రామంలో *** బంధువుల పేరుతో ఉన్న 300 పిల్లర ఎకరాల భూమిని గురించి ఈ సభ వారికి వివరించవలసిన అవసరం వచ్చింది. వామపక్ష నాయకులు నిరంతరం భూసంస్కరణలను అమలు చేయడంలో అనేక లొసుగులు ఉన్నాయని ఉపన్యాసముచేసే ప్రతిపక్ష నాయకులందరికి మనవి చేస్తున్నాను సిందలి గ్రామం వచ్చేసి అక్కడ *** ఆస్థులు ఎన్ని ఉన్నాయి? ఎన్ని ఎకరాల భూమి ఉందో విచారించమని ఒక సభా సంఘమే కాదు, ప్రతిపక్ష నాయకుల్నైన మీరు వచ్చి విచారిస్తే, వాస్తవాలన్నీ బయటికి వస్తాయి. అంతేగానీ ఎవరూ మసిపూసి మారేడుకాయను చేయమని అనలేదు. ఒకరిమీద నిందాపనిందలు వేయాలని వ్యక్తిగతంగా మేము మాట్లాడుతున్నామని ఉత్తమ పార్లమెంటేరియన్ అయిన ఓంకార్‌గారు కూడా చెప్పడం మాకు చాలా విచారంగా ఉంది. మేము వ్యక్తిగత

*** Expunged as ordered by the Chair.

విమర్శలు చేయడంలేదు. *** కుటుంబము ఎన్ని పందల ఎకరాలు ఈ భూసంస్కరణలకు మించి, ఈ భూసంస్కరణలు అమలులేకుండా ఏవిధంగా తప్పించుకొన్నదీ, అధికారుల ఎంక్వయిరీ వేసి ఉన్నారని మిత్రులు చెప్పినారు. అధికారి ఎంక్వయిరీలోనే లోపాలు జరిగిన దానివల్ల, ఆ విధంగా కాకుండా, ప్రతిపక్ష నాయకులు ఎవరు వచ్చి ఎంక్వయిరీ చేసినా నేను అందుకు సిద్ధంగా ఉన్నానని సభాముఖంగా మనవిచేస్తున్నాను. ప్రతిపక్ష నాయకులను రమ్మనమనండి. నిరంతరం భూసంస్కరణ అమలుజరగలేదని అంటున్నారు. ఈ వామపక్ష నాయకులను అక్కడకు వచ్చేట్లుచేసి, విచారణ చేయిస్తే, వాస్తవాలు తెలుస్తాయి. అప్పుడు మీరు ఏమి చెప్పినా, ఏ విచారణను కోరినా మేము సిద్ధంగా ఉన్నామని మనవిచేస్తున్నాను. *** కుటుంబానికి 262.54 ఎకరాల భూమి అక్కడుంది. *** పేరుతో, వారి సతీమణి పేరుతో, వారి కుమారుడు *** పేరుతో, ఇతర బంధువుల పేరుతో ఈ భూమికొనబడి ఉందని నేను ఈ సందర్భంగా మనవిచేస్తూ, 18 ఎకరాల 86 సెంట్ల భూమి, గిరిజనులకు సంబంధించిన 13.66 ఎకరాల భూమి, నిండల చెరువు పొరంబోకు 4 ఎకరాలు కాకుండా, పొరంబోకు ఒక ఎకరా పేద గిరిజనులకు యిచ్చిన భూమిని...

(ఇంటరప్షన్స్)

అధ్యక్ష, గిరిజనులకు ఇచ్చిన 13 ఎకరాల 86 సెంట్లు నిండల చెరువు పొరంబోకు, గుంట పొరంబోకు 1 ఎకరాల, మొత్తం 18 ఎకరాల 86 సెంట్ల భూమిని *** ఈరోజు ఆక్రమించుకుని ఉన్నాడని మనవిచేస్తున్నాను. నోరులేని దిక్కులేని గిరిజనులను ఆ భూమి నుండి తరిమివేసి ఆ భూమిని ఆక్రమణచేసి, కమీషనరు వచ్చిన రోజు, ఎంక్వయిరీ ఆఫీసరు వచ్చిన రోజు ఆ ప్రాంతానికి కూడ రాకుండా తరిమిన ఈ భూస్వామ్య వర్గ పెట్టుబడిదారీ విధానాన్ని గురించి మేము విమర్శిస్తున్నామే గాని ఇందులో వ్యక్తిగత విమర్శ మాత్రం ఏమీ లేదు. అధ్యక్ష, ఈ 18 ఎకరాల భూమి వారి స్వాధీనంలో ఉందా, లేదా అనేది మన మిత్రుడు ఓంకార్‌గారిని వచ్చి ఎంక్వయిరీ చేయమని చెప్పి నేను మనవిచేస్తున్నాను. కేవలం ఏదో ఈ ప్రభుత్వం మీద నిందలు వేశారు అని, పాలకవర్గ సభ్యులకు స్వతంత్రం లేదా అధ్యక్ష. పాలకవర్గంలో సభ్యులుగా ఉన్నంత మాత్రాన వాస్తవాలను మేము విడివిపెట్టే లెనెన్సులేదు, ఏది మేము మాట్లాడినా మాత్రం మాకు లెనెన్సు ఉన్నది అని ప్రతిపక్ష సభ్యులు భావించడం ధర్మంకాదు అని కూడ నేను మనవిచేస్తున్నాను. వాస్తవమైన సబ్జెక్టు 304లో డిస్కషన్ చేస్తుంటే ఆ మంత్రిగారు సంపాదించారు, ఈ మంత్రిగారు సంపాదించారు అని నిరంతర నిందారోపణలతో కాలం గడిపే ఈ మహానుభావులకు సబ్జెక్టుచెప్పాలి మాట్లాడాలి అంటున్నారు. మేము ఏమి ఇచ్చాము అధ్యక్ష? భూమి, సన్నకారు, చిన్నకారు రైతుల భూమి ఆక్రమించారు అని ఇస్తే దాంట్లో పేరులేదు అని ఒక లీగల్ పాయింటు పెడతారా అధ్యక్ష? ఆ సన్నకారు చిన్నకారు రైతుల భూమి ఎవరు ఆక్రమించాడు అంటే *** ఆక్రమించాడు అని చెప్పడం కూడ సబ్జెక్టు కాదా? ఇది ఎక్కడ లీగల్ పాయింట్, అధ్యక్ష? మేము అంత కోవిదులము కాదు కానండి, ప్రతిపక్ష నాయకులు అంతా కూడ దానికి అంతరార్థాలు చేసి, అర్థాలుచేసి ఈ విధమైన డిస్కషన్ను, చర్చలు ఈ హౌసులో కూడ రాకుండా చేయాలి అనే ప్రయత్నించారు. అధ్యక్ష, నేను ఇంకోసారి మనవిచేస్తున్నాను. బీద గిరిజనులకు అన్యాయం జరగకూడదు. ఆ 18 ఎకరాల 26 సెంట్ల భూమిని ఎవిక్టుచేసి వాళ్ల భూమిని ఈ భూస్వామి అయిన *** దగ్గర నుంచి ఆ భూమిని వారికి స్వాధీనం చేయవలసిందిగా నేను మనవిచేస్తున్నాను. అంతేకాదు అధ్యక్ష, ఈ భూములకు

*** Expunged as ordered by the Chair.

రూలు-304 క్రింద ప్రభుత్వం దృష్టికి తేసుకు వచ్చిన విషయం : నెల్లూరు జిల్లా, నిందలి గ్రామంలో దినామే పేర్లతో గిరిజనులకు చెందిన భూముల ఆక్రమణ గూర్చి.

సంబంధించి అనాడు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉండగా క్నెవల్యానదిని అడ్డగించి నిందలి గ్రామానికి వచ్చే చెరువు నీటికి అడ్డంగా 20 హె.సి. మోటార్లు రెండు బావులకు రెండు పంపులను పెట్టి ఆ బీద ప్రజానీకానికి ఆదరువు అయిన ఈ నిందలి చెరువుకు నీరు రాకుండా అడ్డగించి ఆ రైతాంగానికి అంతా కూడా అన్యాయం చేశారు అని చెప్పి నేను ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. అదేవిధంగా ఇక్కడ జరిగే అన్ని అక్రమాలకు కూడ ఒక సభా సంఘంవేస్తే వాస్తవాలు తెలుస్తాయి. బీటికిమాటికి పేపరులో వచ్చిన ప్రతీ విషయానికి సభా సంఘం వేయమనే ఈ ప్రతిపక్ష నాయకులు వాస్తవాలను నిరూపించి సర్వే నెంబర్లు చూపించి ఫలానా వారి పేరుతో ఉన్నాయి, పట్టాదారులుగా ఉన్నారు, ఫలానా వారు గిరిజనులు ఫలాని వారు భూములు అడ్డగించారు ఈ రెండు బావులవల్ల ఈ వచ్చే నీరు అంతా కూడా రాకుండా నిందలి రైతాంగానికి అన్యాయం చేస్తున్నారు అని పేద ప్రజల తరపున మనవిచేసుకుంటే అడ్డమురావడం అన్యాయంగా ఉందని మనవిచేస్తూ అధ్యక్షుని ద్వారా నేను కోరేది సభా సంఘాన్ని వేయండి. సభా సంఘాన్ని ఒప్పుకోకపోతే ప్రతిపక్ష నాయకుల సంఘాన్నివేసి ఆ నిందలి గ్రామాన్ని సందర్శించి ఆ గిరిజనులకు రైతాంగానికి జరుగుతున్న అన్యాయాన్ని బోగొట్టమని చెప్పి ఈ సభాముఖంగా నేను కోరుతూ ఈ 264 ఎకరాలు కలిగిన *** యొక్క అధికంగా ఉన్న ఈ భూమిని తీసుకుని భూసంస్కరణల చట్టపరిధిలో దీనిని పరిశీలించి న్యాయంచేసి, పేదవర్గాల వారికి పంచవలసిందిగా నేను మనవిచేస్తున్నాను ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ సిపాచ్. విఠల్‌రెడ్డి:- అధ్యక్షా, ఏప్రిల్ 1990లో ఈ శాసనసభలోనే డిస్కషన్‌కు వచ్చాయి. దానిపైన ప్రభుత్వం డి.ఓ. నంబరు ఎం.ఎస్. 892, డేటెడ్ 6 అక్టోబరుకి కమీషనర్‌గారు ఎంక్వయిరీ కొరకు పంపించారు. ఇప్పటికి అధ్యక్షా, ఒకటిన్నర సంవత్సరాలు అయింది. ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని నేను ఏమీ అనాలి, అసమర్థమైన గవర్నమెంటా, లేకపోతే పనికిమాలిన గవర్నమెంటా, లేకపోతే ఏమీ చర్యలు తీసుకోబోతున్నది అర్థము చేసుకోవలసిన అవసరం ఉన్నది. 360 ఎకరాలు ఆక్రమణ చేసినట్లు 16 ఎకరాలు గిరిజనుల భూములు కూడ ఆక్రమణ చేసినట్లు *** మరి ఈ గవర్నమెంటు మౌనంవహించడం ఎందుకు? మరి ఈ గవర్నమెంటును అసమర్థమైన గవర్నమెంటు అనాలా అనవద్దా? దీనికి కారణం ఎవరు? వారు సిద్ధముగా ఉన్నారు. అప్పుడే చెప్పారు. ఒకవేళ భూములు ఉంటే మీరు తీసుకోండి అని చెప్పారు. అయినప్పటికీ కూడ మీరు తీసుకునేందుకు కూడ ముందుకు రాకపోతే, దమ్ములు లేకపోతే ఏమీ అర్థము చేసుకోవాలి నేను మీ ద్వారా శేషారెడ్డిగారిని అడుగుతున్నాను. కాంగ్రెస్‌వారు అనుకోండి, తెలుగు దేశం పార్టీవారు అనుకోండి, కమ్యూనిస్టు పార్టీ అనుకోండి అన్ని రాజకీయ పార్టీలకు చెందిన వారందరు ఉన్నారు. నేను అందరిని అడుగుతున్నాను. ఈ గవర్నమెంటు ఒకటిన్నర సంవత్సరాల నుంచి ఏమి చేస్తున్నది? రెవిన్యూ కమీషనరుగారు ఏమి చేస్తున్నారు? మరి ఎందుకు తీసుకోలేదు? ఎందుకు తిరిగి ఆక్రమణ చేయలేదు? పేదవారికి ఎందుకు ఆ భూమిని దాఖలు చేయలేదు? ఎవరిమీద ఉంటుది ఈ సవాలు? ఈ రాష్ట్రాన్ని పరిపాలించే కాంగ్రెస్ గవర్నమెంటులో ఆ గవర్నమెంటు మీద మనందరం చేయవలసిన కృషిచ్. కాబట్టి ఇప్పటికైనా గవర్నమెంటు, వెంటనే స్పందించి ఈ భూములను తీసుకునేందుకు ఏమి చర్యలు తీసుకుంటారో రెవిన్యూ మంత్రిగారు స్పష్టంగా చెప్పాలి. పేదవారికి భూమిని ఇప్పించేందుకు ప్రయత్నం చేయాలి. వారు కూడ సిద్ధముగా ఉన్నారు.

*** Expunged as ordered by the Chair.

తేసుకోండి అని అంటున్నారు. అధ్యక్షా, మీ దృష్టికి తేసుకువస్తున్నాను. రెవెన్యూ మంత్రిగారు ఇందులో ఏమి చేశారు, వారి స్టేటుమెంటులో –

(ఇంటరప్షన్స్)

ప్రత్యారోపణలు చేస్తూ వారు బయటపడాలని చూస్తున్నారు. మేము దేనినీ చూసి భయపడము. మేము యిక్కడకు వచ్చింది ప్రజా ఆస్తులను రక్షించడానికి. అవినీతి అక్రమాలు ఎవరు చేసినా బయటపెడదాము. *** మేము ఎంక్వయిరీలకు వేటికైనా సిద్ధంగా ఉన్నాము. We are ready to face it.

Chairman:- I am expunging all those remarks from the records.

శ్రీ .జి. ముద్దుకృష్ణమనాయుడు:- పేర్లు చెప్పమని అన్నారు. ఆరోజున పేర్లు చెప్పిన రోజున చంద్రబాబునాయుడుగారి పేరు వారి మిసెస్ పేరు చెబితే ఎలాచేసారు. ***

Chairman:- I am expunging all those remarks from the records. If you have got anything to say, you give it in writing.

శ్రీ కె. విద్యాధరరావు:- సర్, స్పీకరుగారు యిచ్చిన రూలింగుకు యిదివరకు ఛైర్మన్ యిచ్చిన రూలింగుకు తేడా ఉంది. స్పీకరుగారు యిచ్చిన రూలింగ్సును పేనల్ ఛైర్మన్‌గా ఉంటూ తమరు ఆ రూల్సును నల్లిపెట్టి చేస్తున్నారు. As a panel of Chairman, you should not do.

ఛైర్మన్:- నేను రూల్సును వెలేట్ చేసినది ఏమీ లేదు. నేను వెలేట్ చేసినది ఏమిటో చెప్పండి. ఇపుడు సభ్యులు వ్యక్తిగతంగా అనుకొన్నవి రికార్డులలోకి పోవని అన్నాను. అందులో రూల్సుకు వ్యతిరేకంగా చేసినది ఏమీ లేదు.

శ్రీ కె. విద్యాధరరావు:- అయ్యా, it will not go into record you have given ruling, you have expunged some words. పెంచలయ్యగారేమో పేర్లు వద్దివేతే వాటిని చదవడానికి ఎలాచేసారు. కాని మీరు మేము చెబితే రికార్డుల నుంచి తొలగిస్తున్నారు. ఎందుకంటే చంద్రబాబునాయుడుగారు, ముద్దుకృష్ణమనాయుడుగారూ కూడా *** వాస్తవాలు ఏమిటో ఎంక్వయిరీకి పెట్టవచ్చును. మేము మాట్లాడినవి ఎందుకు రికార్డులోనికి పోకూడదు? He has expunged. Any matter which is under subject of enquiry will not go on record - అన్నారు. కాని చంద్రబాబునాయుడుగారి పేరు, ముద్దుకృష్ణమనాయుడుగారి పేరు పెంచలయ్యగారు అన్నారు. It was expunged from the records. That is the subject under enquiry. You may clearly see the G.O. అవన్నీ కూడా చూడకుండా రూలింగు యిస్తే కష్టము కదా? మీకు ఎందుకు ఉలుకు ముఖ్యమంత్రిగారు మూడు యిళ్ళు కొన్నారని చెబితే ఎందుకు బాధ. You verify it, he has clearly given a ruling. You cannot violate it.

*** Expunged as ordered by the Chair.

రూలు-304 క్రింద ప్రభుత్వం దృష్టికి తేసుకు వచ్చిన విషయం : నెల్లూరు జిల్లా, నందలి గ్రామంలో దినామీ పేర్లతో గిరిజనులకు చెందిన భూముల ఆక్రమణ గూర్చి.

Chairman:- I have no business or necessity to violate the rules here.

Sri K. Vidyadhara Rao:- Yes, you have no business.

Chairman:- You submit the petition. I have no necessity to violate the rulings of the Hon.ble Speaker.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- మీరు 304ను వదవండి.

ఛైర్మన్:- స్పీకర్ హియర్ మి. ఏ ఎలిగేషన్స్ ఉన్నా మీరు రెఫరెంగులో యిస్తే నేను కాదనను. ఛైర్మను అపుడు చెప్పేది ఏమీ ఉండదు. పెంచలయ్యగారు అట్లాగ రెఫరెంగులో యివ్వి మాట్లాడినారు.

శ్రీ కె. విద్యాధరరావు:- మీరు రూలింగు యిచ్చారు. మీరు డైరెక్షన్ యిస్తున్నారు. Today's 304 pertains to occupation of land belonging to small and marginal farmers and Tribals of Nandali Village, Balayyapali Mandal Nellore District. You have allowed the such names to speak. వారి పేర్లు చెప్పడం జరిగింది. అది డాక్యుమెంటు నేను వెరిఫై చేసాను. the Hon'ble Revenue Minister, in his reply which he has given said: "The Commission of Enquiry has been appointed against Mr. N. Chandra Babu Naidu and Mr. G. Muddukrishnama Naidu, through G.O.Ms.No. 892 - where the Commission of Enquiry is pending on matters pertaining to Mr. N. Chandra Babu Naidu and Mr. G. Muddu Krishnama Naidu, holding lands there, whether in their names or benami." That is the subject matter before the Commission of Enquiry. When, in the first instance, when the Hon'ble Speaker was sitting in the Chair, when Mr. Penchalaiah, M.L.A., raised that issue, I was on a Point of Order, and got immediately expunged those names. He (the Hon'ble Speaker) said "Nothing will go on record. This is a subject matter of the Commission of Enquiry."

The same, when you came into the Chair, when Mr. Penchalaiah was referring to the names of Mr. Chandrababu Naidu and his wife - etc., etc., I immediately got up and said there is a Point of Order. Because the Hon'ble Speaker has very pertinently and very clearly gave a distinct Ruling on that day. Whereas, you said - "There is a precedence in this House - when we have discussed many things, inspite of the fact it is before the Commission of Enquiry". Saying so, you have allowed.

It is a ruling in violation of the Hon'ble Speaker's Ruling, which you should not have done it.

Chairman:- If it is in violation....

Sri K. Vidyadhara Rao:-When you have violated the Ruling, we have every right to discuss - You have opened up the Pandora's Box....

Chairman:- Even now, I will consult the Speaker. నేను క్షనుక హొర పాటు చేసినట్లయితే - it shall be expunged from the proceedings. If it is a violation of the Ruling, definitely, even if it is my Ruling, I will see that it is expunged from the Records.

శ్రీ కె. విద్యాధరరావు:- మొత్తం మూడు గంటలు చర్చించుకుంటే -

(Interruptions)

We are not running away. We are not running away. We are prepared to face it.

Chairman:- Since you have said that I have violated...

Sri K. Vidyadhara Rao:- Yes - you have violated.

Chairman:- If there is any violation, I will consult the Hon'ble Speaker - now itself - and I will see that it will be expunged.

Sri K. Vidyadhara Rao:- The whole proceedings have to be kept pending.

ఛైర్మన్:- నాకు ఏమిటి ఉందో చెప్పండి బయాస్ Why should I have any bias opinion against anybody?

Sri K. Vidyadhara Rao:- Sir, you better go and discuss the matter - you can adjourn the House if you want to discuss the matter....

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- మీరు ఏమన్నారు అంటే సబ్జెక్టు మీద డివేయేట్ కావద్దన్నారు. సబ్జెక్టు మేటర్ వచ్చి - Sir, you see the subject matter, wherein it is said "Government land belonging to small and marginal farmers and tribals, by benami names in Nindali village of Balayyapalli Mandal... అన్నారు. మంత్రిగారు ఇచ్చిన రిప్లయిలో ముద్దుకృష్ణమనాయుడి పేరు వ్రాశారు. బ్లాక్‌మెయిల్ కాకుంటే దీనిని ఏమంటారు? ఇది చంద్రబాబునాయుడు, ముద్దుకృష్ణమనాయుడి మీద మీరు వేసుకోండి ఎంక్వయిరీస్. మేము ఏమీ భయపడేది లేదు మీరు చేయండి, రివోర్టు పెట్టండి, ఏమి చేసినా చేయండి. అంతేకాని దీనిలో బ్లాక్‌మెయిలింగ్‌గా రిప్లయి ఇచ్చారు. దీనికి మేము భయపడేదిలేదు. రికార్డ్సులోంచి తీసేయమని మేము అడగలేదు. అన్నీ రికార్డ్సులోకి పోవలసిందే, ప్రజలు తెలుసుకోవలసిందే. మాకు ఏమీ భయంలేదు. మీరు చెప్పారు మిలటరీ వారి లాండ్ అని చెప్పి. 1962లో నేను ఎమ్.ఎల్.ఏ. కాకముందు డిస్ప్యూట్‌లో ఉంటే హ్యాకోర్టులో గెలిచాము ఎగెనెస్ట్ గవర్నమెంట్. మీ మాదిరి మేము దొంగ పట్టాలు చేసుకోలేదు. హ్యాకోర్టులో గెలిచాను, పోయి మూసుకోండి రికార్డ్స. హ్యాకోర్టు జడ్జిమెంట్ ఉంది. It is Muddukrishnamanaidu's land - అని చెప్పి ఉంది.

(ఇంటరప్షన్స్)

ఉంది - నీవు పెట్టుకో - రేపు రా, మీ కమిషన్‌కు ఇచ్చుకో, నా పేరు ఇచ్చారు.

'0 18 సెప్టెంబరు, 1991· రూలు-304 క్రింద ప్రభుత్వం దృష్టికి తేసుకు వచ్చిన విషయం : నెల్లూరు జిల్లా, నిందలి గ్రామంలో బినామీ పేర్లతో గిరిజనులకు చెందిన భూముల ఆక్రమణ గూర్చి

Chairman:- Please address the Chair.

శ్రీ జి· ముద్దుకృష్ణమనాయుడు:- నా పేరు వచ్చాక నేను చెప్పుకోవాలి· My name has been mentioned. నేను ఏదో మీలటరీ వారికి ఇచ్చినది తేసుకున్నారు అంటే 1962 నుంచి కోర్టులో పెండింగులో ఉంది· కోర్టులో పెండింగులో ఉండగానే హైకోర్టు జడ్జిమెంట్ ఇచ్చింది· ఇది మా లాండ్స్ అని చెప్పి ఇచ్చింది· మేము 100 ఏళ్లుగా దానిని కొనుక్కుని అనుభవించుకొనే లాండ్ దానికి ఏదో మొన్న కూడా ప్రస్తావించారు పెంచలయ్యగారు, ఇవన్నీ కూడా ఎంక్వయిరీ చేసుకోండి మాకు ఇబ్బంది ఏమీ లేదు· మేము చెపుతున్నాము· ఈరోజు ఎలగేషన్స్ వాటిమీద మీకు దమ్ము ఉంటే కమిషన్ ఆఫ్ ఎంక్వయిరీకి పెట్టండి·

(ఇంటరప్షన్స్)

దమ్ముంటే ఎందుకు భయపడతారు? మీకు దమ్ములేదా? దమ్ములేకుంటే చెప్పండి, దమ్ములేకుంటే వదిలేయండి· దమ్ములేకపోతే మిమ్ములను వదిలేస్తాము పోనీ అని చెప్పేసి – మీకు దమ్ము ఉంటే ఎందుకు భయపడతారు?

(ఇంటరప్షన్స్)

ఛైర్మన్:– మీరు టెమ్మే అండ్ ఎగెయిన్ ఇంటర్ఫియర్ అవుతున్నారు· ఛెయిర్‌ని అడ్రస్ చేయాలి మీరు, అటు ఎడ్రస్ చేస్తారు ఎందుకు?

(అధికార, ప్రతిపక్ష సభ్యులు ఒకరినొకరు విమర్శిస్తూ, కౌంటర్‌చేస్తూ ఒకసారి అందరూ మాట్లాడసాగారు)

Please address the Chair.

(Chairman on his legs)

without addressing the Chair, you go on exchanging shouts and counter-shouts. You have to learn so many things. మీ ఇష్టం వచ్చినట్లు లేస్తే ఎట్లాగ? టెమ్ము ఎంత అవుతోంది ఇప్పుడు, ఒక్క డిమాండు మీద డిస్కస్ చేసేందుకు కూడా అవకాశం లేదు· (Indicating to the Ruling Party side) Being in the Ruling party you should also cooperate with the Chair please.

శ్రీ జి· ముద్దుకృష్ణమనాయుడు·– అందువల్ల మేము ఏదో వ్యక్తిగతంగా, పక్షపాతముతో మాట్లాడుతున్నాము అనే ఉద్దేశముతో – ప్రతిరోజు మేము ఎలిగేషన్స్ ఇస్తే కూడా, రికార్డుకి మేము ఎవిడెన్స్‌తో చెపుతూ ఉంటే జవాబులు చెప్పుకోలేకుండా వారు కమిషన్ ఆఫ్ ఎంక్వయిరీ వేస్తే పట్టుపడతారని మీకు తెలుసు· ఈ గ్యాన్నెట్ లీడ్‌తో ఏవిధంగా ప్రభుత్వం ····

శ్రీ కె·సి· దివాకరరెడ్డి:– అధ్యక్షా, ఇక్కడ రోజురోజుకి దమ్ముల క్వశ్చన్ వస్తోంది· దమ్ముల సంగతి తేల్చుకోవలసింది ఇక్కడ కాదు·

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- అవును.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:- దమ్ముల సంగతి తేల్చుకోవలసి ఉంటే బయటకు వస్తే ఎవరయినా తేల్చుకోడానికి సిద్ధమే బయటకు రమ్మనండి.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- అట్లాగే తేల్చుకుందాము. దానికి ఏమీ భయపడేదిలేదు.

(ఇంటరప్షన్స్)

Sri K. Vidyadhara Rao:- Sir, on a Point or Order. I request you Sir, that this Hon'ble Minister has made in irresponsible statement. I request you to expunge it from the Records. The Minister cannot go on record asking for a free style-bout. If he is interested, he has already involved in it. I request you to expunged it from the Records. What all he said, అది ఎక్స్‌పంజ్ చేస్తున్నారా మీరు లేదా? మీరు ఎక్స్‌పంజ్ చేయడం లేదా, సంతోషం - as you please - go ahead.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:- దమ్ముల సంగతి ఇక్కడ వద్దన్నాను.

Chairman:- Mr. J.C. Divakar Reddy, please resume your seat please.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- అధ్యక్షా, మేము ఏదో ఇక్కడ కుస్తీలు పడదామని కాదు చెప్పింది. మీకు నీతి, నిజాయితీ ఉంటే, మీకు చిత్తశుద్ధి ఉంటే, మీకు ఏమైనా ధైర్యం ఉంటే ఎంక్వయిరీ వేసుకోమన్నాము. దానికి మంత్రిగారు ఏదో బయట తేల్చుకుందాము పదండి అంటే మేము ఏమీ భయపడేదిలేదు. రాజకీయాలలోకి వచ్చాక అంతా జరిగిపోతాయి. ఎవరెవరి శక్తి ఏదో తెలుస్తుంది, భయపడేది ఏమీ లేదు. దీనికి ఏదో మంత్రిగారు దమ్ముంది తేల్చుకుందామన్నంత మాత్రాన భయపడేది కూడా ఏమీ లేదు. అధ్యక్షా, దీని మీద మీరు సంపూర్ణంగా ఎంక్వయిరీ వేయండి, జుడీషియల్ ఎంక్వయిరీ వేయండి, ఎవరెవరు తప్పుచేశారో మీరు తేల్చండి. ప్రభుత్వం మీ చేతిలోనే ఉంది. ఈ బతకమ్మకుంట కాని, పులిమామిడి కాని, మహాబూబ్ మేన్షన్ కాని, యమునా కోపరేటివ్ సొసైటీ విషయం కాని, ఈ గ్రానైట్ లీజ్ విషయం కాని, అన్ని విషయాలలో, సారా వేలం, ఎక్సయిజ్ పాలసీ విషయం, సాచెట్ మిషనరీ విషయములో కాని, ఇరిగేషన్ కుంభకోణములో కాని - టెండర్స్ విషయంలో కాని - మీరు అన్నిటిలో జుడీషియల్ ఎంక్వయిరీ వేయండి. వర్షించకుండా మేము వదలనలేదు. ఎంక్వయిరీ వేయండి. ఎవరు తప్పు చేశారో సభ ముందు పెట్టండి, మేము భయపడేది ఏమీ లేదు. వీరే ప్రభుత్వం నడుపుకుంటున్నారని, ప్రభుత్వం మీ చేతిలో ఉంది. రికార్డ్స్ మీ చేతిలో ఉన్నాయి. మీరు ఎంక్వయిరీ వేసుకోండి. గత ప్రభుత్వం తప్పుచేసే ఉంటే బయటపెట్టవచ్చు, మిమ్ములను ఎవరు వద్దన్నారు. మిమ్ములను ఎవరు బ్రతిమాలుకోవడం లేదు, మీ దగ్గరకు వచ్చి పైరవీచేయడం లేదు, మాకు ఆ గతి పట్టలేదు. మేము మా పాత్ర నిర్వహించడం మాత్రం మానము. ప్రతిపక్షపు పాత్ర తప్పకుండా నిర్వహించి తీరుతాము. మీరు చిన్న చారపాటు చేసినా ప్రజలకు చెప్పవలసిన బాధ్యత మా మీద ఉంది. కాబట్టి,

రూలు-304 క్రింద ప్రభుత్వం దృష్టికి తేసుకు వచ్చిన - విషయం : నెల్లూరు జిల్లా, నిందలి గ్రామంలో టీనామీ పేర్లతో గిరిజనులకు చెందిన భూముల అక్రమణ గూర్చి.

నిర్భయంగా, నిర్ద్వంద్వముగా మేము ఆ పని చేస్తానమని చెప్పి మీకు ఈ సభాముఖంగా తెలియ జేస్తున్నాను. మీరు ఏదో అంటే మేము భయపడిపోయి నెక్స్టడే వెనక్కిపోతామని అనుకోవద్దు, మీరు. మీ ప్రభుత్వం ఏమి చేస్తోందో అని కూడా రికార్డ్స్ బయటపెట్టండి. అవినీతి కార్యక్రమాల గురించి కూడా మొత్తం ఎంక్వయిరీ చేసుకోండి.

(ఉపసభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

మా దగ్గరుకు ఏది వచ్చినా ఎన్.టి. రామారావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ ప్రక్క నుంచి చెపితే ఎన్నో హౌస్ కమిటీలు వేసారు. మేము ఏమీ తప్పు చేయలేదు కాబట్టి మేము ఒప్పు కున్నాము. ఎన్నో జుడీషియల్ కమిషన్స్ వేశాము. ఇవన్నీ కూడా దాదాపు లెక్కలేనన్ని జుడిషీయల్ ఎంక్వయిరీస్ కాని, హౌస్ కమిటీలు కాని నిర్భయంగా మా ముఖ్యమంత్రి ఆరోజు మీరు అడగగానే వేశామని చెప్పేవారు. ఎందుకంటే అయన తప్పు చేయలేదు కాబట్టి. ఈరోజు ఒక్క దానికి కూడా మీరు భయపడుతున్నారు అంటే మీరు చేసే అవినీతి కార్యక్రమాలు బయటపడతాయని చెప్పి భయముతో మీరు అంతా వెనుకాడుతున్నారని చెప్పి ఈ సభాముఖంగా తెలియజేస్తున్నాను. దీని మీద మీరు క్షుణ్ణంగా విచారించండి. జుడిషియల్ ఎంక్వయిరీ వేసుకొంటారో, హౌస్ కమిటీ వేసు కొంటారో వేసుకోండి. ఆల్రెడీ ఒక కమిటీని వేశారు, ఇంకా వారు రిపోర్టు ఇవ్వవలసివుంది. ఏ టెప్ అఫ్ ఎంక్వయిరీ అయినా వేసుకొండని మేము పబ్లిక్‌గా చెపుతున్నాం. మేము వెనక్కిపోయేది ఏమీలేదు. మా ప్రాపర్టీస్‌మీద, మా జీవితాల మీద మీ మొత్తం ఎంక్వయిరీ వేసుకోండి, మేము భయపడేది లేదు. మేము మొత్తం ఫ్రూవ్‌చేస్తాం. మాకు ఎంత ఆస్థివుందో ఫ్రూవ్‌చేస్తాం. మేము ఇల్లీగల్‌గాచేస్తే మామీద చర్యతీసుకొండి అని సభాముఖంగా మనవిచేస్తున్నాను.

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యుల నుంచి చప్పట్లు)

శ్రీ యం. ఓంకార్:- అధ్యక్ష, రెండువైపుల నుంచీ వాదనలు వింటుంటే మాకు కాస్త అయోమయంగా ఉంది. అన్యాయాన్ని ఎదిరించాలనే వాళ్లలో మేము కూడా ఒకరం, కాని అన్యాయాన్ని అంతంచేసేది ఎవరనేది సమస్య. ప్రభుత్వం వారు చేయాలా, లేక ప్రతిపక్షం వాళ్లు చేయాలా? నేరస్థులను శిక్షించే బాధ్యత ఎవరిది? పేదలకు న్యాయం చేయవలసిన బాధ్యత ఎవరిది? ఇది ప్రభుత్వానికే ఉంటుందని విశ్వసిస్తున్నాను. ఆ రకంగా చూస్తే అసలు ఈ సమస్యపై చర్చ చేయాల్సిన పనిలేదు. ఇది ఎట్లా ఉందంటే మీరు రెండు తిట్టి వారిచే పదిమాటలు తిట్టించుకొనడానికి తోడ్పడింది. ఈ రిప్లయిమాస్తే 'కొండను త్రవ్వి ఎలుకను పట్టినట్టు' ఉంది. అసలు ఈ సమస్యను ఎందుకు లేవదీశారు, ఏమి సాధించాలనుకొన్నారు? అధికారం మీ చేతులలో ఉంది. తనంతతానుగానీ, ఎవర్నైనా కంప్లెయింట్ ఇస్తేగాని చర్యతీసుకొనే అధికారాలు కలక్టరుకు ఉన్నాయి. కలక్టరు వెనుకముందాడుతుంటే ఇక్కడ రెవెన్యూ సెక్రటరీ ఉన్నారు, రెవెన్యూ కమిషనర్ ఉన్నారు, రెవెన్యూ మంత్రిగారు ఉన్నారు, ముఖ్యమంత్రిగారు ఉన్నారు, పోలీసులు ఉన్నారు. ఇంతమంది ఉండగా మీకుచేతకాకనా ఈ సమస్యను ఇక్కడ లేవనెత్తారు? ఇది ప్రభుత్వ చేతగాని తనంగాని, నిస్సహాయతగాని అయినాకావాలి, లేదా ప్రతిరోజూ ప్రతిపక్షం వైపు నుంచి చంద్రబాబు నాయుడుగారు, విద్యాధరరావుగారు, మాధవరెడ్డిగారు ఏదో అంటున్నారు కాబట్టి ఈసారి మేమే ఛాన్స్ తీసుకొందామని అనుకొన్నారు, కాని వెల్లకిలాపడ్డారు. ఫ్రీస్టయిల్ కుస్తీ పోటీలో వెనక్కు పడిపోయారు.

(ప్రతిపక్షాలకు చెందిన గౌరవ సభ్యుల నుంచి చప్పట్లు)

నిజంగా అన్యాయాన్ని అరికట్టి, న్యాయంచేయాలంటే రెండు మార్గాలు వున్నాయి. అవేమిటంటే ఒక హౌస్ కమిటీని వేయడానికైనా ఒప్పుకోండి లేదా ప్రభుత్వం చట్టరీత్యా చర్య తీసుకోవాలి. ఇప్పటికైనా గుణపాఠం నేర్చుకోండి. పాలకపక్షంవారికి నా విజ్ఞప్తి ఏమిటంటే ఇంత లెన్తు వేస్టుచేసి ఏం సాధించారు? ఏం సాధించాలనుకొన్నారు? పెద్దగా ఒక్కమాట అని పది మాటలు తిట్టించుకొన్నారే, ఇది మీ తెలివి, ఘనత. అంతకన్నా వ్యాఖ్యానం అనవసరం.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి:- అధ్యక్షా, భూసంస్కరణలకు ఎంతో కట్టుబడిన వున్న కాంగ్రెస్ పార్టీ గత 40 సంవత్సరాలుగా భూమీలేనటువంటి నిర్భాగ్యులకు, హరిజనులు, గిరిజనులు, బలహీనవర్గాలవారికి మీగులు భూమున్ని, ప్రభుత్వ బంజరు భూములను ఇచ్చేవైపు పోతుంటే అవి హరిజనులు, గిరిజనుల భూములన్న విచక్షణకూడా లేకుండా ఆ భూములను బకాయించుకొని వాళ్లకు అన్యాయం చేయడం చాలా విచారకరం. ఇక్కడ చాలా స్పష్టంగా ఉంది. సిందలి గ్రామంలో దాదాపు 350 ఎకరాల భూమిని, గిరిజనులకు చెందిన భూమిని దురాక్రమణచేసి వారికి తీరని అన్యాయంచేశారు. ఈరోజు వారంతా ప్రాణాలు అరచేతిలోపోట్టుకొని జీవించే పరిస్థితి ఉంది. నేను ప్రభుత్వాన్ని కోరేది ఏమిటంటే ఇప్పటికే చాలా ఆలస్యం జరిగింది, ఇప్పటికైనా వెంటనే చర్య తీసుకోవాలని కోరుతున్నాను. వారు పొద్దస్తమానం దమ్ము, దమ్ము, దమ్ము అని మాట్లాడుతున్నారు, ఆ దమ్ము ఏదో, దుమ్ము ఏదో ప్రజలందరికీ తెలుసు. ఆ దమ్ములోకి, దుమ్ములోకి పోకుండా నేను *** కోరేది ఏమిటంటే గిరిజనులకు అన్యాయంచేశారు కాబట్టి ఇప్పటికైనా తామంతటతాముగా తప్పిదాన్ని అర్థంచేసుకొని వారి భూములను వారికి వదలిపెట్టండి, అలాచేస్తే ఆ గిరిజనులకు మీరు న్యాయంచేసినవారు అవుతారు, ఈ సమస్యను పరిష్కరించినవారు అవుతారని మీద్వారా వారిని కోరుతున్నాను. ఒకవేళ వారికి ఆ విధమైన మనసు రాకపోతే కష్టం, బ్లాక్‌మెయిలర్స్‌గా ఈనాడు తయారవుతున్నారు, ఇది చాలా విచారకరం. అనంతపురం జిల్లాకు ఇటీవల తెలుగుదేశం అధినేత వచ్చినప్పుడు...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- వేరే విషయంలోకి వెళ్లకండి.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి:- ***

Mr. Deputy Speaker:- No - I don't allow it Mr. Raghuveera Reedy. About Chittoor district etc., will not go anything on record. Please confine to the topic.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి:- నేను వారిని తమ ద్వారా కోరేది గిరిజనుల నోరుకొట్టి తీసుకొన్న భూములను వారికి వదిలివేయండి. సభలో ఉన్న సభ్యులందరినీ నేను ప్రాధేయపడి కోరుతున్నాను. *** భూబకాసురుడు *** అని ఒక తీర్మానంచేసి దీరుద్దామా అంకితంచేయమని ఈ సభలోని గౌరవ సభ్యులందరిని కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- *** అని చెప్పిన దానిని ఎక్స్‌పంజ్ చేస్తున్నాను.

*** Expunged as ordered by the chair.

రూలు-304 క్రింద ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చిన విషయం : నెల్లూరు జిల్లా, నిందలి గ్రామంలో బినామీ పేర్లతో గిరిజనులకు చెందిన భూముల ఆక్రమణ గూర్చి.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి:- ఈ సమస్యకు ఫుల్‌స్టాప్ పెట్టాలంటే అది గౌరవనీయుల్నెన వందగ్బాబునాయుడుగారి చేతిలో ఉంది, వారి భూములను వారికి తిరిగి ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి:- అధ్యక్షా, ఈ చర్చ వింటుంటే కేవలం ఒకరినొకరు తిట్టుకొనేందుకే ఈ సభను మనం ఏర్పాటుచేసుకొన్నామా, లేక ప్రజల సమస్యలను పరిష్కరించడానికి, విధానాలను రూపొందించడానికా అన్న మీమాంస కలుగుతున్నది. రూలు-304 క్రింద కాంగ్రెస్ సభ్యులు నోటీసు ఇచ్చారు, దీనినిబట్టి చూస్తే కాంగ్రెస్ సభ్యులు ప్రభుత్వంపై విశ్వాసాన్ని కోల్పోయినట్లుగా కనపడుతోంది, ఒక కమిషన్‌ను వేస్తే వారు ఇచ్చే రిపోర్టుపై సమస్యను ప్రభుత్వం పరిష్కరిస్తుందన్న నమ్మకాన్ని వారు పూర్తిగా కోల్పోయినట్లుగా నాకు కనపడుతోంది. అందుకని యీ శాసనసభలో మళ్లీ చర్చించి, యీ ప్రభుత్వం చేయనటువంటి పని మేము చేస్తామని వేపట్టారో ఏమో – ఏది ఏమి అయినప్పటికీ యీ విషయంలో గత సంవత్సరం ఏప్రిల్ 10వ తేదీన చాలా చర్చ జరిగి, ఆ చర్చల తరువాత యీ సభ ఒక నిర్ణయానికి వచ్చింది. అప్పుడు రెవిన్యూమంత్రిగారు ప్రకటించారు ఒక విచారణా సంఘాన్ని ఏర్పాటు చేసి విచారణ జరిపి న్యాయం చేకూర్చాలని చెప్పారు. ఒక సంవత్సరం దాటి పోయింది. నేటివరకు కూడా యీ ప్రభుత్వం లేకపోతే విచారణా సంఘం ఏమీ చేయలేకపోయింది అంటే వారి యొక్క నిస్సహాయత వ్యక్తమవుతోంది. నిజంగానే, ఇందులో అన్యాయంగా భూమిని ఎవరయినా ఆక్రమించుకుని ఉంటే, ప్రభుత్వం సంవత్సరం – సంవత్సరం పైబడి పండుకుందాయని ప్రశ్నిస్తున్నాను. దీన్నినిబట్టి కాంగ్రెసు సభ్యులకు ప్రభుత్వంపైన విశ్వాసం పోయింది. ప్రభుత్వం ఏమీ చేయలేనటువంటి నిర్ణయానికి వచ్చింది అని మళ్లీ 304 తీసుకువచ్చాను అని నేను అనుకుంటున్నాను. ఏది ఏమైనా, సభా సమయాన్ని వృధాగా పాడుచేస్తున్నాము. ఈ జరిగిన విషయాలు – ప్రభుత్వం చేతిలో ఉన్నాయి. వారు ఎవరు అయినా ఏమైనా తప్పుడు దారిన భూమి ఆక్రమించుకుంటే, ఎప్పుడు అయినా, కలెక్టరుగారు ఉన్నారు, రెవిన్యూ మినిష్టరు గారున్నారు, కమీషనరుగారు, పెద్దపెద్ద అధికారులు, మంత్రులు ఉన్నారు – ఎప్పుడు అయినా రాబట్టుకోవచ్చుకదా. ఆ విధంగా చేయకుండా, యీ అన్యాయం చేశారు, యీ మోసం చేశారు, ఇంత భూమిని అన్యాయంగా ఆక్రమించుకున్నారు, మేము తిరిగి తీసుకున్నామని చెప్పితే మేము సంతోషించేవారము. అదికాకుండా, అది ఏమీ లేదేమో అనే నమ్మకం కూడా కలుగుతున్నది. అది అంతా చేయకుండా మళ్లీ మళ్లీ వందగ్బాబునాయుడు చేశారు; చేసింది ఉంటే, ప్రజలకు యిది చూపించండి. ఎప్పుడు కూడా వందగ్బాబునాయుడు కూడా తప్పుడు పనులు చేస్తే సహోర్టు చేయడానికి లేము. కాంగ్రెసు అలవాటు. ఇతరులు తప్పు చేశారని అంటే, అది మోసం. ఎవరి తప్పులు గాని, కాంగ్రెసుగాని, మావిగాని, తెలుగుదేశం వారుగాని చేస్తే బయటపెట్టి...

(ఇంటరప్షన్స్)

ఏది ఏమైనా కూడా ఇది, నిజాయితీని, ఎవరు చేసినా బయటపెట్టే సంప్రదాయాలు మనకు కనపడాలి కాని సభలో బురదచల్లడం బాగాలేదు. ఇంతవరకు సినిమాల్లో ఎన్నో చూస్తున్నాం. ఆ సినిమాల్లో యీ రాజకీయాల్లో పనిచేసేవారు ఎం.ఎల్.ఎ.లు, ఎం.పీ.లుగాని, కార్యకర్తలుగాని వారికి ఎంత విలువ ఇస్తున్నారో, వారిపట్ల ప్రజలయొక్క అభిప్రాయం ఏవిధంగా ఉన్నది. ఏవిధంగా చూపిస్తున్నాయి అనే విషయం చూస్తే దినదినానికి రాజకీయాల్లో ఉండే మనుష్యుల విలువ చాలా తగ్గిస్తున్నారు. దానికి తోడు యీ సభలో కూడా ఒకరినొకరు నిందించుకుని తిట్టుకుని, దిన దినానికి మన విలువ మనమే తగ్గించుకుంటున్నాము అనే విషయాన్ని గమనించాలి. నిజాయితీ ఉంటే

దాన్ని బయటపెట్టి, వాటిని చెప్పి, మరొకసారి ఆ మనిషి మళ్ళీ రాజకీయాల్లోకి ప్రవేశించకుండా చేయడం న్యాయంగా వుంటుంది. కాబట్టి, మమ్మల్ని తిట్టారు కాబట్టి, మేము తిడతామని, ఒకరినొకరు దూషించుకోవడం, ఇది మంచి సంప్రదాయం కాదు. ఈ విధానాన్ని వదలాలని కోరుతున్నాను.

I found that he was in an agitated mood. He was nervous. For about ten minutes he went on saying: 'You are not giving me interviews. When I telephone you, you are not answering'. All the while he was standing and I was sitting in my seat. He was talking in a very nervous condition. I could have asked my people to remove him from my room but I felt that it was not a dignified thing to remove him from the room when he was in such a condition. After ten minutes. I got up and said: ' If this is the way you behave, I am not going to talk to you any longer and I am not going to see you and I will not handle your cases.' Then I got up and went into my ante-room. He came behind me into the ante-room and as if nothing happened asked "when shall we meet the Chief Minister to tell him that you will not handle my cases?" I said 'we will mee the Chief Minister at 9.00 P.M." After that he left the ante-room immediately. When he came into my ante-room he was absolutely a different person and asked that question, as though nothing has heppened in the previous ten minutes.

After he left I thought about the incident for a few minutes. He has been meeting for about five months, he never tried to bully me. All the time he has been very polite and respectful. I felt that the way in which he was shivering and shouting that day there must have been something wrong. But I wanted to make sure whether it was an aberration or a deliberate act to bully me. So the first thing I did was to ring up the Minister for Power and M.I., Dr. D.L.Ravindra Reddy. I rang up him because he is from Cuddapah and Mr. Rajiv Reddy is also from Cuddapah. I told him some unusual incident took place and made a special request to him to visit my room. He came down in the next few minutes. I rang up Mr. Mohan Kanda because he is also Secretary to Chief Minister. I called Sri S.V. Prasad, Secretary, G.A.D. I rang up Mr. M.V. Bhaskara Rao, Commissioner of Police. I narrated to them what happened. Dr. Ravindra Reddy said that this is not what is expected of Mr. Rajiv Reddy and he is not that type of man, that he is not a violant man and something strange must have happened. The idea of my Consulting these four persons is to assess whether it was an act of aberration or a deliberate behaviour. Though he was polite for five months of his dealing with me, his behaviour during that ten minutes was certainly abnormal. My own assessment was that it was an act of aberration. My discussion with these four gentlemen confirmed my assessment. Then I told them that I would ignore the incident particularly because he has beeen telling me and showing me documents to the effect that he is in serious financial problems because of his cases being not disposed of by the Government and that he had been extremely polite all these five months. But I would do so only on one condition, namely, that he would never again meet me or talk to me on phone about any of his files pending with the Government. This I insisted because I cannot cope with his style of working. Then, I went to the Chief Minister's residence and I was doing my work in my room. I did not meet the Chief Minister. Mr. Rajiv Reddy, I was told, promptly came to the Chief Minister's residence at 9.00 P.M. since I told him that he would tell the Chief Minister that I would not handle his cases. Dr. D.L. Ravindra Reddy, Mr. Mohan Kanda and Mr. S.V. Prasad met the Chief Minister and informed him about what happened. I was not present, at that time. These three gentlemen later came to my room and told me that the Chief Minister sent for Mr. Raji Reddy and severally chastised him for his behaviour.

The next day (29.5.91) Mr. Mohan Kanda rang up and told me that Rajiv Reddy would like to see me and apoligise to me for what happened. I said that I am not interested in his apology, but I would insist on the condition that he should not see me hereafter on official work. In the evening Mr. Mohan Kanda brought Mr. Rajiv Reddy to my room. Before Rajiv Reddy could apoligise, I started talking and enquired of him whether he was alright. He said he was sorry and went on saying that his mother fell down and broke her nose, she was admitted in the Hospital and he came to see me the previous day from the Hospital and as a result he was upset and emotional like that. I said that I am not going into that aspect and there is no need for him to apologise. I said that he should never talk to me or meet me on official work. He promised that he will not trouble me in future by seeing me or phoning me up. The matter ended there. After that he did not talk to me.

After a week he rang up and asked me whether I informed the Chief Minister that some other officers should be designated to see files because his information is that the Chief Minister is institing on my seeing all files including his. I told him that there is no question of my seeing his files under any circumstances. Thereafter, I never saw the files of Mr. Rajiv Reddy. I did not allow the Additional Secretary to Chief Minister dealing with his files to consult me or even inform me about his files.

Now, this is what has happened between me and Mr. Rajiv Reddy before and on 28.5.91 and thereafter. Wity your permission - Speaker, Sir - I would like to say why I left the matter at that stage eventhough the behaviour of Mr. Rajiv Reddy was abnormal on 28.5.1991 and it inevitably involved my prestige and the prestige of the Government.

I think here my psyche must also be understood. When I joined as Sub-Collector way back in 1963-64 the first thing I did was to inspect a Taluk Office. There I came to know that an L.D.C. did not attend the Office regularly and left the work in arrears. I asked the Tahsildar to call the clerk. The Tahsildar informed me not to call the Clerk because he is not a desirable person. I insisted on seeing the L.D.C. as I wanted to know his problem. When the Clerk came, I asked him what is the problem and why he is not doing his work? The Clerk shouted back saying "it is none of your business". The Tahsildar quietly carried him away. Instead of getting angry and suspending him, I wrote a letter to the Collector requesting him to transfer the L.D.C. to Visakhapatnam because he was a mental case and could get treatment in the Vizag Mental Hospital. I did this even when I was only 23 years old. Later, when I was Managing Director of S.C. Cooperative Finance Corporation, I sanctioned a loan to a person to start a printing press. One of the first things he printed in the press was a pamphlet against me. He later came to seek my help several times and I promptly helped him. There were several such incidents in my life when I happily and willingly forgot and foregave people who hurt me or insulted me. That is my psyche and that is my philosophy. I could have turned out Mr. Rajiv Reddy from my room with the help of my Attenders and Private Secretaries for his unruly behaviour. But if I did that I would have felt miserable for the rest of my

life. I did not expect that the Rajiv Reddy's affair will not be known to others. I also [illegible] it could be twisted to show me in poor light. But I cannot act against my own sense of right and wrong and my psyche. I decided to act as per my psyche and pay the price of being misunderstood and maligned rather than hand over Mr. Rajiv Reddy to the Police. Sir, I have not carried a vengeful heart from my mother's womb. I lived that way for 50 years and I would continue to act till I enter tomb in the womb of mother earth.

[illegible] present in the Official Hall and I was coming to the Chief Minister's Room. I do not have protection and even highly placed officers like me do not have protection. I never felt that Rajiv Reddy's behaviour on 28th May was because he was Rajiv Reddy and I am S. C. I mean to add earlier he was always polite and well behaved. Only for 10 minutes or 15 minutes. Sir, I am a Non-Believer. Since I am not believing in God, I do not also believe in the concept of Heaven which is reserved in the name of that God. Some of the colleagues stated that Mr. Rajiv Reddy insulted me. Unfortunately, my own version was not heard. It appeared in the Press without my version. A number of Members namely Smt. Indira Reddy and Sri K. Rosaiah that if I was not to the Press was not unfortunate was not true. The record from 31st August onwards till my version went into press, people keep on believing that I was at fault and I kept quiet. If the discussion was barred from public at once in the Press till my version was heard, justice could have been done to me. I am least competent to speak about the Rules of the Assembly. The Speaker and the Floor Leaders know more about it. But I feel that a person who cannot defend himself may not be named in the discussion. Unfortunately it was done. Box items appeared in the Press putting me to shame. The Speaker ruled that my version be heard by the Speaker and floor leaders. If I was called on the same day and heard, both the versions would have appeared in the Press. But it was not to be and I had to pay the price of being misunderstood and maligned.

I can only appeal to you that this kind of thing could be avoided. If you think what I said is right and if you think that we are entitled to protection in the House, it may be extended to Officers like us, so that true version is properly projected. I am not trying to boast but I am not one to be bullied. Unfortunately the impression is that I have been bullied and I have been assaulted. The incident on 28.5.91 was an aberration for about ten minutes and for which he apologised. At this stage, I seek your pardon if I had exceeded my limits in saying what could have been done when my name came up for discussion on the floor of the House on that day.

Thank you, Sir.

To a point raised by Sri K. Vidyadhara Rao, Sri Madhava Rao has further stated like this:

Sir, I would like to reply, particularly to what Mr. Vidyadhara Rao, has stated namely that I was helpless in ringing up the

Commissioner, Municipal Corporation, because Mr. Rajiv Reddy was an extra constitutional authority. Without trying to be immodest, I would like to state that no authority can make me do anything which I do not want to do. Here is a case where Mr. Rajiv Reddy went round the Government for an order. The order was issued at the Government level. The delay was ncessarily because of the issues involved. That Order was not implemented at the field level. Ringing up the Commissioner was only to see that the order was implemented. It was not for doing some favour to the Builder by reducing the compounding fees. I never spoke about the quantum of compounding fee. The whole thing was about the timing. It is not that I was helpless or because Mr. Rajiv Reddy has some extra-constitutional authority he made me to ring up the Commissioner. It is only a request. The fact that not giving interviews or replying his phone Calls as often as he wanted clearly shows that I have never felt or recognised that Mr. Rajiv Reddy was an extra-constitutional authority. If he has an extra-constitutional authority and I recognise it. I would have seen him every time he wanted to see me and I would have talked to him every time he wanted to talk to me on phone. He was no extra-constitutional authority so far as I am concerned and frankly he did not be have with me as if he is close to the powers that be. I was talking to him whenever I was having time or inclination or when I thought that there was some matter before me or the Chief Minister which warranted my seeing him or talking to him. There is no question of my being hustled by him by showing off his power or his proximity to the Chief Minister.

I would like to make one more observation. Once Mr. Omkar was present in my room. Some small Officer-bearer of Congress Party came seeking an interview with me. My Private Secretary refused to let him in as he was not given an appointment to see. He started shouting at my Private Secretary outside which could be heard by me. I called the Attender and told him to send in the visitor. He started shouting that some paper is pending in the Chief Minister's Office for months because of which he is not able to sell the land to perform his sister's marriage. He said that we are responsible for his sister's marraige not taking place. I told him not to shout and I was prepared to hear what he wants to say. There was no way by which I coul! stop him. Mr. Omkar also intervened on my behalf but invain. This is the price I pay for the wretched job I am occupying now. There are people who are always polite. There are people who are polite for months and impolite for a few minutes. There are people who are always offensive. I have not done a thing which I should not have done just because somebody big is involved. It is a different matter, if I tried to help somebody who is in difficult.

From the above narration of Sri Madhava Rao before me and all the Opposition Leaders it is very clear that there is neither reference to the caste nor any semblence of assault on the person of Sri Madhava Rao, whom everybody respects and treats as a good Officer.

I hope this clears the doubts, if any, entertained by anybody and I close this matter with this.

o Sri M. Omkar:- Sir, Point of Order. ఎప్పుడైనా ఒక స్టేటుమెంటు చేసిన తరువాత దానిని వెంటనే పర్సనేయాంశముగా ఏ కారణం చేతనైనా మార్చడానికి వీలులేదు. ఏమైన సమకు అభ్యంతరాలు ఉంటే వేరే రూపములో రావచ్చు. స్టేటుమెంటు వచ్చగానే దానిని విచారగ్రస్థంగా తయారుచేయడం మంచిదికాదు మీరు చినంలో చదివినట్టుగా "From the above from Sri Madhava Rao..... it is very clear that there is neither reference to caste nor assault on the person of Sri Madhava Rao whom everybody respects and treats a good officer...." మీరు చెప్పిన తరువాత కూడ మళ్ళీ దీనిని విచారగ్రస్థముగా చయారుచేయడం మంచిదికాదు. ఉన్న సాంప్రదాయం ప్రకారంగా దీనిని క్లోజు చేయడం మంచిది. ఇంకో సందర్భంలో ఎప్పుడైనా మాట్లాడదలచుకుంటే మాట్లాడండి

Mr. Speaker:- There cannot be any discussion on the announcement made by the Chair.

శ్రీ ఎం. ఓంకార్:- పెర్సినెలు పాయింటు ఏమిటంటే ఒకవేళ అధీనరుని కనుక ఈ హౌసుకు పిలిపించి తన పెర్సన్ ఏదో చెప్పమని అడిగితే అప్పుడైనా ఇంతే కదా. ఎదుటాడు లేకాడు. వారు ఇక్కడ పెట్టెంటు అయి స్టేటుమెంటు ఇచ్చిన దానికి ఎంత వీలువ ఉంటుదో దీనికి అంతే వీలువ ఉంటుంది. కాబట్టి దీనిని క్లోజుచేయడం మంచిది.

Sri V. Jagapathi Rao (Karminagar):- Sir, knowingly or unknowingly, ignorantly or otherwise, this matter has already been duly discussed on the floor of this House. The aspersions that were cast on an honest officer were very serious and that he was hurt. In fact, with great pain, he deposed in the presence of all Opposition Leaders and before the Chair. It is not appropriate, having taken full text of the statement, to discuss each word because the statement has come after full discussion.

Therefore, I request the Chair not to permit any kind of discussion on this issue.

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, we are not discussing the statement. The point here is that I have not read the statement also.

Mr. Speaker:- That is why, we have supplied it to you.

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, the assault is not on the person of Sri Madhava Rao, it was breaking the furniture. The contractor could go into the office and did the table to break and also the glasses. It is a very serious matter...

Mr. Speaker:- We have supplied the statement. Please go into it.

Sri K. Rosaiah:- Sir, Point of Order. తమరు ఒక స్టేటుమెంటు చేసినారు. మనకు ఉన్నటువంటి నిబంధనల ప్రకారంగా దానిపైన చర్చ ఉండదు. అధికార్లను చర్చలోనికి తీసుకురాకూడదు.

Sri V. Gajapathi Rao:- Sir, there was an understanding that there should not be any discussion on the subject.

Sri K. Rosaiah:- 1. There should not be any discussion on that. 2. Nothing must be allowed to go on record.

Mr. Speaker:- After my announcement, there cannot be any discussion.

Sri V. Jagapathi Rao:- Sir, it was agreed to by all the members that there should not be any discussion on the subject.

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, it is a serious matter. It ought to have been discussed at that point of time as fixed by you.

Mr. Speaker:- I have already said that there is another way for discussion.

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, kindly allow us to discuss now.

Mr. Speaker:- There cannot be any discussion now. You can take up in another form.

శ్రీ పి. నాగేశ్వరరావు - గవర్నమెంటు ఫన్క్షనింగులో గాని, చీఫ్ మినిష్టరుగారి మీద గాని, మంత్రివర్గంపైన గాని ఏదైనా ఉంటే చర్చించవచ్చు గాని, ఆఫీసర్లమీద కాదు. the integrity of this House should not be brought down. I request the main Opposition Party kindly to cooperate with us.

శ్రీ బి వెంకటేశ్వరరావు:- నేను కూడ ఈ విషయాన్ని ఇంతటితో వదిలివేయాలని రెస్పక్టబుల్ ఆఫీసరు, ఆయన ఇచ్చిన స్టేటుమెంటు, మీరు ఇచ్చినటువంటి రూలింగు బాగుంది, దానిని చర్చ లోనికి తీసుకురావద్దని మనవిచేస్తున్నాను.

ప్రకటన : 1991, ఆంధ్రప్రదేశ్ (కృష్ణా, గోదావరి, పెన్నా డెల్టా ప్రాంత) డ్రైనేజీ సెస్సు (సవరణ) బిల్లు.

Sri K. Rosaiah:- Sir, with your permission and on behalf of the Chief Minister I beg to move that --

"The Andhra Pradesh (Krishna, Godavari and Pannar Delta Area) Drainage Cess (Amendment) Bill, 1991 be taken into consideration."

Mr. Speaker:- Motion moved. Now discussion on the Bill.

శ్రీ సిహెచ్. రామచంద్రరావు:- అధ్యక్షా, కృష్ణా, గోదావరి మరియు పెన్నారు డెల్టా ఈ డ్రయినేజు సెస్సు పెంచడాన్ని మేము తీవ్రముగా వ్యతిరేకిస్తున్నాము. అధ్యక్షా, నూరు శాతము డ్రయినేజీ సెస్సు పెంచడం ఈ రైతులకు లేరని నష్టము ఇది; లేరని అన్యాయము అని చెప్పి మీకు

[illegible] 5 సా 20 రించుకోవాలి ఇపుడు యీ రిబేట్ యిస్తామని చెబుతున్నారు కాని 4 సంవత్సరాలు పూర్తిగా పన్నులు కడితేనే 1 శాతం వరకూ యిస్తామంటున్నారు అంటే పరీ యానమ్ 2,3 పెర్సంటు యిస్తున్నారు బ్యాంకు రేటు అయితే యింకా తక్కువ ఇంటరెస్టుకు యివ్వాలి కాని వారు ఏమీ యివ్వడంలేదు ఇపుడు కొత్తగా రిబేట్ యిస్తామంటున్నారు కాని, 450 కోట్ల రూపాయలతో ఒక బృహత్ పథకాన్ని వేస్తున్నాము. దాని ప్రకారం డబ్బు సహాయం అందుతుందని అంటున్నారు. కాని దాని ప్రకారం 5,6 కోట్ల రూపాయలు మాత్రమే వస్తుంది కాబట్టి యిటువంటి బిల్లును యీ ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను తరువాత మోదరన్నైజేషన్ ఆఫ్ డ్రెయినేజ్ అంటున్నారు గోదావరి డెల్టాలో డ్రెయినేజ్ స్కీములు ఆధునీకరణ చేస్తున్నామని అంటున్నారు కాని యీ గోదావరి గట్ల రిపేర్స్‌కు 4 సంవత్సరాలకు గాను 120 కోట్ల రూపాయలు రిలీజ్ చేస్తామంటున్నారు కాని రిలీజ్ చేయడంలేదు పన్నులు మాత్రం ప్రభుత్వంవారు నిష్కర్షపాతంగా రైతుల నుంచి వసూలు చేస్తున్నారు అలా పన్నులు కట్టని రైతులమీద కేసులు

పెడుతున్నారు 1983 సంవత్సరం నుంచీ 1989 సంవత్సరం వరకూ పన్నులు వసూలుచేస్తూ పన్నులు కట్టని రైతుల మీద కేసులు పెడుతున్నారు. కాని రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నాను. ఇది ఒక పార్టీ సమస్యకాదు. 100/80 శాతం జనాభాలో ఉన్న రైతుల సంక్షేమం కొరకు పాటుపడాలి. రైతులకు బరువుగా ఉన్న పన్నులు యీ ప్రభుత్వం విధించకూడదు ఈ బిల్లుని నేను వ్యతిరేకిస్తూ యీ బిల్లును మంత్రిగారు ఉపసంహరించుకోవాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సివాచ్ వీరభద్రెడ్డి – అధ్యక్షా, కృష్ణా, గోదావరి, పెన్నా డెల్టాలలో ఉన్న అన్ని మురికికాలువలను బాగుచేయడానికి యీ బిల్లుద్వారా సెస్ వేస్తున్నారు ఈ సెస్సువల్ల తీవ్రమైన భారం రైతులమీద పడుతున్నది. ఎన ప్రజలను బాగుచేసుకొని వారికి ఆర్థిక పరిస్థితిని మెరుగు పరచాలని అనుకుంటున్నాము. ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అమలుజరిపి వారిని అభివృద్ధి లోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యము రైతులు ఇన్‌వాల్యుమెంటు ఏమీ లేకుండా యీ పన్నుల పెంచుతూపోతూ ఉంటే వారు మెయిన్‌టెయిన్ కావడము చాలా కష్టము ఇప్పటికే ప్రజలపైన తీవ్రమైన పన్నుల భారంపడింది వాటిని కట్టలేక రైతులు యిప్పటికే చాలా బాధలు పడుతున్నారు ఈ బిల్లు ద్వారా అయితేనేమి, యితర పనుల ద్వారా అయితేనేమీ మొత్తం ప్రజలపైన 458 కోట్ల రూపాయలు పన్నులు వేస్తున్నారు ఇది రైతులు, యితర ప్రజలు మోయలేని భారం అంతే కాకుండా యీ ప్రభుత్వం శాస్త్రీయ పద్ధతులలో పన్నులు ఏమీ వేయడంలేదు. ఇపుడు కేంద్ర ప్రభుత్వంవారు కూడా ఎరువుల ధరలుపెంచి రైతులమీద భారం పెంచింది అందువల్ల యీ పన్నులు వేసేటపుడు శాస్త్రీయ పద్ధతులలో పన్నులు విధించాలని కోరుతున్నాను ఇపుడ యీ విధించిన సన్నులను కూడా 100/100 శాతం యీ బీద ప్రజానీకం నుంచి వసూలు చేస్తున్నారు బలవంతంగా కూడా యీ పన్నులు వసూలు చేయడం జరుగుతోంది. ఇపుడు బీద ప్రజలకు, హరిజనులకు ఏమైనా మినహాయింపులు యిచ్చారా అంటే ఏమీ యివ్వలేదు. ఇపుడు 5 ఎకరములు, 2 ఎకరములు ఉన్న బీద రైతులకు కూడా పన్నులు వేస్తున్నారు. ఈ బీద రైతులమీద రెండు, మూడు ఎకరములు ఉన్నవారి మీద సన్నులు వేయడం చాలా దురదృష్టకరమైన పరిస్థితి. కాబట్టి యిపుడు అయినా ప్రభుత్వం ఆలోచన చేయాలని కోరుతున్నాను. ఈ ప్రభుత్వం రాయితీలు రైతులకు యిస్తామంటున్నారు కాని నాలుగు ఏళ్ళ వారు సెస్సు వరుసగా కట్టిన వారికి మాత్రమే రాయితీలు యిస్తారట. ఈ చట్టం చేసేటపుడు రైతులకు రాయితీలు ఏవిధంగా యిస్తున్నారనేది కూడా ఏమీ చూపించలేదు. అందువల్ల యీ బిల్లు మంత్రిగారు స్వయంగా చూసి చేయడంలేదని అనుకుంటున్నాను. అధికారులపై యీ బిల్లు డ్రాఫ్టింగ్‌పెట్టి వారి దయాదాక్షిణ్యాలపై పెట్టి మారు మెజారిటీ ఉంది కదా అని పాసీచేకుంటామనే ధీమాతో యీ బిల్లును యీ సభలో ప్రవేశపెట్టినట్లు ఉంది. మంత్రిగారు సానుభూతితో బీదవారిని, సన్నకారు, చిన్నకారు రైతులను యీ సెస్సు వసూలు నుంచి మినహాయింపి యీ బిల్లులో ఎమెండుమెంటు తీసుకువచ్చి యీ బిల్లు పాస్‌చేసుకోవాలని కోరుతున్నాను అట్లాకాని పక్షంలో మంత్రిగారు యీ బిల్లును ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను ఇపుడు పన్నులువేసే విధానంలో, సెస్సులువేసే విధానంలో శాస్త్రీయ పద్ధతులు పరిశీలనచేసి బీదవారిపై ఎక్కువ భారంపెట్టకుండా మంత్రిగారిని కోరుతున్నాను. శ్రీ రోశయ్యగారికి యీ శాఖ వారిది కాకపోయినా ముఖ్యమంత్రిగారి తరపున వారు ప్రవేశపెట్టారు కాబట్టి సరైన నిర్ణయం తీసుకోవాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి:- అధ్యక్షా, ఈ బిల్లు ప్రవేశపెట్టిన దానినే మాకు రైతులపైన ఇప్పుడు ఉండే భారాన్ని రెట్టింపు చేసినట్లుగా ఉంది. అంటే నూటికి నూరుపాళ్లు పెంచారు. ఏదో 5 శాతం, 10 శాతం పెంచినారు అవసరం ఉండి అంటే ఏమైనా అర్థం ఉండేది. అది కూడా రైతు నానా ఇబ్బందులకు గురవుతున్న సందర్భములో – సిన్నికాక మొన్న ఎరువుల రేటు పెంచారు. మరి ఎన్నికలకు ముందు ఏమి చెప్పారు, మేము ఇదివరకు ఉన్న పాతరేట్లకే తీసుకువెడతామని ఆ విధంగా చెప్పి ఎన్నికలలో ఓట్లు వేయించుకొని గెలిచి ప్రభుత్వాన్ని చేపట్టిన తరువాత మళ్లీ పెంచడం మామూలు అయిపోయింది. దినదినానికి రేట్లు పెరుగుతున్నాయి. ఎవరూ కూడా ఆపలేకుండా ఉన్నటువంటి పరిస్థితి ఈరోజు ఏర్పడింది. మరి ప్రత్యేకంగా రైతుల భారాన్ని మాత్రమే

దినదినానికి పెంచుతూ ఉన్నారు. ఒకవైపు ఎరువుల ధరపెంచారు. రెండవవైపు చర్మాలు లేవు పవర్ సప్లయిలేదు. వారు నానా బాధలుపడి పంటలు పండించుకోలేనటువంటి స్థితిలో ఉంటే ఇప్పుడు మీరు గోరుచుటుపైన రోకటి దెబ్బ అన్నట్లుగా ఈ పన్నుని కూడా ఒకటికి రెండింతలు పెంచారు ఇది ఎంతవరకు న్యాయం? మీరు మళ్ళీ ప్రజల దగ్గరకు వెళ్లగలుగుతారా, ఒకసారి ఎదమీద చేయి వేసుకొని ఆలోచించవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. అదేకాకుండా ముఖ్యంగా బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఆ బడ్జెట్‌లో ఏ పన్నుకూడా వేయమనేటట్లుగా మాట చెప్పడం జరిగింది అక్కడ చెప్పలేదు పన్నులు వేస్తామని. కాని, ఇంకా బడ్జెట్ పాస్‌కాక ముందే, అది మంజూరు కాక ముందే ఆమోదంపొందక ముందే, ఈ సభలోనే మళ్ళీ ఈ పన్ను పెంచింపు విధించినట్లుగా ఇది మనకు చాలా తేటతెల్లముగా కనపడుతోంది.

(ఇంటరప్షన్స్) -

మిష్టర్ డిప్యూటీ స్పీకర్:- టాక్సేకాదు సెస్ అంటారు రోశయ్యగారు.

శ్రీ కె. రోశయ్య:- సెస్ అనడమే కాదు ఇది కొత్తగా వేయడం లేదు. ఇదివరకు ఉన్నటువంటి. ఆర్డినెన్స్ ద్వారా విధించినటువంటి దానిని రిప్లేస్‌చేసి మీ అనుమతితో చట్టము చేస్తున్నాము.

శ్రీ సి. నర్సిరెడ్డి:- అధ్యక్షా, ఇప్పుడు ఇక్కడ ఉండేటటువంటి శాసనసభ్యులు లక్షలాది మందిచే ఎన్నుకోబడి వారి ప్రతినిధులుగా ఇక్కడికి వస్తే వారినే మోసపుచ్చే ప్రయత్నంచేస్తే ఇక మామూలు జనం కథ ఏమి ఉంటుంది. మరి ఇది ఆర్డినెన్స్ ద్వారా ప్రకటించి ఇప్పుడు శాసనం చేస్తున్నాము అన్నారు. నిజమే, నేను కాదనడంలేదు. ఆ ఆర్డినెన్స్‌లో పెంచినట్లుగా లేదా, సెస్, పన్ను వేసినట్లుగా లేదా? ఏమిటి, మీరు అనేది నాకు అర్థం కావడంలేదు. ఇప్పుడు బడ్జెట్ సమావేశం జరుగుతూ ఉన్నప్పుడు బడ్జెట్‌లో అలాంటి పన్నులులేవని చెప్పి మళ్ళీ అదే సమావేశములో పెంచేటటువంటి ఒక చట్టాన్ని మనము ఎమెండ్‌చేస్తూ ఉంటే ఇది మరి ఎంతవరకు న్యాయమో, సమంజసమో గౌరవనీయులు రోశయ్యగారు చాలా తెలివితేటలు కలవారు. వారు ఆర్థిక శాస్త్రములో ఇంకా తెలివితేటలు కలవారు. వారు ఆ దాంట్లో జన్మించారు; నిజంగా చెప్పాలంటే, వారికి ఎక్కడ ఏవిధంగా ఏమి చేస్తే ఏమవుతుంది అనేటటువంటి విషయం, మరి మాటలలో ఇంకా వారు ఏమైనా చెప్పగలుగుతారు కాని వాస్తవానికి చూస్తే మాత్రం కొత్తపన్ను వేసినట్లుగా ఈ చట్టములో లేదా అని నేను అడుగుతున్నాను. మొదట ఉండే పన్నును రెండింతలు పెంచినట్లుగా లేదా అని నేను అడుగుతున్నాను. అది చెప్పండి – మీరు అది చేయలేదంటే నేను కూర్చుంటాను; నాకు ఏమీ అభ్యంతరం లేదు దీనిని పాస్ చేయడములో. దానిని మాటలు తిప్పి చమత్కారము చేసి ఏదో చెప్పి మమ్ములనే మోసపుచ్చే ప్రయత్నం చేస్తే ఎట్లా, అధ్యక్షా? తాము కూడా ఒక మాట – రోశయ్యగారు ఆ విధంగా అనకూడదని చెపితే బాగుంటుందని నేను కోరుతున్నాను. ఎందుకంటే ఏమీ ఎరుగనటువంటి అమాయకులైనటువంటి వారు రేయింబవళ్ళు, ఎండనక వాన అనక కష్టపడి పండించేటటువంటి రైతులకు, ఒకసారి పండితే నాలుగుసార్లు, అయిదుసార్లు నష్టపోయే రైతులపైన ఒకటికి రెండింతలు పెంచడం న్యాయంకాదు. మీరు మళ్ళీ ప్రజల ముందుకు పోలేరు. మీరు చెప్పినటువంటి మాటలు నిలబెట్టుకోలేరు. మీరు మాట తప్పిన వారు అవుతున్నారు అనేటటువంటి విషయాన్ని మీకు నేను గుర్తుచేస్తున్నాను. ఇప్పుడయినా కనీసం గుర్తించి దీనిని మీరు విరమించుకుంటే మాకు, మీకు సంతోషం, ప్రజలు కూడా సంతోషపడతారని తమరి ద్వారా మనవిచేస్తున్నాను.

శ్రీ టి. రాజేశ్వరరావు:- అధ్యక్షా, ఏ విషయములో ఎట్లా ఉన్నా కూడా ఈ రైతులను ఇబ్బందిపెట్టే విషయములో మాత్రం రాష్ట్ర ప్రభుత్వం – ఇక్కడ కాంగ్రెస్ పార్టీ కేంద్రములోని కాంగ్రెస్ పార్టీని పూర్తిగా అనుకరిస్తూ ఉంది. ఎందుకంటే కేంద్ర ప్రభుత్వం ఎరువుల మీద సబ్సిడీ తీసేసింది. మేము మాత్రం తక్కువ తిన్నామా, మేము కూడా మా తడాఖా మాపిస్తామని, మా వీల్లెనంతవరకు ఇబ్బంది పెట్టుకుంటే ఊరుకోము, కేంద్ర ప్రభుత్వమేమో ఎరువుల ధరపెంచి తన తడాఖా చూపెట్టింది మా తడాఖా చూపుకోమనే చెప్పి ఈ ప్రభుత్వం రైతుల మీద తన తడాఖా చూపిస్తున్నది. గతములో తెలుగుదేశము పార్టీవారు పెంచితే తీవ్రంగా వ్యతిరేకించారు. తమరు కూడా గుంటూరు జిల్లావారు, తమరికి కూడా దీనిలో ఉన్న ఇబ్బంది తెలుసు. ఇక్కడ మేము రైతులకు సరయిన న్యాయం చేయలేకున్నామనే విషయం తెలుసు. వీరు బిల్లులో ఉద్దేశాలు, కారణాలు క్లియర్‌గా చెప్పారు. 'కేవలం' – ఈ 'కేవలం' అనే మాట ఎందుకు సార్? ఇదో పెద్ద ఏమౌంట్ కాదు, పెద్దగా వచ్చేది లేదు అన్నారు. కేవలం రూ. 45 కోట్లు మాత్రమే వస్తాయని చెప్పారు. పెద్ద బృహత్ ప్రణాళిక వేసాము రూ. 458 కోట్లు అన్నారు. రూ. 458 కోట్లతో ఒకేసారి చేయరు. ఇది ఫేజ్‌వైజ్‌గా చేస్తారు. ఒక సంవత్సరములో రూ. 458 కోట్లు ఖర్చు చేస్తారా? అది ఎస్యూరెన్స్ ఇవ్వమనండి. అది ఒక్క సంవత్సరములో ఖర్చుచేసే ప్రశ్నేలేదు. ఎందుకంటే మీకు ఉన్న టెండర్ సిస్టమ్ కానీ మీకు ఉన్న సిస్టమ్స్ అన్నీ అట్లాగే ఉన్నాయి. ఇయర్స్ టుగెదర్ పనిచేయవలసి ఉంటుంది. ఏకమొత్తంగా నాలుగు సంవత్సరాలు, 100 శాతం పెంచారు. తరువాత ఏకమొత్తంగా నాలుగు సంవత్సరాల కొరకు వసూలు చేస్తున్నారు. దీనిని బట్టి మాస్టే రైతుల మీద ప్రేమ ఉన్నది అనుకోవాలా, లేకపోతే రైతులకు వ్యతిరేకముగా మేము విధానం అవలంభిస్తున్నాము – రైతులు ఏమ్మైనా మాకు ఫరవాలేదు, మేము ఈ రకంగా చేసుకుంటూ పోతాము, మీకు మాట్లాడే హక్కులేదు, మేము ప్రతిపక్షములో ఉన్నప్పుడు మాత్రం మేము మాట్లాడతాము కాని మేము అధికారంలోకి వచ్చిన తరువాత మా ఇష్టం వచ్చినట్లుగా రైతులను ఇబ్బంది పెడతాము, పీల్చిపిప్పిచేసి వసూలు చేస్తాము, కరువు వచ్చినా, వరదలు వచ్చినా ఏద్నెనా కూడా రైతుల నుంచి మేము డబ్బు లాగవలసిందే, మేము నాలుగింతలు, ఐదింతలు వాటర్ సెస్ పెంచుతాము అంటున్నారు. మేము టోటల్‌గా 100 శాతం డ్రెయినేజ్ సెస్ పెంచుతాము అని చెప్పి అంటే మేము ఏమీ అనం. మరి ఎవర్నెనా కూడా ప్రజల దగ్గరకు పోవలసినదే. ప్రజలు అంటే ఈవేళ 80 శాతం మంది ఫార్మర్స్ అండ్ లేబరర్స్. మరి వారికి వచ్చే ఇబ్బందినీ గుర్తించే పరిస్థితిలో ఈ ప్రభుత్వంలేదు. మేము అనేదీలేదు కాబట్టి ఇప్పటికెనా కూడా ఈ ప్రతిపాదన విరమించుకోవాలి. ఈ 100 శాతం పెంచడమే కాకుండా నాలుగు సంవత్సరాలకు ఒకేసారి మేము వసూలుచేస్తామనే విధానం ఇది మంచి విధానం కాదు. తప్పకుండా ఉపసంహరించుకోవాలి. ఈ రిబేట్ ఏమిటో సార్ ఇది ఉదయం కూడా చర్చకు వచ్చింది. చాక్‌లేట్ ఇచ్చి చెవుల పోగులు గుంజుకున్నట్లుగా ఉంది. ఉదయం కూడా ఒక సభ్యుడు చెప్పాడు. ఇప్పుడు కంటిన్యూయస్‌గా వసూలుచేసే వ్యవహారం ఉంటే పెనాల్టీ అంటే ఈ పైసలు బ్యాంకులో వేసుకుంటే ఈ రిబేట్ రాదా? రోశయ్యగారికి నేను చెప్పవలసిన అవసరంలేదు లెక్కలు. వాడు బ్యాంకులో వేసుకుంటే ఈ ఇచ్చే రిబేట్ రాదా? ఈ రిబేట్ ఇస్తామని రైతులను మోసం చేయడం ఏమిటి? కాబట్టి, ఈ రకంగా రైతులను ఇబ్బందిపెట్టే విధానం మంచిదికాదు. దయచేసి దీనిని ఉపసంహరించుకోండి. అసలు రైతుల పరిస్థితి ఇప్పుడు మంచిగాలేదు. మొన్ననే కేంద్రములో ఉన్న మీ పార్టీ ప్రభుత్వం పూర్తిగా నడ్డి విరగొట్టి రైతులను అసలు కోలుకోలేకుండా చేసింది. ఎరువుల మీద 40 శాతం సబ్సిడీ తీసేసి రైతులను రకరకాలుగా పీడిస్తున్నారు. ఇంక మీరు కూడా పీడించకండని తమరిద్వారా ఈ ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను.

శ్రీ యం. ఓంకార్:– అధ్యక్షా, ఫలితం పొందుతున్నవాళ్లకు మనం ఏమైనా సౌకర్యం కలుగజేస్తున్నామన్నప్పుడు వాళ్లను డబ్బు ఇవ్వమని అడగడంలో తప్పువుండదు కాని ఈ చరిత్ర అంతాచూస్తే కాస్త బాధకలుగుతుంది మొదట ఈ డ్రైనేజ్ సెస్ ప్రవేశపెట్టినప్పుడు ఎకరానికి 5 రూపాయల చొప్పున వసూలు చేస్తాము, ఐదు సంవత్సరాల వరకు ఇందులో మార్పు ఉండదన్నారు. కాని తరువాత పది రూపాయలు అంటే రెట్టింపుచేశారు. ఇప్పుడు 15 అన్నదానిని 30 రూపాయలు చేశారు, 20 ఉన్నదానిని 40 రూపాయలు చేశారు. అసలు వరల్డ్ బ్యాంక్ ఇస్తున్న డబ్బుతో చేస్తున్న పని ఏమిటి? అది దీని క్రిందకు రాదా? వాళ్లు ఇచ్చే డబ్బుతో డ్రైనేజ్ అభివృద్ధి అనేది లేదా? అది ఉంటే ఈ బిల్లు ఎందుకు తెస్తున్నట్లు? పైగా సంవత్సరానికి 4 శాతం రిబేట్ ఇస్తామంటున్నారు. సంవత్సరానికి 4 శాతం చొప్పున అయితే మీరు 4 సంవత్సరాలకు ఇచ్చేది 16 పర్సెంట్ – "rebate on the total amount payable for four fasli years aforesaid".... అంటే 4x4=16 పర్సెంట్ అవుతుంది సరే రిబేట్ ఎంత ఇస్తున్నారు, ఇస్తున్నారా లేదా అన్నది సమస్యకాదు కాని ఇంతకుముందు గౌరవ సభ్యులు చెప్పినట్లు రైతాంగంపై భారం మోపుతున్నాం. మూలిగేనక్క మీద తాటికాయ పడినట్లు వేస్తున్నాం. ఇది క్షేమకరం కాదు. వరల్డ్ బ్యాంక్ ఇచ్చే డబ్బుతోనే ఈ పనులు చేసుకొంటే మంచిది. మీరు అంతగా మొండిపట్టుదలతో ఉంటే కనీసం ఒక ఎకరం ఉన్నవారిక్కైనా మినహాయింపు ఇవ్వండి, అంతకుపైన ఉన్నవారికి వేయండి అని విజ్ఞప్తిచేస్తున్నాను.

శ్రీ కె ప్రభాకరరావు (అమలాపురం):– అధ్యక్షా, ఈ డ్రైనేజ్ సెస్ అనేది ప్రథమంగా 1968వ సంవత్సరంలో బ్రహ్మానందరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉండగా ప్రవేశపెట్టడం జరిగింది. ఈ సెస్‌వేయాలంటే రైతులు అందుకు అనుకూలంగా ఉంటారో, ప్రతికూలంగా ఉంటారో – వారి అభిప్రాయాన్ని తెలుసుకొనడానికి అనాటి ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డిగారు గోదావరి, కృష్ణా బేసిన్‌లోని ప్రజాప్రతినిధులను, ఎం.ఎల్.ఏలను, ఎం.పి.లను, సమితి ప్రెసిడెంట్లను మొదలైన వారందరినీ విజయవాడలో సమావేశపరచి వారి అభిప్రాయాలు తెలుసుకోవడం జరిగింది. మురుగు నీటి సదుపాయాలులేని ఆ కాలంలో ఇది బాలా మంచి కార్యక్రమమని అభిప్రాయపడడం జరిగింది. మురుగునీటి సదుపాయాలు లేనందున రైతు చేతికి రావలసిన పంటలో కనీసం 20 శాతం పంట నాశనం కావడం జరుగుతుండేదన్న విషయాలను వారంతా ఒప్పుకొన్న తరువాత ఈ భారమంతా కేవలం ప్రభుత్వంపైన మోపితే జరిగే పనికాదు, ప్రజలు కూడా ఎంతోకొంత భాగస్వామ్యాన్ని ఇందులో పంచుకోవాలనే అభిప్రాయానికి ఏకగ్రీవంగా వ్యక్తంచేసిన తరువాతే, ఇక్కడ సెలక్ట్ కమిటీని కూడా వేసి కృష్ణా, గోదావరి డ్రైనేజ్ సెస్ యాక్టును తయారుచేయడం జరిగింది. అనాడు మొట్టమొదటి సారిగా తూర్పుగోదావరి జిల్లాలో ఎకరానికి 10 రూపాయలు చొప్పున, పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాలో 25 రూపాయల చొప్పున – క్వాంటమ్ ఆఫ్ వర్క్‌నుబట్టి రేట్ డిస్కైడ్ చేయడం జరిగింది. అనాడు రైతుల దగ్గర నుంచి వచ్చిన డబ్బు ఎక్స్‌పెండిచర్‌లో కొంత భాగం మాత్రమే, మిగతా డబ్బంతా స్టేట్ గవర్నమెంట్ రీఇంబర్స్ చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది. అనాటి నుంచి ఈనాటివరకు డ్రైనేజ్ సెస్ మధ్యలో రెండుసార్లు పెంచడం జరిగింది. అలాచేసినా కూడా ఇప్పటిరవకూ అనుకొన్న రిలీఫ్‌ను పొందకపోవడంవల్ల 1990లో అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డిగారి నాయకత్వంలో వరల్డ్ బ్యాంక్ వారిని సెకోన్ రిలీఫ్ కార్యక్రమాల కొరకు అప్రోచ్ అయినప్పుడు ఈ సమస్యలను తీర్చడానికి వారు ఆర్థిక సహకారం

చేయడం, ఈ కార్యక్రమం మొదలుకావడం జరిగింది నిజంగా అక్కడ కార్యక్రమాలను శాసన సభ్యులువెళ్లి చూస్తే ఇది కలా, నిజమా అనిపిస్తుంది అంత వండర్‌ఫుల్‌గా పనులు జరుగుతున్నా యంటే ప్రతిరైతూ మనసారా అనందిస్తున్నారు, మళ్లీ మన జనరేషన్‌లో ఇలాంటి కార్యక్రమాలను చేయలేమేమో అని ప్రతి రైతూ అనుకొంటున్నారు, ఆ కార్యక్రమాలను చూసి అనందిస్తున్నారు. అలాంటి వండర్‌ఫుల్ వర్క్‌కు ఎస్టిమేట్‌వేస్తే 458 కోట్లు అవుతుంది, మనం సెస్ రూపేణా కలక్ట్ చేసేది అందులో ఒక భాగం మాత్రమే, మీగతా ఎమౌంట్ స్టేట్ గవర్నమెంట్ భరిస్తుంది. నా అభిప్రాయం ఏమిటంటే ఈనాడు మెయిన్ డ్రెయిన్స్‌లో పడే మీడియం డ్రెయిన్స్, మైనర్ డ్రెయిన్స్, ప్రైవేట్ డ్రైన్స్ అని ఇలా అనేక రకాల డ్రైన్స్ ఉన్నాయి, కాని వరల్డ్ బ్యాంకు అసిస్టెన్స్‌కు ఎలాత్మమే ఇస్తుంది మీడియం డ్రైన్స్‌కు కూడా ఇవ్వడానికి ఒప్పుకొన్నారు. కాని మీగతా మైనర్ డ్రైన్స్, ప్రైవేట్ డ్రైన్స్ మొదల్నైనవాటికి స్టేట్ గవర్నమెంట్ మొత్తం ఖర్చును భరించవలసిన పరిస్థితి ఉంది. అందుల్ని రైతుల్నైనవారు ఎవరుకూడా ఈ కార్యక్రమానికి వ్యతిరేకం కాదు ఆ పనులను చూడనివారు రైతులపై భారం పడుతుంది, రైతులకు అన్యాయం జరుగుతుంది అని అంటున్నారు, కానీ ఒకసారి వాటిని చూడాలని వారిని కోరుతున్నాను రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ పనులను లెజిస్లేచర్స్‌కు చూపిస్తే బాగుంటుంది, ఎందుకంటే సీయింగ్ ఈజ్ బిలీవింగ్. నేను స్వానుభవంతో చెపుతున్నాను, 1968లో సెలక్ట్ కమిటీ వేసినప్పటినుంచి కూడా నాకు ఈ కార్యక్రమాలగురించి నాకు తెలుసు, నాకు సంబంధం ఉంది. ఈ పనులవల్ల ఈల్డింగ్ 20 పర్సెంట్ పెరుగుతుంది, రైతుకు చాలా మంచి జరుగుతుంది. ఈవేళ మనం ఎకరాకు 30 రూ.ల సెస్ వేస్తున్నాం, 30 రూపాయలు అంటే – ఇన్‌టర్స్ట్ ఆఫ్ వేడీ గనక తీసుకొంటే నా ఉద్దేశంలో కేవలం 12 కిలోల ధాన్యం, మహా అయితే 15 కిలోల ధాన్యం పిలువకూడా చేయదు రైతు పొలంలో కోత కోసినప్పుడు రాలిపోయేటంత ధాన్యమంత పిలువ కూడా వుండదు. నేను రైతు శ్రేయోభిలాషిగా నిర్మాణాత్మకమైన సలహాలు ఇస్తున్నాను తప్ప మరొకటికాదు ఈవేళ వరల్డ్ బ్యాంక్ అసిస్టెన్స్‌తో చేపట్టిన కార్యక్రమాలు ఎంతో గొప్ప కార్యక్రమాలు. ఈ డ్రైన్స్ కొన్ని కృష్ణా, గోదావరి నదులలో పడుతున్నాయి, కొన్ని సముద్రంలో పడుతున్నాయి. సముద్రంలో పడే మగదగ్గర మేటవేసి పూడుకపోయే ప్రమాదం ఉంది, అట్లా జరుగుతోంది. అట్లాగే కృష్ణా, గోదావరి నదుల దగ్గర డ్రైన్స్‌పడి కంప్లీట్‌గా సిల్ట్‌అయి కొన్ని చోట్ల విపరీతంగా సిల్ట్ పేరుకుపోయింది స్టేట్ గవర్నమెంట్ ఫైనాన్షియల్ స్ట్రింజెన్సీవల్ల అక్కడ క్లియర్ చేయలేకపోయాం. ఈవేళ వరల్డ్ బ్యాంక్ అసిస్టెన్స్ మూలంగా డ్రెడ్జింగ్ అపరేషన్స్ చేయవలసివచ్చింది. ఈవేళ 6, 7 కోట్ల ఖర్చుపెట్టి సీగోయింగ్ లోడ్‌ఫ్ డ్రెడ్జెస్‌ను కొనవలసిన అవసరం ఉంది, అక్కడ మౌత్స్‌ను బ్యూటీ చేయవలసిన అవసరం ఉంది. వీటన్నింటికీ కోట్లాది రూపాయలు ఖర్చవుతుంది. ఈనాడు లేటెస్ట్ టెక్నాలజీని ఉపయోగించవలసిన అవసరం ఉంది. ఈనాడు సెటిలైట్‌ద్వారా వస్తున్న పిక్చర్స్, డాటా ప్రకారంచూస్తే కొన్ని చోట్ల స్యాయిట్‌కట్స్ వున్నాయి. వీటన్నింటినీ ప్రతి సంవత్సరం కూడా for annual maintenance with the dredges of the river mouths and the sea mouth... మనం కంపల్సరీగా చేయవలసిందే. It is going to be a permanent phenomenon. ఏదో ఒకసారిచేసి ఊరుకొనేది కాదు. వీటి పర్మినెంట్ మెయింటెనెన్స్‌కొరకు ఒక పింగ్ వుండాలంటే రిసోర్సెస్ మొబిలైజేషన్ ఎంతోకొంత వుండాలన్న వుద్దేశంతో, బెనిఫిషరీస్‌ను ఇందులో ఇన్‌వాల్వ్‌చేయాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టింది, ఎట్టి పరిస్థితులలోకూడా ఇది చాలా అవసరం. హ్యూమన్ స్కెలజీ ఎలాంటిదంటే ఒక పది పైసలు మీరు

భర్తుపెట్టండి అంటే ఏ మానవుడ్నైనా బాధపడులాడు, అలాగాకుండా మీరు ఏమీ భర్తుపెట్టనక్కర లేదు, అంతా మేమే చేసిపెడతామంటే సంతోషిస్తాడు అందువల్ల ప్రజా ప్రతినిధులమ్మైన మనం వారిని ఎడ్యుకేట్ చేయాలి మనమూ అడ్మినిస్ట్రేషన్‌లో ఒక భాగమేనన్న అభిప్రాయం వారిలో కల్పించి, వారు ఎంతో కొంత త్యాగంచేసేందుకు ప్రజా ప్రతినిధులు ప్రోత్సహించాలి తప్ప స్వూన్ ఫీడింగ్ చేయాలంటే ప్రభుత్వానికి రిసోర్సెస్ ఎక్కడి నుంచి వస్తాయన్నది కూడా మనం ఆలోచించాలి, వారు డెవలప్‌మెంట్ యాక్టివిటీస్‌లో పాలుపంచుకొనేట్టు మనం ప్రోత్సహించాలి ఈ డ్రయినేజీ వర్క్స్ ప్రపంచబ్యాంకు నిపుణులు చూసిన తరువాత, వారు ఇచ్చిన సలహా ఏమంటే ఇచ్చిన మొత్తం సక్రమంగా భర్తుచేస్తే కృష్ణా, గోదావరి ఇరిగేషన్ కెనాల్స్ మోడ్రన్నైజేషన్ స్కీములకు కావలసిన ఆర్థిక సహాయం ప్రొవైడ్ చేస్తామన్నారు ఇంతవరకూ భర్తుచేసిన డబ్బు ప్రొపర్‌గా యుటిలైజ్ అయిందని ఎప్రిషియేట్ చేశారు. గతంలో కూడా చెన్నారెడ్డిగారు వరల్డ్ బ్యాంక్‌ను ఎప్రోచ్ అయినప్పుడు రూ. 760 కోట్లు మాత్రమే ఇస్తామంటే Don't put a full stop and you make it a comma and after seeing the progress, you may consider. అంటే వారు ఓ.కె అన్నారు ఫస్ట్ ఇయర్ ప్రోగ్రెస్ మూసిన తరువాత వారు దాని పట్ల ఎప్రిషియేట్ చేశారు. భవిష్యత్తులో కూడా ఈ పనులు సక్రమంగా చెయ్యాలి. కృష్ణా, గోదావరి కెనాల్స్ అన్నీ కూడా చాలావరకూ సిల్ట్ అయినాయి అవన్నీ మోడ్రన్నైజ్ చేయాలంటే రూ. 700 లేదా రూ. 800 కోట్లు అవసరం ఉంటుంది ప్రపంచ బ్యాంకు ఇచ్చే అవకాశం ఉంది. కాబట్టి దీనిని సద్వినియోగం చేసుకోవాలి దీనికిగాను ఈ డిమాండును ప్రతిపక్షాలు కూడా అభ్యంతరం పెట్టకుండా, ఏకగ్రీవంగా ఆమోదిస్తే బాగుంటుందని, బాధ్యతగల పౌరుడిగా, సదుద్దేశంతో మనవిచేస్తున్నాను.

శ్రీ డి. శివరామరాజు:– అధ్యక్షా, ఈ పన్నులు వెయ్యకపోతే అసలు ఈ సభలేదు. జీత భత్యాలులేవు. డెలప్‌మెంట్‌లేదు. అదీ మాత్రం వాస్తవం– ఈ పన్నుల మీదనే బ్రతుకుతున్నాము. ప్రభుత్వాన్ని నడుపుతున్నాము. కానీ వేసే పన్నులు ఎవరి మీద అనేది ఎప్పుడు, ఎట్లా వేయాలి అనేది ఆలోచించవలసిన విషయం. ఇది ప్రధానం ముఖ్యంగా తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలు ధాన్యాగారాలు కావడానికి, గోదావరి పేరు చెబితే కాటన్‌దొర గుర్తుకు వస్తారు పూర్వజన్మసుకృతం చేసుకున్నవారు ఎవరో ఉండబట్టి, ఆయన ఇక్కడకు వచ్చి, ఈ డ్రయినేజీ సిస్టం, కెనాల్స్ సిస్టం చక్కగా తీర్చిదిద్దారు, మా జిల్లాల నుంచి ఈ దేశానికి కొంత అన్నంపెట్టే అన్నదాతగా, ధాన్యాగారంగా పేరు తెవడానికి కారకుడయిన ఆ మహానుభావుడికి ఈ సభ ద్వారా ఈనాడు నివాళులు అర్పిస్తున్నాను ఈ డ్రయినేజీ బోర్డు ద్వారా వసూలుచేసే డబ్బు డెవలప్‌మెంట్ కోసంలేదు. ఇదిపరరో రెవెన్యూ సెస్, నీటితీరువా తప్ప ఈ బోర్డులేదు. ప్రభాకరరావుగారు చెప్పారు. 1968లో ఈ బోర్డు ఏర్పడింది. ఇది చాలా ఆలోచించి వ్యవహారం చేసిపెట్టారు. దీని ఛైర్మన్ పదవికి ఆనాడు అపొజిషన్‌లో ఉన్న సుందరయ్యగారిని వేశారు. మంచి ఉద్దేశ్యంతో వేశారు రూ. 10 చొప్పున వసూలు చేశారు. అంతవరకూ బాగానే ఉంది. సుందరయ్యగారు కూడా ఆ పని చెయ్యలేకపోయారు. రైతులకు అనుకున్నట్లుగా చేయలేకపోతున్నాము. అదో మాదిరిగా ఉంది అని విరమించుకున్నారు. ఒక స్వేస్‌లో రూ. 32 కోట్లు ఈ డ్రయినేజీ సెస్ ద్వారా వసూలుచేస్తే దానిలో రూ. 18 కోట్లు సిబ్బంది జీతాల గురించి పోతోంది. ఇంక మిగిలేదేముంది? రూ. 14 కోట్లు ఉంటుంది. దీనిలో 'అమ్యామ్యాలు' ఎంత? ఒక విషయంలో రోశయ్యగారిని అభినందించాలి. నిన్న ఆయన తీసుకున్న నిర్ణయం చాలా హుందాతనంగా ఉంది. కళ్లు మేము తెరిపించినా, యాక్షన్ మాత్రం వారిది.

తూర్పు గోదావరి జిల్లాలో ప్రపంచ బ్యాంకు లోన్ క్రింద ఎంతో డబ్బు మేసేసారు; అన్నది అర్థం అయి వెంటనే, మేము సీట్లలో నుంచి లేవకుండానే, అయిదుగురు అధికారులను సస్పెండ్ చేస్తూ ఇచ్చిన ఆదేశం చరిత్రలోనే మచ్చు తునగ అనుకుంటున్నాను· రూ· 47౫ కోట్లతో మాస్టర్ ప్లాన్ డ్రైయిన్స్‌కి గాను తయారు చేశారు· 20 సంవత్సరాల క్రితం ఓబులరెడ్డిగారు మీడియం ఇరిగేషన్ మంత్రిగా ఉన్నప్పుడు ఇది చర్చకు వస్తే, కెనాల్ నేవిగేషన్ కోసం అప్పుడే కేంద్ర ప్రభుత్వంతో కన్‌సల్ట్‌చేసి మాస్టర్ ప్లాన్ పంపారు· దాని సంగతి ఏమయిందో తెలీదు· ఆ ప్రభుత్వమునయినా, ఈ ప్రభుత్వమయినా నిర్లక్ష్యం చేసింది· అసంగతే మరచిపోయింది· వసూలు చేసిన దానిలో రూ·3·50 కోట్లలో రూ· 2·50 కోట్లు తీసేసారు· మేము ప్రాజెక్టు కట్టమని అడగలేదు· కాటన్ దొర ప్లాన్ చేసిన కాలువలలో మట్టి తీసివేస్తే చాలు····

శ్రీ కె· ప్రభాకరరావు:– నిన్న జరిగింది డ్రైయిన్స్ గురించి కాదు· మైనర్ ఇరిగేషన్ ట్యాంకుల గురించి·

శ్రీ డి· శివరామరాజు:– తినడానికి ఎక్కడయితేనేం?

శ్రీ కె· రోశయ్య:– అధ్యక్షా, ఒక్క విషయం· శివరామరాజుగారి గొంతు చాలా పోయింది· ఏదయినా ఉంటే నా వద్దకు వచ్చి, కూర్చుని చెబితే వినీ, ఏదయినా ఆలోచించవచ్చు· మరీ అరుస్తూ, గొంతు చెడగొట్టుకోవడం మంచిది కాదు· తక్కువగా మాట్లాడితే బాగుంటుంది·

శ్రీ డి· శివరామరాజు:– నేను ఇక్కడ ఉండడం ఆయనకు ఇష్టం లేనట్లుంది· వరల్డ్ బ్యాంక్ లోన్ గురించి పెద్దలు చెప్పారు· దీనిలో రూ· 27 కోట్లు మేజర్ డ్రైయిన్స్ మీద ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు· పశ్చిమ గోదావరి జిల్లాలో ఒక బేసిన్‌లో ఇది ఖర్చు చేస్తున్నారు· రూ· 4 కోట్లు మైనర్ ఇరిగేషన్‌కు ఖర్చు చేస్తున్నారు· ఈ తినివేత కార్యక్రమాన్ని ఆపేస్తే, రైతులను పీడించనక్కరలేదు· వేరియేషన్ ఉంది· సెస్‌ని రూ· 15ని రూ· 20 చేశారు· కామన్‌గా రూ· 20ని రూ· 40 చేశారు· రెండూ కాకుండా గోదావరి వెస్ట్రన్ డెల్టా, కృష్ణా ఈస్ట్రన్ డెల్టా, కృష్ణా సెంట్రల్ డెల్టాకు రూ· 25 చేశారు· ఇవి అప్పుడు ఆ లెక్కల ప్రకారం ఉంది· తరువాత స్కేర్‌సిటీ, వరదలు వస్తాయని టుంబ్రో వెంచర్స్ వస్తుందనీ అనుకోలేదు· ఎన్నో దెబ్బల మీద దెబ్బలు· ఎరువుల ధరలు కూడా పెంచారు· పంటలు నష్టపోతున్నాయి· సతమతం అవుతున్నారు· ఈ సందర్భంగా వెస్ట్రన్ డెల్టా కృష్ణాకు గుడ్డి దర్శారుగా రూ· 25ని రూ· 50 చేసేటట్లుగా ఉంది· దీనిని రీకన్సిడర్ చెయ్యాలి· నాలుగు సంవత్సరాలది ఒకేసారి కట్టేస్తే 16 శాతం రిబేటు పెట్టారు· ఇదంతా జిమ్మిక్స్·

మిషన్ డిప్యూటీ స్పీకర్:– మీ జిల్లా వరకే తగ్గించమంటారా?

శ్రీ డి· శివరామరాజు:– కాదండీ· నేను చెప్పేది సవరించాలి అని అంటున్నాను· గోదావరీ, కృష్ణా డెల్టాలకు తగ్గించమని కాదు· ఆలోచించండి· నిన్న మంత్రిగారు మంచి పేరు తెచ్చుకున్నారు· పోర్ట్‌ఫోలియో పర్మనెంట్ కాకపోయినా యాక్షన్ బాగుంది· దీంతో మళ్లీ పోగొట్టుకోరాదు· న్యాయం ఆలోచించండి· ఇంజనీర్లు, ప్రజాప్రతినిధులు తినివేత కార్యక్రమం ఆపేస్తే ఈ పన్ను అవసరం లేదు· డ్రయినేజి బోర్డు అవసరం లేదు· క్రమంగా పనిచేస్తే కాదనం· రూ· 32 కోట్లలో రూ· 18 కోట్లు జీతాలకు పోతోంది ఇంకా తినేస్తే ఏముంటుంది?

శ్రీ కె. ప్రభాకరరావు.– డ్రయినేజీ బోర్డులో అఫిషియల్స్, నాన్ అఫిషియల్స్ కూడ ఉంటారు నాన్ అఫిషియల్స్ లేకపోతే ఎట్లా? అంతా ఉద్యోగస్థులే ఉండాలా అట్లా ఉంటే, వారు చెప్పిన అనర్థాలే వస్తాయి.

శ్రీ డి శివరామరాజు.– ఒక్క డ్రయిన్స్‌కేనా ఇది? ఇరిగేషన్ కెనాల్స్‌కు కూడా పెట్టవచ్చు కదా? డ్రయిన్స్‌కు పెడితే పెద్ద గొప్పగా చేస్తున్నారా? మొత్తం ఇరిగేషన్ శాఖనంతా ఈ పరిధిలోకి తెండి. అప్పుడు ఏమయినా రైతులకు చెయ్యగలుగుతాము. మంత్రిగారికి సూచన చేస్తున్నాను. కనీసం సన్నకారు, చిన్నకారు రైతుల గురించి ఆలోచించాలి. అసలు చిన్నకారు, సన్నకారు అనే పదం ఎందుకు వచ్చింది? వారిని నిర్లక్ష్యం చేస్తున్నారు. ఇది సమంజసం కాదు. న్యాయం ఆలోచించి, కనీసం వారికయినా తీసేయండి లేకపోతే జలగల్లాగా వారిని పీడించడం తప్ప ఏమీ ఉండదు. ఇప్పుడు చేసింది కాదు. ఆర్డినెన్సు ఇచ్చిందే ఇప్పుడు పెట్టామంటున్నారు. మేము ఇచ్చామా ఆర్డినెన్సు? మేము అప్పుడు ఒప్పుకున్నామా? దొడ్డిదోవలో తెచ్చుకున్నారు. న్యాయ సమ్మతం కాదు. కనీసం సన్నకారు, చిన్నకారు రైతులకు అయినా తొలగించి, మా చేత ఓ కె చేయించుకుని, ఈ బిల్లును పాస్ చేయాలి.

శ్రీ సి వి శేషారెడ్డి.– అధ్యక్షా, కృష్ణా, గోదావరి మరియు పెన్నా డెల్టా డ్రయినేజీ సెస్, 1991 సవరణ బిల్లును బలపరుస్తూ, నేను కొన్ని సూచనలు చేస్తున్నాను. ప్రభాకరరావుగారు సవివరంగా చెప్పారు. గోదావరి, కృష్ణా డెల్టాలలో జరిగిన అభివృద్ధి గురించి చెప్పారు. 15 కిలోల ధాన్యంకు వచ్చే డబ్బుతో ఈ సెస్ చెల్లించవచ్చని ప్రభాకరరావుగారు చెప్పారు శివరామరాజుగారు మాత్రం ధాన్యాగారం అయిన గోదావరి డెల్టాలో, చేపల ఉత్పత్తి రికార్డు స్థాయిలో చేస్తున్నారు కనుక రెండు కిలోల చేపల ధరతో సెస్ కట్టవచ్చు అని మనవి చేస్తున్నాను.

శ్రీ డి. శివరామరాజు – దీనిమీద అశపోయి కోల్డ ఫారాలు, చేపల పెంపకం వంటివి పెట్టుకోవాల్సి వచ్చింది. రాష్ట్రంలో ఈ దౌర్భాగ్య స్థితికి రైతును తేవడం వల్ల చేపల పెంపకం వంటివి చేసుకోవలసి వచ్చింది. బాగా పంటలు పండితే ఇవెందుకు?

శ్రీ సి.వి. శేషారెడ్డి:– అక్కడ అధికారులు అధునికంగా పని చేస్తున్నారు కనుక కృష్ణా, గోదావరి డెల్టాలలో సెస్ వేయడం న్యాయం కాదని మనవిచేస్తున్నాను. పెన్నా నదికి సంబంధించి సంగం, పెన్నా నెల్లూరు డెల్టాలకు కూడా అదే స్థాయిలో సెస్ విధించడం అన్యాయం. తారతమ్యం లేకుండా, అక్కడున్న పరిస్థితులను తెలుసుకోకుండా, డ్రయినేజీ కాలువలున్నాయా లేదా, డ్రయినేజీ బోర్డు ఉందా లేదా అన్నది తెలుసుకోకుండా వేయడం ఎంత వరకూ సమంజసం? ఒకసారి మంత్రిగారు ఆలోచించాలని మనవిచేస్తున్నాను 1985వ సంవత్సరంలో అనాటి తెలుగుదేశం ప్రభుత్వం పెన్నా డెల్టా, సంగం డెల్టాలకు రూ 25 సెస్ విధించడం జరిగింది. కానీ సుమారు రూ. 15, 20 లక్షల డబ్బు వసూలయిన తరువాత ప్రతిపక్ష నాయకులొకరు కోర్టుకు వెళ్ళి, స్టే తెస్తే, అనాటి తెలుగుదేశం ప్రభుత్వం నెల్లూరులో ఏ విధమైన డ్రయినేజీ కార్యక్రమాలను చెయ్యడానికి వీలులేదని పెట్టారు. అప్పటి నుంచీ ఇప్పటి వరకూ నెల్లూరు జిల్లాలో మొత్తం 5 సంవత్సరాలకూ సంవత్సరానికి రూ. 1 కోటి, 87 లక్షల 65 వేల, 192 వసూలయితే 5 సంవత్సరాలకూ కలిపి రూ. 9 కోట్ల, 38 లక్షల, 25 వేల, 900 అయితే ఒక్క రూపాయి కూడా నెల్లూరు జిల్లాలో డ్రయినేజీకి గాను ఖర్చు చెయ్యలేదు. అంతేకాక ఈ ప్రభుత్వం పాత బాకీలతో సహ

లెక్కవేసి రైతులపై మోయలేని భారాన్ని విధించడం ఎంత అన్యాయం? ఒడే ఎకరాగు పండే నెల్లూరు డెల్టా, సంగం డెల్టాలకు, రూ. 40 పన్ను విధించడం ఏ విధంగా న్యాయమా అలోచించాలి. డ్రయినేజి సంబంధించి నెల్లూరు జిల్లాలో ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు జరగకుండా వెయ్యడం న్యాయమా అన్నది ఆలోచించాలి. మీటింగులు ప్రభాకరరావుగారు చెప్పారు. వారు చెబుతుంటే చాలా ఆనందంగా ఉంది. గోదావరి జిల్లాలలో డ్రయినేజి మాడర్నైజేషనీ, సుభాలను అనుభవిస్తుంటే వారికి రూ. 50 వేసి, ఎటువంటి సుభాలూ లేకుండా, నిత్య దరిద్రంతో, డ్రయినేజి మునకతో సర్వ అవస్థలూ పడుతున్న నెల్లూరు రైతులకు రూ. 40 అని రేటు నిర్ణయించడం న్యాయం కాదు, ధర్మం కాదు. మంత్రిగారు ఒకసారి నెల్లూరు జిల్లాకు వచ్చి, కాలువలు పరిశీలిస్తే తెలుస్తుంది. రైతులకి ఏమీ లేకున్నా, ఒకేసారి సెస్ వెల్లిస్తే, 16 శాతం రిబేటు ఇస్తామని రోశయ్యగారు చెప్పారు ఇందుకు వారిని అభినందిస్తూ, బిల్లును బలపరుస్తూ, నాకీ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలతో సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. రామచంద్రరాజు (ఉండి):– అధ్యక్షా, ప్రభుత్వపరంగా ఈ డ్రయినేజీ సెస్ విధించే టప్పుడు రైతుల దగ్గర నుంచి ఎంత డబ్బు వసూలు చేస్తే, అంత మొత్తం ప్రభుత్వం మేచింగ్ గ్రాంటుగా ఇస్తుంది. కనుక మురుగు కాలువలను మరమ్మత్తుచేసే అవకాశం ఉంటుందని డ్రయినేజీ బోర్డును ఏర్పాటు చేశాము. అయితే ప్రభుత్వం ఇంతవరకూ కూడా రైతుల దగ్గర నుంచి వసూలుచేసిన దానికి, ఏ సంవత్సరంలో కూడా మేచింగ్ గ్రాంటు ఇవ్వని పరిస్థితి లేదు. ప్రభాకరరావుగారు చెప్పారు. రైతుల ఉత్పత్తులు పెరగడానికి తోడ్పడుతుందనీ, రైతులకు నష్టం కాదనీ, 10, 12 కేజీల ధాన్యం ధరతో సెస్ చెల్లిస్తే సరిపోతుందనీ అన్నారు. తూర్పు గోదావరి జిల్లాలో కానీ పశ్చిమ గోదావరి జిల్లాలో కానీ డ్రయినేజీ బోర్డు శాంక్షన్ చేసిన మురుగు కాలువలన్నీ పూర్తిగా కాంట్రాక్టర్లకు, అధికారులకూ బిల్స్ చేసుకోడానికి పనికివస్తున్నాయి. కానీ ఏ సంవత్సరంలో కూడా రైతులకు తృప్తికరంగాలేదు. ఏ ప్రభుత్వం ఉన్నా ఇట్లాగే ఉంది. 1990లో అదనంగా రూ. 1 కోటి గ్రాంటు ఇచ్చి, మురుగు కాలువలు త్రవ్వాలంటే, పని చెయ్యకుండా, బిల్లులు పెట్టుకున్నారు. రైతులకు ప్రభుత్వం మీద నమ్మకంలేదు. డ్రయినేజీ సెస్ పెంచితే, వచ్చే డబ్బు కేవలం కాంట్రాక్టర్లకు, అధికారులకు పనికి వస్తుందే తప్ప, మురుగు కాలువలు బాగు చెయ్యడానికి కాదనేది రైతులలో ఉన్న యాదార్థ భావన. శేషారెడ్డిగారు చెప్పారు. వారి ప్రాంతంలో పనులు జరగకున్నా, వసూలు చేస్తున్నారని. పన్ను వసూలు చేసేటప్పుడు చిన్నకారు, సన్నకారు రైతుల నుంచి దౌర్జన్యంగా వసూలు చేస్తున్నారు. డెల్టాలలో పెద్ద రైతులు ఎంత బాకీ ఉన్నారో అన్నది రెవెన్యూశాఖ వారు ఒకసారి సర్వేచేస్తే బాగుంటుంది. ఎంత బాకీ ఉంది, ఎంత వసూలు చెయ్యాలని పరిశీలించే పరిస్థితి లేదు. ఈ డ్రయినేజీ సెస్‌మీద ఎంత బకాయి ఉంది, ఎంత వసూలు చేయాలన్నటువంటి పరిస్థితి లేకుండా ఇవ్వాళ మళ్ళీ దానిని రూ. 25లు చేసి మళ్ళీ రూ. 50లు చేసామని ఒకేసారి పెట్టేసారంటే అధికారులను పెంచడానికి, డైరెక్టర్లను పెంచడానికే గానీ రైతులకు ఉపయోగపడే పరిస్థితి కాదు. పెద్దలు ప్రభాకరరావుగారు చెప్పినట్లు నిజంగా ప్రభుత్వం కనుక చిత్తశుద్ధితో దానిని అమలుపరచినట్లయితే రైతులందరూ ఆనందించే వారు. రూ. 50లు కాదు రూ. 100లు పెంచినా రైతులు ఆనందించే పరిస్థితి. అందుచేత దానిని మీరు చేసేటప్పుడు రైతులకు నమ్మకం కలగాలి. వెన్నారెడ్డిగారు డ్రయినేజీ పనులు ప్రపంచ బ్యాంకు నిధులతో ప్రారంభించారు. తవ్వారు. పశ్చిమ గోదావరి జిల్లాలో ప్రపంచ బ్యాంకు ద్వారా జరిగే పనుల మీద ఇంతవరకూ ఎవరూ అసంతృప్తి తెలియజేయలేదు. బాగా తవ్వారు. రైతులందరూ

సంతోషించారు. అయితే అదేరకంగా రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన పనులు కూడా అంత నిజాయితీతో జరగాలని నేను తమరి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను అందుచేత మొత్తం మీరు ఉన్న డ్రైనేజీ సెస్‌మీద మ్యాచింగ్ గ్రాంట్ ఇచ్చి నమ్మకం కలుగజేయండి మీరు ఒక సంవత్సరం గ్రాంటు ఇచ్చి తప్పించండి. మురుగు కాలువలకు మేము చేసాము, అయితే చేసింది సరిపోలేదని అవసరం అయితే రూ. 25లు పెంచుతాము అనండి పెంచుతామంటే రైతులు అంగీకరిస్తారు. 1968 నాటికి బోర్డు ఏర్పాటు చేసిన దానికి ఇప్పటికీ కూడా రైతులు పండించిన ఒక ధాన్యం బస్తాకు, ధాన్యానికి కానీ, బియ్యం బస్తాకు కానీ చాలా టాక్సులు ఒక బస్తామీద డైరెక్టుగా, ఇన్‌డైరెక్టుగా ప్రభుత్వానికి రూ. 70లు టాక్సవుతున్నది. ఒక ధాన్యం బస్తా పండిస్తే రూ. 70లు ప్రభుత్వానికి వస్తున్నది. మీరు అన్నిటి మీద పన్నులే వేస్తున్నారు. బ్యాన్ ఆయిల్, తవుడు, ఊక అన్నిటి మీద ఇంకా ఈనాడు పన్నులు రైతు ద్వారా ప్రభుత్వానికి వస్తున్నవి. ఇంకా రైతులకు పన్నులు పెంచే పరిస్థితి చేయడం అంత మంచి పనికాదు. ముఖ్యంగా పశ్చిమ గోదావరి జిల్లాలో బ్యారేజ్ కట్టినప్పుడు రైతుల మీద ప్రభుత్వం పన్నులు వేసింది. మురుగు కాలువ తవ్వితే మరలా రైతుల మీద పన్ను వేస్తున్నారు. ప్రతి దాని మీద ఏ అభివృద్ధి చేసినా కూడా మా మీద పన్నువేయడం జరుగుతోంది. ప్రభుత్వపరంగా స్వచ్ఛంగా రైతులందరికీ అందించే ఈ కార్యక్రమాన్ని నిజాయితీగా చేసినట్లయితే రైతుకు పెద్దభారం కాదు. చిన్న రైతుల దగ్గర వసూలు చేస్తున్నారు. పెద్ద రైతుల దగ్గర వసూలు చేయండి. మీరు రైతులకు నమ్మకం కలుగజేయండి. నమ్మకం కలిగితే అవసరం అయితే అది చాలలేదు కాబట్టి పన్నువేస్తామని చెప్పండి. దీనిని రైతుల మీద అదనపుభారం మోపడం అవుతుంది కాబట్టి పునరాలోచించి దీనిని ఆపుచేసి ఉపసంహరించుకోమని కోరుతున్నాను మీరు ఒక సంవత్సరం మ్యాచింగ్ గ్రాంట్ ఇచ్చి చేస్తే రైతులు సంతోషిస్తారు ఆ తరువాత రైతుల మీద ఎంత వేసినా అంగీకరిస్తారు కాబట్టి డ్రైనేజీ సెస్ రూ. 25 లకే ఉంచి దీనిని ఉపసంహరించుకోవాలని మంత్రిగారిని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ వి. రామయ్య:- అధ్యక్షా, ఇందాక పెద్దలు ప్రభాకరరావుగారు చాలా విషయాలు చెప్పారు చాలా కన్విన్సింగ్ మెథడ్‌లో చెప్పారు. కానీ వాస్తవానికి కొంచెం దూరం జరిగేది ఏదో జరుగుతుంది. 1985లో బిల్లు ఇక్కడకు వచ్చినప్పుడు మీరూ, వారూ, మేమందరమూ కలసి దానిని వ్యతిరేకించి బయటకు వెళ్ళాము. ఈ ఆలోచనలు ఆనాడు లేకుండా పోయాయా? రైతుల ఇప్పటికే నడుం విరిగి ఉన్నారు. మీరు వేయాలంటే వారి మీదే ఎప్పుడూ వేయాలా? రామచంద్రారాజుగారు చెప్పినట్లు బెటర్‌మెంట్ చూపించి ఇంత ఖర్చుపెట్టామనీ, మీరు ఇంత లాభం పొందుతున్నారనీ, ఇంత లాభం పొందుతున్నారు కనుక ప్రభుత్వం పెట్టిన ఖర్చులో కొంత భాగం అయినా ఇవ్వకపోతే ఎట్లా అని అడిగి తీసుకోవడం న్యాయం తప్ప ప్రతి ఒక్కరూ ఎవరు పెట్టినా రైతే కనపడుతున్నాడు. రైతు నడ్డి విరగ కొడదామని మాస్తున్నారు తప్ప ఇంకొకటేమయినా కనపడుతున్నదా? నిన్నగాక మొన్న తుఫాను వచ్చింది. సమస్తం కోల్పయి నష్టం విపరీతంగా జరిగింది. నడ్డి విపరీతంగా విరిగితే మళ్ళీ ఇప్పుడు వాళ్ళే కనపడ్డారు. తుఫాను బాధితులైన రైతాంగానికి మనం చేసింది ఏమిటి? అన్నది కూడా ఆలోచించండి. అధ్యక్షా, తమకూ తెలుసు. ఏటివాతల వారు, ఏటవతల నేనూ ఇద్దరికీ ఏమీ తెలియకుండా లేదు వరల్డ్ బ్యాంక్ నిధులు ఇచ్చారు. తెచ్చారు. ఏమి పనులు జరిగాయి? ఒక మాటయినా మురుగునీటి పారుదల మెరుగుదలకు వేస్తున్నామా? ఇంత మొత్తం కావాలి అందులో భాగంగా ఇది తేస్తున్నామని చెబుతున్నారు. ఆ మెరుగుదలకు ఈ పద్ధతిలో వేస్తున్నాము ఇదిగో ఇంత జరిగింది అని ఒక మాట చెప్పారా? చెప్పడానికి సాహసంలేదు. అందులో

జరిగిన అవకతవకలు మనకు తెలుసు· దాదాపు 40 శాతం కూడా కొన్నిచోట్ల జరగలేదు· కొన్నిచోట్ల 20 శాతం కూడా జరగలేదు డబ్బులు అట్లాగే ఉన్నాయి· కనీసం తూటుకాడ, గుర్రపుడెక్క కూడా తీసే దిక్కులేదు· మీరేమో అది చేస్తాము, ఇది చేస్తామని మెరుగుదల కావాలి అంటే కనసీం ఈ పని కూడా చేయలేరా? మీ దగ్గర ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏముంది? డ్రైనేజీ మెరుగుదలచేసే సిస్టంలో మీ దగ్గర ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏమి ఉంది? అసలు ఇంజనీర్లు సరిపోయినంత మంది ఉన్నారా? సిబ్బంది ఉన్నారా? ఇంజనీర్లులేరు· సిబ్బందిలేరు ఆ ఇంజనీరింగు స్టాఫ్‌ని ఖాళీలను భర్తీచేసే స్థితిలోలేరు· మీకు మెకానికల్ డివైజీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో భాగంగా లేనంతకాలం మీరు ఎంత చేసినా వృధా అవుతుంది మీరు చేయలేరు· అది ఎవరి పాలో అయిపోతుంది· మీ దగ్గర డ్రెడ్జర్స్‌లేవు· పొక్లయిమ్స్‌లేవు· సరయిన మెషనరీలేదు· అద్దెకు తెచ్చుకోవాలి· ఉన్నవి పాతబడిపోయాయి· వాటిని మేపడానికే సగం డబ్బు అయిపోతోంది· అందువల్ల మీరు డ్రైనేజీ సిస్టానికి సరిపోయినంత మెకానికల్ డివైజీలు పెట్టుకునేదానికి ప్రభుత్వం స్వంతానికి పెట్టుకోవడానికి ఏమయినా ఏర్పాటు చేస్తుందా? స్వంతంగా యంత్రాలను కొనుగోలుచేసే ఆలోచన ప్రభుత్వానికి ఉందా, లేదా? ఎందుకంటే గుర్రపుడెక్క, తూటుకాడ తీసేదిక్కులేకుండా మెరుగుదల చేస్తామని, రెట్టింపు చేస్తామని అనుకుంటే అది కుదిరే పనికాదు· రైతాంగంలో విశ్వాసంలేదు· మూలిగే నక్కమీద తాటికాయ పడ్డ విధంగా ఉంది· సెంట్రల్ గవర్నమెంటు వేసిన భారం ఉండనే ఉంది· ఇదంతా ఎందుకు కేటాయిస్తున్నారు? ముందు మీరు డెవలప్ చేయండి· చేసిన తరువాత డెవలప్‌మెంటుకి మీరిస్తే మేము చేస్తామని చెప్పి మీరు వసూలు చేసినా అర్థం ఉంటుంది ఒక పార మట్టి తీయకుండా ఉండే ఈ పద్ధతి మంచిది కాదు· దీనిని ఉపసంహరించుకోవడం మంచిది· ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కావాలి· మెకానికల్ డివైజీస్ కావాలి ఇది కూడా అవసరం అని చెప్పక తప్పదు·

శ్రీ టి రాజేశ్వరరావు:– మినిష్టరుగారు లేరు· దీనిని ఉపసంహరించుకున్నట్లేనా? అందుకే వెళ్లిపోయినట్లున్నారు·

శ్రీ పి· రామయ్య:– నేను రెండు ముఖ్యమయిన సూచనలు చేసాను· అప్పుడు మంత్రిగారు లేరు· దీనిని ఉపసంహరించుకున్నట్లేనా?

శ్రీ కె· రోశయ్య:– అధ్యక్షా, మీరు రాసి ఉంచారు· నేను ఎక్కడికి వెళ్లలేదు·

శ్రీమతి ఇ· సీతారామమ్మ:– అధ్యక్షా, గుంటూరు జిల్లా విషయానికి వస్తే మొన్న తుఫాను వచ్చిన సందర్భంలో గుంటూరు జిల్లాలో ముఖ్యంగా నా కాన్‌స్టిట్యుయన్సీలో డ్రైనేజీ ప్రాబ్లమ్ వల్ల ఎన్నో వ్యవసాయ భూములు దెబ్బతిన్నాయి· డ్రైనేజీ సెస్ పెంచుతామంటున్నారు· అధ్యక్షా, తమకు తెలుసు· మీరు కూడా మా జిల్లావారే· రైతాంగం తుఫాను వచ్చిన దగ్గర నుంచీ ఇప్పటి వరకూ కూడా కోలుకోలేని పరిస్థితిలో ఉన్నారు· మీరు ఒక్కసారి వచ్చి చూడండి· గుంటూరు జిల్లాలో ఉన్న పరిస్థితిని, మొన్న తుఫాను వచ్చినప్పుడు దెబ్బతిన్న ఏరియాను మీరు ఒకసారి వచ్చి చూడండి మంత్రివర్యులు రాలేరు· వారు తెనాలి వాస్తవ్యులయినప్పటికీ ఆ జిల్లాలో వేసారు· గెలిచారు అయినా వారికి కూడా తెలుసు· తుఫాను వచ్చిన సందర్భంలో ఆ జిల్లాలో ఉన్న ఇబ్బందులు అందరికీ కూడా బాగా తెలుసు· డ్రైనేజీ సెస్ విషయంలో రైతులను ఇబ్బందిపెట్టే విధంగా సెస్ పెంచుతున్నారు· ఒక ఉదాహరణ చెబుతాను· నా నియోజకవర్గంలో ఇంతవరకూ

రైతాంగం కోలుకోలేని పరిస్థితిలో ఉన్న సందర్భంలో ఇప్పుడూ ఇంకా సెస్‌ను పెంచినట్లయితే భరించలేరు. వారికి మీరేమయినా హెల్ప్ చేస్తున్నారా అంటే లేదు ఇంతసర్దూ రామయ్యగారు చెప్పారు గుర్తుపెట్టుకోవాలి. తూటు కాడ కానీ తీసిన పాపానపోలేదు. మొన్న వర్షం వచ్చింది తూటు కాడవల్ల వర్షపు నీళ్లు ఎక్కువయి నీళ్లుపోలేని సందర్భంలో సరయిన లైను లేక నీళ్లు పొలాల మీదే ఉండడంవల్ల నారుమళ్లు కూడా దెబ్బతిన్నాయి. ఈ సమయంలో రైతులు ఇక్కట్లు పడుతుంటే ఈ సెస్ పెంచినట్లయితే రైతాంగం మీద ప్రేమ, జాలి ఉందా? ఈ సెస్ పెంచే విషయం నేను వ్యతిరేకిస్తున్నాను. మరొకసారి ఆలోచనచేసి ఈ సెస్‌ను విరమింపుకోవలసిందిగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి. దినమల్లయ్య:– ఈ సెస్సు ఇది వరకు మనం 22 కోట్ల 71 లక్షల 17 వేల 503 రూపాయలు వసూలు చేస్తున్నాము. దానిని ఆకస్మాత్తుగా ఇప్పుడు 45 కోట్ల 42 లక్షల రూపాయల పెంచిల్లరకు పెంచారు. దీనివలన వేయవలసిన చోట పన్నువేయకుండా, వేయుతానివోట పన్ను వేయడం జరుగుతూ ఉన్నది. ఎందుకంటే ఈనాడు రైతు దేశానికి వెన్నెముక, అన్నదాత, రైతు లేకపోతే రాజ్యంలేదనే నానుడి మనం అందరం చెబుతున్నాము. ఈనాడు తెలంగాణా, రాయలసీమ ప్రాంతాలు చూస్తే కరువుతో కటకటలాడి, పంటలు ఎండిపోయి అన్నమో రామచంద్రా అనే పరిస్థితిలో ఉన్నది. ఇటువైపు చూస్తే పొలాలు ఉడ్చుకుపోయి అయోమయ పరిస్థితులలో కొట్టుమిట్టాడుతున్నారు. ఒక రైతు ఈ రాష్ట్రాన్ని, దేశాన్ని పాలిస్తున్న సందర్భంలో కూడా ఈ పంటల పైన వేస్తున్న పన్నులుపోను మళ్లీ నడ్డివిరగ్గొట్టే పన్నులు వేయడం అనేది ఈ ప్రభుత్వానికి ఎలా సమంజసం? కాబట్టి ఈ సందర్భంగానే రైతుమీద పన్ను వేసేటప్పుడు చాలా లోతుపాతులు ఆలోచించాలి. అలాంటి ఆలోచన లేకుండా, ఆలోచనారహితంగానే ఈ పన్నులతో రైతుకష్టాలు పోతున్నాయి. రైతు క్షుణ్ణిస్తే దేశం, దివాళా తీస్తుంది. దేశం దివాలా తీస్తే ప్రపంచంలో ఈ ప్రభుత్వాన్ని వారికిస్తున్నది. కాబట్టి ఈ బిల్లును వాపస్ తీసుకోవలసి నేను వినయపూర్వకంగా కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, ఇది చాలా చిన్న బిల్లు. చాలా సాధారణమైన బిల్లు దీని మీద 14 మంది మాట్లాడుతారని నేను అనుకోలేదు కానీ 14 మంది మాట్లాడారు అందులో సోదరీమణి సీతారామమ్మ కూడా మాట్లాడారు చాలా సంతోషం. టాక్స్‌కానీ, సెస్సు కానీ వేయడం అనేది ఈ ప్రభుత్వానికి ఉత్సాహవంతమైన కార్యక్రమం కాదు ఇది నూతనమైన టాక్స్‌గా గౌరవ సభ్యులు ఎవరు కూడా అపోహపడవలసిన పనిలేదు ఇది టాక్స్‌కానేకాదు. ఆ సెస్సు కూడా క్రొత్తగా తెస్తున్నది కాదు అయితే పాతకాలంలో వారు వేశారు కాబట్టి మేము కూడా వేస్తాము అని కానీ లేదా వాళ్లు వేశారు కాబట్టి తీసివేస్తామని కానీ, వాళ్లంటే మాకు గిట్టదనో, లేకపోతే అమితమైన మోజు అనో రెండు కాదు పరిపాలనా సౌలభ్యం దృష్ట్యా ఈ సెస్సు వేయవలసి వచ్చింది. మొట్ట మొదటి మాట మిత్రులు రామచంద్రారావుగారు 10 సంవత్సరాలు అన్నారు కాదు ఒరిజనల్ యాక్ట్‌లో 5 సంవత్సరాలు అని ఉంటే ఆ మాటను తొలగించి 10 సంవత్సరాలు అంటున్నాము అంటే గత 5 సంవత్సరాలు పోను మరొక 5 సంవత్సరాలకు మాత్రమే పొడిగిస్తున్నాము 10 సంవత్సరాలు కాదనే మాట మనవిచేస్తున్నాను రెండవది ఈ డ్రైనేజీ సెస్సు విధింపు అభిలషణీయము లేకపోతే రైతులు వ్యతిరేకిస్తున్నారనే వివరాలలోకి నేను వెళ్లడంలేదు. కృష్ణా, గోదావరి డెల్టాలు లేకపోతే పెన్నా డెల్టాలో కానీ డ్రైనేజీ కార్యక్రమం ఆవశ్యకత ఎంత ఉన్నదనే మాట అందరికి తెలుసు. రాష్ట్ర ప్రభుత్వం వీటిని మరమ్మత్తుచేసే దానికి సాధారణంగా ఇచ్చే మెయింటెనెన్స్ గ్రాంటుతో

సాధ్యంగాకుండా ఉన్నప్పుడు అదనపు వనరులను అన్వేషించాలని ఆలోచనచేసి దీనిని తీసుకోవడం జరిగింది· అధ్యక్ష, గౌరవసభ్యులు, నేను, మనందరం కలిసి ఆలోచించాల్సింది ఈ డ్రైనేజీ సెస్సు పేరుతో సాలీనా వసూలు చేస్తున్న రూ· 42 కోట్లకు తోడుగా ప్రభుత్వం మరి కొంత కూడా ఇచ్చి ఈ డ్రైనేజీ పనులను సక్రమంగా జరిపించుకొనే దానికి, ఆ ప్రాంతాలలో డ్రైనేజీ సమస్యలు లేకుండా రైతులకు తరచు పెనె మేఘం కమ్మితే క్రింద ఇబ్బందిపడే పరిస్థితి లేకుండా చేయడానికి ప్రయత్నం చేద్దాము అనే మాట మనవిచేస్తున్నాను· ఇటీవల తుఫాను బీభత్సం వలన కృష్ణా, గోదావరి డెల్టాలో ఉన్న డ్రైనేజీ సిస్టం చిన్నాభిన్నం అయిపోతే తిరిగి దీనిని రీకన్స్ట్రక్షన్ ఎలా చేయగలుగుతాము, ఏమిటి అని నానా రకాల బాధపడుతున్న తరుణంలో అప్పటి ముఖ్యమంత్రి చెన్నారెడ్డిగారు ప్రపంచ బ్యాంక్‌తో మాట్లాడి డబ్బు తీసుకోవడం జరిగింది· ప్రపంచ బ్యాంక్ వారు మనకు రమారమి రూ 713 కోట్ల సహాయం ఇస్తున్నప్పటికి కూడా దానితోపాటు మన-షేర్ ఉండవలసిన అవసరం ఉంటుంది· వాటన్నిటి దృష్ట్యా తప్పనిసరి పరిస్థితి అయి వేశాము రాష్ట్రంలో ఆర్థిక పరిపుష్టి కావాలి, ఆర్థికంగా తరచు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం మీద ఆధారపడే పద్ధతికి స్వస్తి చెప్పి రాష్ట్రాలే తమ వనరులను పెంచుకోవాలని అంటూ వ్యవసాయక రాష్ట్రం అయిన ఆంధ్రప్రదేశ్‌లాంటి రాష్ట్రాలకు అనేక సందర్భాలలో ఈ ప్రభుత్వం వచ్చిన తరువాతే కాదు, తెలుగు దేశం ప్రభుత్వం ఉన్న రోజులలో కూడా ప్లానింగ్ కమీషన్ వారు మీరు టాక్స్ కొంత పెంచాలని, మీ ఆదాయాన్ని పెంచాలని చెప్పినప్పటికి కూడ రైతుల పరిస్థితి అర్థం చేసుకున్న ప్రభుత్వం కాబట్టే నూతనమైన టాక్సువేయడానికి ఉత్సాహపడకుండా సాధ్యమయినంత వరకు నివారించుకుంటూ శుభాను పరిస్థితులలో ఈ డ్రైనేజీ సెస్సును 5 సంవత్సరాలని ఆ ప్రాంత అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని వేయడం జరిగింది· కనుక అట్టి దీని మీద పెద్ద చర్చలేకుండానే అందరు ఏకగ్రీవంగా ఆమోదించి రాష్ట్ర ప్రభుత్వంతో సహకరించి డ్రైనేజీ కార్యక్రమాలు వేగంగా సకాలంలో సక్రమంగా చేసుకొడానికి దోహదం కల్పించాలని కోరుతున్నాను·

శ్రీ ఎస్· రాఘవరెడ్డి:– మేము ఏదో పనిచేయాలనే తాపత్రయం కొద్దీ తప్పనిసరిగా చేస్తున్నామని రోశయ్యగారు చెప్పారు· ప్రపంచ బ్యాంక్‌ను ఒప్పించారు· డబ్బు తెప్పించారు· 'కాపురంచేసే సంగతి కాలు తొక్కిన నాడే తెలుస్తుంది' అనే మోటు సామెత ఉన్నది· అంటే వాళ్లు 25 శాతం పనిపూర్తిచేస్తామని 5 శాతం పనిచేసి మిగతా 20 శాతం చేయని సంగతి అక్కడ అర్థం అవుతున్నది· రెండవది లెండర్లు పిలిచి, 80 శాతం ఎక్కువ పెడితే కంట్రాక్టర్లకు ఇచ్చినది రూ· 250 కోట్ల నుంచి రూ· 450 కోట్లకు పోయింది· మరల ఇది రైతుల మీద వేస్తామని చెబితే ధాన్యం తూర్పువోసి అక్కడ పెడితే ధాన్యం క్రింద రాలిన మందం కాదంటే నాకు మరీ వివిత్రంగా కనబడుతున్నది· నేనుద అదే మాట ప్రభాకరరావుగారిని అడుగుతున్నాను సారా ధరకు ఇచ్చిన మాఫీ మందం అవుతుందా అండీ? మొత్తం రూ· 41 కోట్లు వారు సారా ధరలకు ఇచ్చిన ఒక్క కలం పోటు మాఫీ మందం కాదే? ఇంత మంది రైతులను ఇబ్బందిపెట్టే దానికన్నా అది కాస్తా ఉపసంహరించుకుంటే సరిపోతుంది గదా? అసలు పని ఎంతవరకు చేస్తున్నారనేది ఇక్కడ ప్రధానం· ఎన్ని కోట్లకు పెరుగుతున్నదనేని ఇక్కడ చూడాలి· సుందరయ్యగారు బోర్డు అధ్యక్షులుగా ఉన్నప్పుడు ఒక్కింత రైతుల దగ్గర వసూలుచేస్తే రెండింతలు ప్రభుత్వం ఇస్తానన్నది ఇవ్వకపోతే రాటీనామాచేసి ఆయన వెళ్లిపోయారు· ఇది అందరికి తెలిసిన వాస్తవం· అందుకని ప్రభుత్వం ఇస్తానన్న వాటా ఇవ్వకుండా ఎంతసేపూ రైతులు దానితోటే అక్కడింత, ఇక్కడింత 'తిరుపతి కొ్వరం చేసినట్లు' చేస్తే అసలు పని జరగడంలేదు· ఎప్పటిలా ఉంటున్నదనే బాధ తప్ప అసలు ఈపాటికి 10 ఏళ్లు

అయినా మనంచేసిన పని ఎంత? అందుకని దీనిని మనం ఏమీ మాడకుండా ఏదో మమ్ములను పెంచనేయ్యండి. ఇది సాఫ్‌గా అవుతుంది అనే పద్ధతి సరిగాలేదు. అది రైతుల మీద భారం పడేదేను. దీనిని ఉపసంహరించుకోవడం మంచిది వారు పెద్ద వాళ్లకు ఇచ్చే కన్‌సెషన్స్ తీసివేసి ఈ పేద రైతులకు మాఫీ ఇవ్వమని మేము అడుగుతున్నాము

శ్రీ కె. ప్రభాకరరావు:- రాఘవరెడ్డిగారు పెద్దలు ఏదో వరల్డ్ బ్యాంక్ అని 25 శాతం చేస్తామని, 5 శాతం, 4 శాతం చేశారని అన్నారు. సడన్‌గా వరల్డ్ బ్యాంక్ లోన్ వచ్చింది. ఇచ్చారు. చెన్నారెడ్డిగారు న్యూయార్క్ నుంచి ఫోన్‌చేసి 10 రోజుల లోపల వరల్డ్ బ్యాంక్ టీమ్ వస్తున్నది కాబట్టి మనకు వున్న ప్రాజెక్ట్‌ను ఇమీడియట్‌గా ప్రాజక్ట్ చేయమన్నారు. ఎస్టిమేట్స్ లేకపోతే గతంలో స్మెక్‌లోన్ డ్యామేజ్ గురించి వేసిన ఎస్టిమేట్స్‌ను వాళ్లు గబాగబా ప్రాజెక్ట్‌చేసి ఏదో ఒక ఫిగర్ చెప్పడం జరిగింది. అనాడు వాళ్లు ఒక రోజు కూలీకి రూ. 12లు అని అంచనా వేసారు ఈ రోజుకు వుండే ఎస్.ఎస్ ఆర్. రేటు ప్రకారం వారు రోజుకు రూ 12లు అని అంచనా వేశారు యాక్చువల్‌గా ఇవాళ జరిగిన పర్క్ అంతా కూడా 90 శాతం మెకానికల్‌గా జరిగింది. మ్యానువల్‌గా జరిగే అవకాశం లేదు. మనకు గవర్నమెంట్ వేసిన ప్రాక్టెమ్ రేటు రూ 450లు ఒక గంటకు అపిచెప్పి వేసారు. యాక్చువల్‌గా ఇవాళ ప్రాక్టెమ్ ఓనర్ గంటకు రూ. 1200 చొప్పున డిమాండ్‌చేసి ఇస్తున్నారు. ఇవాళ తూర్పు గోదావరి జిల్లాలో ఒక్కొక్క కూలీకి యీ డ్రైన్స్‌లో పనిచేసే వారికి రోజుకు 40 రూపాయల చొప్పున యిస్తున్నారు ముఖ్యమంత్రిగారు డ్రైన్స్ చూడడానికి వచ్చినప్పుడు కూలీలను పిలిచి, మీరు ఎట్లా రేటు తీసుకుంటున్నారు, కాంట్రాక్ట్ పద్ధతిన చేయవమ్మ గదా అని అడిగితే, కాంట్రాక్ట్ పద్ధతిలో చేస్తే మాకు గిట్టుబాటు కాదు, యిదంతా స్లాప్, డ్రైఅప్ కాదు, మాకు గిట్టుబాటు కాదు అని చెప్పారు ఎంతరేటు తీసుకుంటున్నారని అడిగితే, రోజుకు ఒక్కొక్కరికి 40 రూపాయల చొప్పున తీసుకుంటున్నామని చెప్పారు మన డిపార్ట్‌మెంటు వారు ఫిక్స్ చేసినటువంటి రేటు రూ 12-50 or something like that. ఇవాళ ఎక్కడికి వచ్చిందో ఆలోచించండి. మామూలుగా మా పొలాలలో పనిచేసే కూలీలకు రోజుకు ఒక్కొక్కరికి 20 రూపాయల చొప్పున పే చేయవలసి వస్తుంది. మరి యిక్కడ ప్రభుత్వ ఎస్ ఎస్-ఆర్. రేట్సు ప్రకారము వారు ఏమీ చేయలేరు They are helpless. రేట్సు ప్రకారము పెట్టారు. అందుచేత ఎక్కువ రేటు కోట్ చేయడం That too first year గాబట్టి టీతింగ్ ప్రాబ్లమ్స్ వుంటాయి. కొత్తగా సంసారం పెట్టాము. కొత్తగా కార్యక్రమం టేకప్ చేశాము. ఇప్పుడు మాత్రము అట్లా జరగడానికి వీలులేదు. ఈ నెలలో అప్పుడే టెండర్సు పిలుస్తున్నారు. సెప్టెంబరు ఎండింగ్ వరకు టెండర్సు అయిపోతాయి. అక్టోబర్ నవంబరు ఎండింగ్ వరకు వర్క్సు కమెన్స్‌చేసి కంప్లీట్‌గా డ్రైన్స్‌ను డ్రైఅప్‌చేసి వాటిరు అంతా బేలవుట్ చేసే పరిస్థితి వస్తుంది. కాబట్టి వచ్చే సంవత్సరము పోగ్రాం మాత్రము సక్సస్‌ఫుల్‌గా జరుపడానికి అవకాశం వుంటుంది. Provided 100 working days are there. సెకండ్ క్రాప్‌కు యీ వర్క్ చేయాలన్నా కూడ వరుణ దేవుడు కూడ కటాక్షించి వర్షం కురువకుండా వుంటే సక్రమంగా జరుగుతుంది ఇన్ని సమస్యలు యిన్‌వాల్వ్ అయి వున్నవి. కేవలం ప్రభుత్వాన్ని విమర్శిస్తే లాభం లేదు. There are so many problems.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, ప్రభాకరరావు గారికి ఎందుకు బాధకలిగిందో నాకు అర్థం కాలేదు. నేను అడిగింది ఒకటే. 25 పర్సంటు చేస్తామని మీరు 5 పర్సంటు మాత్రమే

పూర్తి చేశారు. ఈ సంవత్సరము 35 పర్సంటు సాధించాలని పుంది. వచ్చే సంవత్సరము 40 పర్సంటు చేయాలి. ఎందుకంటే మూడేండ్లలో పుర్తిచేస్తామన్నారు. పోయిన సంవత్సరము మిగిలిపోయిన 20 పర్సంటు, యీ సంవత్సరముది 35 పర్సంటు అంటే 55 పర్సంటు ఎట్లా చేస్తారు? 40 రూపాయల దొప్పున కూలీ తీసుకుంటున్నారని వారు చెబుతున్నారు. 12 రూపాయలే లెక్క వేశారన్నారు మినిమం వేజెస్ 16 రూపాయలు అని ఉంది. ఆ మాత్రము జ్ఞానం లేకుండా 12 రూపాయలు అని ఎట్లా చేస్తారు?

శ్రీ కె ప్రభాకరరావు:- ఎస్ ఎస్ ఆర్. ప్రకారం.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ఆ ఎస్.ఎస్.ఆర్. ఫిక్స్ చేసేటప్పుడు మినిమం వేజెస్ దృష్టిలో పెట్టుకోకుండా ఎట్లా ఫిక్స్ చేస్తారు? జె ఆర్ వై. పనులకు 16 రూపాయల కంటే తక్కువ యివ్వ కూడదని ఎందుకు నిర్ణయిస్తున్నారు? అంటే అదే ప్రభుత్వం డబుల్ స్టాండర్డ్స్‌తో వ్యవహరిస్తుందా అని అడుగుతున్నాను. ఒకచోట ఒక స్టాండర్డ్, యింకొక చోట యింకొక స్టాండర్డ్ పుండే పరిస్థితి ఎందుకు పుంటున్నదనేది కూడ తమరు గుర్తించాలి. గడచిన పది ఏండ్లలో జరిగిన తీరు చూస్తే, యివాళ వరల్డ్ బ్యాంకు టెండర్స్ పైనల్చేటీ చేసిన విధానము చూస్తే, యిది పూర్తి కాదు. రైతుల మీద మీరువేసినా కూడ యిది పూర్తి అయ్యే పనిగా కనబడడంలేదని చెబుతున్నాను తప్ప వేరే వుద్దేశము కాదు. మీరు ఎంతసేపు అది రైతులు కోరుతున్నారు అంటే, రైతులు కోరుతున్నారు వెంటనే చేయండి అని యిన్నాళ్ల నుండి చెబితే ఎప్పుడో పూర్తి అయ్యేది. ఎందుకు కాలేదు? ఇన్నాళ్ల నుండి కొంత డబ్బు వసూలు చేశారు. వసూలు చేసిన దానికి ఎంత పని జరిగింది? కాకులను కొట్టి గద్దలకు పెట్టినట్లుగా, కాంట్రాక్టర్లకు వుపయోగపడుతుంది తప్ప, రాష్ట్ర ప్రభుత్వాన్ని అప్పుల పాలు చేయడానికి వుపయోగపడుతుంది తప్ప అసలు పని జరుగడానికి ఎంత వరకు వుపయోగపడుతుందని ప్రశ్నిస్తున్నాను.

శ్రీ సిహెచ్. వీరభద్రరెడ్డి:- అధ్యక్షా, నేను ఒకటి సూటిగా అడుగుతున్నాను. 458 కోట్ల ఖర్చుకాగల ఒక బృహత్తర ప్రణాళికను తయారు చేశారు. ఇది పన్ను కాదు, సెస్సు అంటున్నారు రోశయ్యగారు. ఈ 458 కోట్లలో ప్రజలు చెల్లించవలసిన సెస్సు ఎంత? చెప్పగలరా? ప్రపంచ బ్యాంకువారు మనకు 700 కోట్లు యిచ్చారు. ఆ ప్రపంచ బ్యాంకు యిచ్చిన 700 కోట్లలో ఎంత డబ్బును యిందులో యిన్‌వాల్వ్ చేశారు? మీ అంచనా ఏమిటి? రెండవది, మీరు ఎకరాలన్నా వేశారు. ఉభయ గోదావరి జిల్లాలు, కృష్ణా, గుంటూరు జిల్లాలు ప్రధానమైనటువంటివి. ప్రాజక్టుల క్రింద ఉన్న జిల్లాలు. మీరు ఎకరాల మీద వేసి 1985లో వేసిన దానిని డబుల్‌చేశారు. ప్రతి జిల్లాలో యిన్ని ఎకరాలన్నా అని స్పష్టంగా చెప్పగలరా? ఇందులో మభ్యపెట్టి చేయడం జరిగింది. ప్రజలను మభ్యపెట్టి వారికి తెలియకుండా చేసిన కార్యక్రమము యిది. మీరు చెప్పే దానికంటే డబుల్ వసూలు చేస్తారు. ఇంతకంటే ఎక్కువ వేయము అని గౌరవనీయ రోశయ్యగారు అంటారు. దానికి గ్యారంటీ యివ్వగలరా? ఇంతకు పూర్వము మీరు సెస్సువేసి వసూలు చేశారు గదా. ఎన్ని డ్రైనేజ్ స్కీమ్స్ పూర్తి అయినవి? ఆ విషయం మీరు చెప్పగలరా? హోనీ....

శ్రీ కె. బాపిరాజు:- సూటిగా అడుగుతాను అన్నారు వారు.

శ్రీ సిహెచ్. వీరభద్రరెడ్డి:- రాజుగారు, దయచేసి వినండి మీ ప్రాంతంలో అదనంగా పడుతుంది ఇప్పుడు రాఘవరెడ్డిగారు చెప్పినట్లు మీరు డ్రైనేజ్ గురించి ఎస్టిమేట్సు చేశారు.

ఇప్పుడున్న పరిస్థితులకనుగుణంగా కొత్త రేట్లుతో ఎస్టిమేట్లు చేస్తారు కొత్త రేట్లు ప్రకారము ఎస్టిమేట్లుచేసి కాంట్రాక్టర్లకు యిస్తారు గదా. అక్కడ కాంట్రాక్టర్లు క్రింద పనిచేసే కార్మికులకు కనీస వేతనాల చట్టం క్రింద వచ్చే డబ్బులు కూడా రావు. దానికి పోమే యివ్వగలరా? ఆ సమస్య అట్లా ఉండనీయండి ఈ డబ్బుతో ఆ బృహత్తర ప్రణాళిక ఆ ఐదు జిల్లాలలో పూర్తిగా అమలు జరుగుతుందా? దానిని తొందరగా పూర్తిచేయడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, దీనికి ఒక సమాధానం ఏమిటంటే మేము మీకు యీ బిల్లులో చూపించినటువంటి మేరకు మినహా ఒక్కరూపాయ కూడా అదనంగా అక్కరలేదు. దీనిలో చూపించినటువంటి 42 కోట్లు మినహా ఒక్కరూపాయ కూడ అదనంగా కోరను, అది మీరు ఆమోదం యివ్వవద్దు. అంతవరకు వసూలు చేస్తాము. మొత్తం అయకట్టు డీటెల్సు కూడ ఉన్నవి. బిల్లులో యివ్వలేదు. నా వద్దు ఉన్నవి. పోతే యింతవరకు వసూలు చేసినటువంటి డబ్బుతో ఏ ఏ పథకాలు పూర్తిచేశారని అడిగారు, అట్లాగే యీ 458 కోట్లు, మీరు చేసిన దానిలో యిది ఏమేరకు వస్తుంది మిగతా ఏమిటీ అని కూడ అడిగారు. వారికి కూడ తెలుసు. ఇది సెపరేట్ ఎకౌంటుగా మేంటేన్‌చేసి యీ డబ్బుతో యిదిగో యీ కార్యక్రమం చేశాము, యీ కార్యక్రమానికి యింకా యింత బాకీ ఉంది, యింత మిగులు ఉంది అని ఎకౌంటు చేయడం కాదు. ప్రభుత్వం జనరల్‌గా బేవే ఆఫ్ సెస్ ఆర్ బెవే ఆఫ్ టాక్సెస్ వసూలు అయినటువంటి రబ్బును ఖర్చుపెడుతుంది పరస్ట్ బ్యాంకు ఆఫర్ చేసినటువంటి అసిస్టెన్స్ 713 కోట్లు ఏదైతే ఉందో అది కేవలం డ్రైనేజ్ వర్క్సుకు మాత్రమే కాదు Drainage works and reconstruction of irrigation sources and reconstruction of roads and reconstruction of buildings and other things. కాబట్టి ఆ మొత్తం డబ్బులో కొంతమేరకు వస్తుంది. మనం సెస్ పేరుతో వసూలుచేసేది కొంత, రాష్ట్ర ప్రభుత్వం మరి కొంత కూడ యిచ్చి యీ పనులు పూర్తిచేయడానికి ప్రయత్నం చేయాలి ఇరిగేషను సౌకర్యాలు కల్పించడం ఎంత ప్రధానమో, డ్రైనేజ్ వసతులు కూడ అంతే ప్రాధాన్యం డ్రైనేజీ వసతులు కల్పించకపోతే రైతాంగానికి అస్థవ్యస్థమైనటువంటి పరిస్థితి ఏర్పడుతుంది. కనుక వీటికి జనరల్‌గా వసూలుచేసే డబ్బును ఖర్చుపెడతాము. నేను ఒకటి మనవిచేస్తున్నాను. మీకు చూపించబడినటువంటి మొత్తానికి మినహా ఒక్కపైసా కూడ ప్రభుత్వానికి అక్కరలేదు. అంతవరకు కలక్ట్ చేయడానికి మీరు సహకరించాలని కోరుతున్నాను

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– అధ్యక్షా, ఇప్పుడు వారు చెప్పిన ప్రకారం 4 సంవత్సరాలలో 6 రైతుల దగ్గరు నుంచి 180 కోట్లు రూపాయలు వస్తాయి. 180 కోట్లు వరల్డ్ బ్యాంకు పెడితే ఇక గవర్నమెంటు పెట్టేది ఎక్కడ ఉంది? అసలు గవర్నమెంటు పెట్టే భాగం ఏమిటి?

శ్రీ కె. రోశయ్య:– గవర్నమెంటుకు వేరే ప్రత్యేకంగా ప్రింటింగు ప్రెస్ ఉండదు. మనకు వచ్చే టోటల్ రెవెన్యూస్ ఇవి – మనకు వచ్చే ఖాతాలు ఇవి, ఖర్చు అవుతున్నటువంటి ఖాతాలు ఇవి, మీరు ఎట్లాగ సర్దుతారో సర్దండని శాసనసభలో వారిని అడిగాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– రైతులకు అయ్యే ఖర్చు రైతులదే అంటారన్న మాట.

(నవ్వులు)

శ్రీ జె.కె. రెడ్డి (నెల్లూరు).– మంత్రిగారు సెస్, టాక్సు ఏమీ కాదని అంటున్నారు. ఏమ్మైనా కానీయండి. అది ఏ రూపంలో వసూలుచేసినా రైతుల దగ్గరు నుంచి వసూలు చేసే డబ్బు. ఇంతకుముందు శ్రీ శేషారెడ్డిగారు చెప్పారు. నెల్లూరు జిల్లాను సంబంధించి పెన్నా డెల్టాలో డ్రైయినేజీ స్కీమ్సుకు 5.6 సంవత్సరాల నుంచి ఇప్పటికి ఒక్కరూపాయి కూడా ఖర్చుచేసిన పాపాన పోలేదు కాని నెల్లూరులోని పెన్నా డెల్టాను దీనిలో యాడ్‌చేసి 100% పెంచి పన్నులు వసూలు చేస్తున్నారు. ఆ నెల్లూరు జిల్లా రైతులు దీనిని ఎట్లాగ ఒప్పుకుంటారు? ఈ టాక్సును వారు ఎట్లాగ పేచేస్తారు అనేది ఒకసారి ఆలోచించాలి. నాకు తెలిసి 5,6 సంవత్సరాలలో అక్కడ డ్రైయినేజీకి ఒక్కరూపాయి కూడా ఖర్చుచేసిన పాపానపోలేదు. తెలుగుదేశం ప్రభుత్వం హయాములో కాని ఈ రెండు సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వ హయాములో కాని. ఇప్పుడు గౌరవసభ్యులు చెప్పారు. మనంచేసే పనిపైన నమ్మకం లేకపోతే రైతులు డబ్బులు పేచేసేదానికి ముందుకు రారు. ఏ పనీ చేయకుండా ఈ రోజున మీరు రైతులమీద ఇంత భారంవేస్తే రైతులకు నమ్మకం ఎలాగ ఉంటుంది? నెల్లూరు డెల్టాలో పనిచేయని పరిస్థితి ఉంటే అక్కడ ఎందుకు టాక్సు వసూలు చేస్తున్నారు. స్కెకోన్ రికనస్ట్రక్షను ప్రోగ్రాములో కూడా నెల్లూరు జిల్లాకు కొంత డబ్బు ఇస్తామని అప్పటి గౌరవనీయ ముఖ్యమంత్రి డాక్టరు చెన్నారెడ్డిగారు మాకు వాగ్దానం చేసారు. కాని మొదటి సంవత్సరం దానిలో మాకు ఒక్కరూపాయి కూడా రాలేదు. ఇంతవరకు ఏ పనీ మొదలు పెట్టలేదు. ఈనాడు రైతులు చాలా ఆందోళన చెందుతున్నారు. అక్కడ ఎటువంటి పనిలేకుండా ఈనాడు మా దగ్గర ఎందుకు వసూలు చేస్తున్నారని వారి మొట్టమొదటి ప్రశ్న. దానిని గురించి మంత్రిగారు ఆలోచించాలి. ఈ సెస్ చాలా ఎక్కువగా ఉంది. రాష్ట్ర మొత్తంగా కూడా ఎక్కువ ఉంది. దానిని తగ్గించండి. ఇంతవరకు నెల్లూరు జిల్లాలలో 6,7 సంవత్సరాల నుంచి పనులు చేబట్టలేదు కనుక నెల్లూరు జిల్లాను ప్రత్యేకంగా పరిగణనలోకి తీసుకోవాలని మనవిచేస్తున్నాను. దీనిని గురించి మంత్రిగారు తమ సమాధానంలో చెప్పాలి. ఇది రైతులకు చాలా భారం; చాలా మంది గౌరవసభ్యులు చెప్పారు. అధికారులు, కాంట్రాక్టర్లు పంచుకొనడానికి ఈ ఫండ్సు ఉపయోగపడుతున్నాయని అన్నారు. ఇంకా మూడవవారు కూడా ఉన్నారు, వారిని మరచిపోయారు. వారిని కూడా పెట్టుకోండి. అధికారులు, కాంట్రాక్టర్లు, వారితోబాటు రాజకీయ నాయకులు ఉన్నారు. వారిని మనం ఎందుకు వదలి వేస్తున్నామో అర్థం కావడంలేదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– శ్రీ జె.కె. రెడ్డిగారికి బాగా తెలుసు కనుక చెప్పలేదు.

శ్రీ జె.కె. రెడ్డి:– నాకు అన్ని విషయాలు తెలుసు కనుక చెబుతున్నాను. అందువల్ల యాడ్ చేసేప్పుడు అందరినీ యాడ్‌చేయండి. ఎవరెవరికెతే దానితో భాగాలు ఉంటాయో వారినందరినీ మెన్షను చేయండి. రైతుమీద విపరీతమ్మైన భారంపడుతున్నది. ఎరువుల ధర పెంచారు. ఈరోజున మన్మోహన్‌సింగ్‌గారి స్టేటుమెంటు మాస్టే ఎలక్ట్రిసిటీ ఛార్జీలు మళ్ళీ విపరీతంగా పెంచే సూచనలు కనిపిస్తున్నాయి. ఇప్పుడు మంత్రి శ్రీ రోశయ్యగారు 100% పెంచి రైతుల నెత్తినవేస్తే అది భావ్యం కాదు. ఇది తగ్గించే ఏర్పాటు చేయాలని మీ ద్వారా వారిని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య:– నేను జవాబు చెప్పేటప్పుడు నెల్లూరు జిల్లాలో ఉన్నటువంటి పెన్నా నది డెల్టా గురించి, సంగం డెల్టా గురించి చెప్పని మాట వాస్తవం. ముఖ్యమంత్రిగారే వారి జిల్లానుంచి ఉన్నారు. ఒకవేళ ఇంతవరకు వర్కు ఏమీ టేకప్ చేయకపోతే ఎందుకు టేకప్ చేయలేదో ఆలోచించి ప్రస్తుతం ఈ వసూలుతో అయినా పనులు ప్రారంభించాలనే మాట తప్పకుండా చెబుతాను.

శ్రీ ఎమ్. ఓంకార్:– కనీసం ఒక ఎకరం ఉన్నవారికి అయినా మాఫీ చేస్తారా? దీనిచుంచి మినహాయింపు ఇస్తారా?

శ్రీ కె. రోశయ్య:– లాండు రిఫారమ్సు వచ్చిన తరువాత అందరూ చిన్నకారు రైతులుగా కనిపిస్తారు. అందువల్ల అది సాధ్యంకాదు. వారి మీద నాకు కూడా వారితోబాటు సానుభూతి ఉన్నప్పటికీ ప్రభుత్వ అవసరాలు దృష్టిలో ఉంచుకోవలసిన అవసరం ఉంది. మినహాయింపులు ఇవ్వలేము. దయచేసి సహకరించాలని కోరుతున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– శ్రీ రాఘవరెడ్డిగారు ఈ డబ్బులు ఎంత వసూలు చేసారు, ఎంత ఖర్చుచేసారని అడిగితే మొత్తం గవర్నమెంటు ఖాతాలోకి పోతాయిని చెప్పారు. అది ఏరకమ్మైన న్యాయమండి. మీరు డ్రెయినేజీ పేరుతో వసూలుచేసే సెస్ ఆ డ్రెయినేజీ అవసరాలకోసం – అక్కడ రోడ్డు పెట్టండి – అక్కడ మీరు ఏమి పెడతారనేది సమస్యకాదు – ఆ ప్రాంతంలో ఎన్ని పెట్టారంచే దానికి మీ దగ్గర లేక్కలేదా? మీ పరిస్థితి ఎట్లాగ ఉందంటే – మీరు ఇస్తా పొండి మేము ఏదో చేస్తామన్నట్లు ఉంది. మా ఇంటికి వస్తే మాకేమి తెస్తారు, మీ ఇంటికి వస్తే మాకేమి పెడతారు అనేది తప్ప ఈ పరిస్థితి ఏమిటి? అక్కడ వసూలుచేసే సెస్‌ను అక్కడ అవసరాలకోసం ఖర్చుచేయాలి. మీరు మాచింగ్ గ్రాంటు ఇస్తామని చెప్పారు. ఆ లెక్కలు ఇవ్వడానికి అభ్యంతరం ఏంటి? ఎంత వసూలుచేసి ఖర్చుపెట్టకుండా ఉన్నారనే ఒక్కలెక్క కూడా నేను చెప్పాను. వసూలు చేయడమే మీ బాధ్యతకాదు, అక్కడ ఏ అవసరముంటే దానికి ఖర్చుచేయాలని నా పాయింటు. భూసంస్కరణలు వచ్చిన తరువాత తప్పించుకుంటారని మీరు అంటున్నారు. మా దగ్గర ఎవరూ తప్పించుకోలేదని ఒకమ్మెపున చెబుతారు. సన్నకారు, చిన్నకారు రైతులు అనే వారికి గతంలో ప్రభుత్వం వాగ్దానం చేసింది – రెండున్నర ఎకరాల మాగాణి ఉన్నవారి మీద వసూలు చేయకూడదని. వారికి మీ రికార్డు ప్రకారం ఉన్నవారిని మినహాయించండి. అది న్యాయం కాదా? ఇదివరకు డ్రెయినేజీ పేరుతో వసూలు చేసిన డబ్బును ఇంకొక దానికి తరలించిన మాట యాదార్థం. కనీసం దీనితో అయినా ఆ రకంగా పోమీ ఇవ్వండి. అట్లాగ ఖర్చుపెట్టకపోతే అన్యాయం అవుతుంది.

శ్రీ కె. రోశయ్య:– డ్రెయినేజీ సెస్ పేరుతో వసూలు చేసింది డ్రెయినేజీ కార్యక్రమాల కోసం రైతుల సంక్షేమం కోసం ఖర్చుచేయాలనే మాట నిర్వివాదాంశమ్మెనటువంటిది. లెక్క అడిగితే జనరల్‌గా గవ్మమెంటు అకౌంటు నుంచి ఖర్చుపెడతామనే మాట చెప్పాను. నా దగ్గర రెడీగాలేదు తప్ప వాటిని వాటికోసమే ఖర్చుచేయాలి. రెండవది మినహాయింపులు ఏద్దైతే చెప్పారో అది సాధ్యంకాగనే మాట మనవిచేస్తూ ఈ బిల్లును ఆమోదించాలని కోరుతున్నాను.

శ్రీ సిపెచ్. రామచంద్రరావు:– అధ్యక్షా, ఇందాకా శ్రీ కుడిపూడి ప్రభాకరరావుగారు మాట్లాడుతూ తుఫాను పునర్నిర్మాణ కార్యక్రమం క్రింద ప్రపంచ బ్యాంకు నిధులతో చేబట్టిన డ్రెయిన్సు పనులు ఏమైతే ఉన్నాయో అవి చాలా బాగా తీర్చారని చెప్పారు. గత సంవత్సరం డిశంబరు నెలలో 7 కోట్ల రూపాయలు ఎస్టిమేట్సువేస్తే అదే డిశంబరు నుంచి మార్చినాటికి 22 కోట్లు అయిపోయింది – ఒకేసారి. అన్ని రాజకీయ పార్టీలవారు అందోళన చేసిన తరువాత 350 పర్సంటు ఉన్నదానిని మళ్లీ 150%, 100%, 70%, 80% చొప్పున ఇచ్చారు. మీరు ఎన్నికోట్ల రూపాయలు ఎస్టిమేటు వేసారు, ఎన్నికోట్ల రూపాయలు మీరు ఖర్చుచేసారు? ఒక రూపాయికి

3 రూపాయలు ఎస్టిమేటువేసి పనిబాగా జరిగిందని అంటే బాగా జరగరండీ అక్కడ అనేకమైన రోడ్లు ఉన్నాయి· మనకు గతంలో త్రివ్వకాలు జరిగాయి· జరుగుతున్నాయి· ఒక్కరూపాయి తక్కువ అయితే అక్కడ పనీఓరగకుండా అనేక కోట్ల రూపాయల పనులు నిలిచిపోతున్నాయి· ఒక్క ప్రపంచ బ్యాంకు వర్కు విషయంలో మాత్రమే మీరు రూల్సు సడలించారు· 150%, 200% ఎక్సెస్ వేసిచేస్తే బాగా చేయరండీ· ఇది బాగా చేసారని మీరు మెచ్చుకొంటున్నారు· ఇందులో లాలూచీపడి కోట్లాది రూపాయలు పోయాయని మేము అనేకసార్లు గవర్నమెంటును హెచ్చరించాము· అయినప్పటికీ మీరు 7 కోట్ల రూపాయల పనిచేసి 150 కోట్ల విలువగల పంటను పోగొట్టారు· రైతాంగం అంతా నిరాశపడ్డారు· కష్టపడ్డారు, నష్టపడ్డారు· దానిని గురించి మీరు ఆలోచించడం మానివేసి మేము పునరావాస కార్యక్రమాలు చేస్తున్నామని అంటున్నారు· ఇదీ పర్యవసానం స్క్రిప్టురు ఏమీ కాదు· మట్టిపనికి మీరు ఎన్నో రూపాయలు హెచ్చించి ఈనాడు చేస్తున్నారు· మీరు ఈ డబ్బుతో బాగా త్రివ్వామని చెప్పడం బాగాలేదు· ఇది ప్రభుత్వ ధనం, ప్రజల ధనం· మీరు ఎక్కడైనా ఒక లాకుకట్టారా? మీరు ఎక్కడైనా సిమెంటు పనులుచేసారా? కేవలం మట్టిపనుల కోసం కాంట్రాక్టర్లు, అధికారులు రాజకీయ నాయకులతో లాలూచీపడి డబ్బు అంతా సర్వనాశనం చేస్తున్నారని మేము పదేపదే చెబుతున్నాము· మీకు తెలుసు· మొన్న తుఫాను పునర్నిర్మాణ కార్యక్రమాల క్రింద చేబట్టినటువంటి మెసర్ ఇరిగేషన్ పనులలో 2 కోట్ల 18 లక్షల రూపాయలు తినివేస్తే మీరు సబ్‌కమిటీ వేసారు· మీరే ఇ·ఇ·, డి·ఇ·లను సస్పెండు చేసారు· ఈ రకంగా జరుగుతూ ఉంటే మేము మూస్తూ ఊరుకోమా చెప్పండి· ఇది మెప్పు మాత్రం కాదు, ప్రభుత్వ ధనం దుర్వినియోగం అయిపోయిందని మనవిచేస్తున్నాను ఇది మాత్రం మంచి పద్ధతి కాదు· ప్రభుత్వం మురుగుపారుదల వ్యవస్థను డెల్టా ప్రాంతములో మెరుగుపరిచేందుకు 458 కోట్ల ఖర్చుకాగల ఒక బృహత్ ప్రణాళిక తయారుచేసింది, అందుగురించి సెస్సు గరిష్ట రేట్లను పెంచాలని నిర్ణయించటం జరిగిందని వారు బిల్లులో చెప్పారు· తుఫాను కార్యక్రమాల గురించా దేనికి వసూలు చేస్తున్నారో తెలియదు, – 458 కోట్ల రూపాయలు ఏవిధముగా ఖర్చుపెడతారు? పన్నుల భారముతో రైతులకు యిప్పటికే నడుము విరిగింది· దేశానికి వెన్నెముక అన్నారు, కాని పన్నులతో రైతుమీద గాగా భారము మోపుతున్నారు· ఈ పన్ను నూటికి నూరు శాతము పెంచారు· దీని విషయములో రిగి పున:పరిశీలన చేయాలి· ఈ సెస్సును తొలగించాలి·

శ్రీ పి· రామయ్య:– నేను యిందాకనే మంత్రిగారి దృష్టికి తీసుకుని వచ్చాను· కృష్ణా ల్లాలో ఇరిగేషను డ్రైనేజ్ విషయంలో మీ దృష్టికి తీసుకుని వస్తున్నాను· తగిన ఇన్‌ఫ్రాస్ట్రక్చరు కుండా ఉంటే అక్కడ ఏమీ పనులు జరగవు· ఇంజనీరింగ్ స్టాఫ్‌లేదు· పర్సన్స్ తగినంతగాలేరు· ఈ ర్యక్రమాలు ఏమీ జరగడంలేదు· ప్రభుత్వ యంత్రాలు ఉంటేనే బాగుంటుంది· ఉన్న వాటిని గుచేసి పనిచేసేటట్లు మాడాలి· గుర్రపుడెక్క విషయంలో చెప్పాను· వాటిని రిమూవ్ చేయనిదే రుగువారరు· మురుగుపారుదల పనులు సక్రమంగా జరగవు

శ్రీ సి·సి శేషారెడ్డి:– నెల్లూరు జిల్లాలో డ్రైనేజీ బోర్డులేదు· జిల్లాకు సంబంధించి ఒక వాయి పనికూడా జరుగలేదు· మంత్రిగారిని కలిసి అడిగితే ముఖ్యమంత్రిగారు మీ జిల్లావారే బట్టి వారే శ్రద్ధతీసుకోవడం జరుగుతురదని చెబుతారు ముఖ్యమంత్రిగారి జిల్లా కనుక అక్కడ తులమీద పెనాల్టీ వేస్తున్నారు· గోదావరి డెల్టాలో 30 రూపాయలు వేస్తే నెల్లూరు జిల్లాలో 40 పాయలు వేయడం న్యాయమేనా? నెల్లూరు జిల్లాపట్ల ఎందుకు వివక్షత చూపించుతున్నారు·

పనులు చేయకుండా పన్నులు విధించడం జరుగుతున్నది అయిదు సంవత్సరములు ఒక రూపాయి పనిచేయకుండా అయిదు సంవత్సరాలు అని పరిమితి విధించడం ధర్మమా అని మంత్రిగారిని చెప్ప మనండి

శ్రీ కె రోశయ్య:- అధ్యక్షా, ఈ సమస్యలన్నీ ఉంటాయని, - నేను ముఖ్యమంత్రిగారి చెప్పాను. తప్పనసరి పరిస్థితులలో వేసినదే కాని, ఉత్సాహంగా వేసినది కాదని నేను మొదటోన్నే మనవి చేశాను. అయిదు సంవత్సరాలు సహకరించండి. నెల్లూరు జిల్లాకు సంబంధించి ముఖ్యమంత్రిగారు జిల్లా కనుక వారు ఇంటరెస్ట్ చూపించుతారనే మాటగా చెప్పాను వాస్తవంగా నెల్లూరు జిల్లా రైతుల మీద ఏమీ పెనాల్టీ వేసినది కాదు. నెల్లూరు జిల్లాకు చెందినవారు ముఖ్యమంత్రిగారు కాబట్టి నెల్లూరు జిల్లాకు సౌకర్యము కలుగుతుందని చెప్పాను. ఎవరికి అన్యాయం జరగదు రోడ్ విషయంలో రాజకీయ ధోరణిగా మాట్లాడవద్దు. వీటి పనులు సక్రమంగా నిర్వహించడానికి ప్రయత్నం చేస్తున్నారు. దీనిలో ఎక్కడైనా అక్రమాలు జరిగితే - నిన్నటి రోజున ప్రభుత్వం దృష్టికి వచ్చినప్పుడే - మీ ముందే హౌస్ కమిటీని వేయడం జరిగింది. అధికారుల మీద చర్యలు తీసుకోవడం జరిగింది. వారు వారు పంచుకుంటున్నారుద అని అంటే - అధ్యక్షా, పంచుకో పద్ధతి చాలా కాలం నుంచి ఉంది. స్మెజుసుబట్టి యింకా ఎక్కువ కదుపు నాకు ఉన్నది; అనేవారు ఉన్నారు. రైతుల యొక్క వివిధ మురుగు సౌకర్యాలకు కావలసినటువంటి డబ్బు కనుక దీనికి ఆమోదం తెలుపవలసిందిగా సభ్యులను కోరుతున్నాను. వారు యంత్రాలు గురించి అడిగారు నేను యిక్కడికిక్కడే స్మెయిట్ ఎవే సమాధానం చెప్పలేను. ఏజ్ పర్ షెడ్యూల్డ్ చర్చ్ జరిగే దానిక లోపాలు లేకుండా, ఆలస్యము లేకుండా త్వరగా పనులు చేయించడానికి ప్రయత్నాలు చేయిస్తానని మనవిచేస్తున్నాను.

Mr. Deputy Speaker:- The question is:

"That the Andhra Pradesh (Krishna, Godavary and Pennar Delta Area) Drainage Cess (Amendment) Bill, 1991 be taken into consideration."

(Pause)

The Motion was adopted and the Bill was taken into consideration.

CLAUSES 2 to 5

The Question is;

"That Clauses 2 to 5 do stand part of the Bill."

The Motion was adopted and Clauses 2 to 5 were added to the Bill.

CLAUSE 6

Sri K. Rosaiah:- Sir, I beg to move:

"For Clause 6, substitute the following:-

"Repeal of Ordinance 7 of 1991.	6. The Andhra Pradesh (Krishna, Godavari and Pennar Delta Area) Drainage Cess (Amendment) Ordinance, 1991, is hereby repealed."

Mr. Deputy Speaker:- The question is:

"For clause 6, substitute the following:-

"Repeal of Ordinance 7 of 1991.	6. The Andhra Pradesh (Krishna, Godavari and Pennar Delta Area) Drinage Cess (Amendment) Ordinance, 1991, is hereby repealed."

(Pause)

The Amendment was carried.

The question is:

"That Clause 6 as amended do stand part of the Bill."

The Motion was adopted and Clause as amended was added to the Bill.

Clause 1, Enacting Formula, and Long Title of the Bill.

Mr. Deputy Speaker:- The Question is:

"That Clause 1, Enacting Formula and Long Title of the Bill do stand part of the Bill."

The Motion was adopted and Clause 1, Enacting Formula and Long Title of the Bill were added to the Bill.

Sri K. Rosaiah:- Sir, I beg to move.

"That the Andhra Pradesh (Krishna, Godavari and Pennar Delta Area) Drainage Cess (Amendment) Bill, 1991, be passed."

Mr. Deputy Speaker:- Motion moved.

(Pause)

The question is :

"That the Andhra Pradesh (Krishna, Godavari and Pennar Delta Area) Drainage Cess (Amendment) Bill, 1991, be passed."

The Motion was adopted and the Bill was passed.

(2) 1991, ఆంధ్రప్రదేశ్ వినోదముల పన్ను (రెండవ సవరణ) బిల్లు

Sri K. Bapi Raju:- Sir, I beg to move:

"That the Andhra Pradesh Entertainments Tax (Second Amendment) Bill, 1991, be taken into consideration."

Mr. Deputy Speaker:- Motion moved.

Sri P. Ashoka Gajapathi Raju:- Sir,.....

శ్రీ కె. బాపిరాజు:- అశోకగజపతిరాజుగారు మాట్లాడవలసిన బిల్లుకాదు యిది. ఈ బిల్లు చాలా చిన్నది. ఇతర రాష్ట్రాలలో - ప్రత్యేకంగా మద్రాసు రాష్ట్రములోని ప్రొడ్యూసర్సు ఏదో స్వరాష్ట్రమైన మన రాష్ట్రములో సినిమాలు ప్రొడ్యూస్‌చేస్తే ఎంప్లాయిమెంటు ఎంకరేజ్ చేసినట్లు అవుతుంది అక్కడకు యిక్కడకు 10 పర్సంటు గ్యాప్ ఉంటే బాగుంటుందని గవర్నమెంటు పెట్టడం జరిగింది. స్టార్టింగులో 5 పర్సంటు రెడ్యూస్‌చేసే దానికి జి.ఓ. సరిపోతుందని అనుకున్నాము. ఆర్డినెన్సు పాసుచేసుకుని 5 పర్సంటు ఎన్‌హ్యాన్స్ చేయడం జరిగింది. ఒక 5 శాతం ఎగ్జెంప్షన్ చేయడం జరిగింది. ఆర్డినెన్స్ - ఆరునెలల తరువాత గత అసెంబ్లీలో పాస్‌చేయలేకపోయాము, అందువల్ల మరొకసారి ఆర్డినెన్స్ స్థానే బిల్లును పాస్‌చేసుకోవలెనని ఈ బిల్లును తీసుకొని రావడం జరిగింది. ఎగ్జిబిటర్స్ 10 శాతం గ్యాప్‌వుంటే మనకు ప్రాబ్లం అవుతుందని వాళ్ళు రిక్వెస్ట్ చేసుకొన్ని దానిమీద, it was reconsidered and instead of 5%, 2% was given 2 శాతంమటుకే ఎన్‌హ్యాన్స్ చేయడం జరిగింది. దానితో సరిపెట్టుకుంటే - ఏ టాక్స్ పెంచినా అదిగో పెంచారని అంటారు. తగ్గిస్తే అదిగో తగ్గించారని అంటారు. అందువల్ల బాగా పెంచకుండా, బాగా తగ్గించకుండా, చాలా బాగా జాగ్రత్తగా ఈ బిల్లును తయారుచేయడం అయింది. దీనికి కూడా ఇక మాట్లాడదలచుకుంటే, ఇక ఏ బిల్లు పెట్టినా - అపొజీషన్ కాబట్టి మాట్లాడవలసి వస్తుందని అంటే అభ్యంతరంలేదు. కానీ ఇందులో ఎలాటి ఇబ్బంది లేకుండా ఈ చిన్న బిల్లును పెట్టాము. ఏ డిస్కషన్ లేకుండా యూనిసిమస్‌గా బిల్లును పాస్‌చేస్తే, సముచితంగా ఉండునని భావిస్తున్నాను. యూనానిమస్‌గా పాస్‌చేయాలని కోరుతున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:- రాజుగారు. మంచి చెప్పాలన్నా వద్దని అంటారా?

Sri P. Ashoka Gajapathi Raju: I thank the Minister for explaining about the Bill. He said it is a very simple Bill. But complication is there. If you see the figures of revenue on entertainment tax, it is quite clear that there are deterioration of entertainment tax from year to year. In the year 1985-86, the revenue on entertainment tax was Rs. 43 crores and in the year 1989-90, it has gone down to 33 crores. It is still going down now. 90% of the revenue would go to local bodies whether they are urban or rural and the amounts are used for developmental programmes. Now, the entertainment is shifting. T.Vs. and Vidoes have come. Revenue on Entertainment is coming down. The local bodies, Districts, Municipalities, -- from Grade I to III and Selection Grade Municipalities' incomes have gone down completely. No compensation was given by the Government to the local bodies. I want a categorical assurance from the Hon. Minister. Will the Government compensate the revenues that they are losing? If the Government is willing to compensate the revenue losses to local bodies, we support the Bill totally and whole-heartedly.

The local bodies are now in an unfortunate situation. So, can the Hon. Minister assure us that the revenue losses to local bodies, whether they are urban or rural, will be compensated by the Government?

శ్రీ కె. బాపిరాజు:- చాలా సింపుల్‌గా అడిగారు గతములో శ్లాబ్‌రేటు ఆ ప్రభుత్వములో పెట్టినప్పుడే, అయన ఇప్పుడు ఏదయితే కోరారో, ఏ అస్యూరెన్స్‌ను ఇమ్మని అడిగారో ఆ ఒకటే అప్పుడు డిఫీట్ అయింది...

(ఇంటరప్షన్స్)

1989లో 42 కోట్లు, 90-91లో 39 కోట్లకు తగ్గింది. అశోక గజపతిరాజుగారు అన్నట్లుగా కొంత తగ్గింది వాస్తవమే. కానీ శ్లాబ్‌రేటు ఎప్పుడు పెట్టారో అప్పుడు ఓవరాల్‌గా రాష్ట్రములో ఈ టాగ్జేషన్‌లో ఎఫెక్ట్ అయింది అప్పుడు పంచాయితీ రాజ్ పోయిందో, మునిసిపాలిటీ పోయిందో — ఎవరు ఏడ్చినా స్టార్టింగ్ మీతో ఏడ్చుతారు మాతో అనుభవిస్తారు. ఏమైనప్పటికీ, బిజినెస్ బ్రతికి, అప్పుడు టాక్స్ కట్టాలనే విశ్వాసముతో ఎగ్జిబిటర్స్‌తోటి మాట్లాడి వాళ్లను – ఫారిన్ పిక్చర్స్‌కి వాటికి రూ. 75లు ఎగ్జెంప్షన్ ఇచ్చాము. దానికి కూడా లేకపోతే సెక్షన్-5తోపాటు సెక్షన్-4ను కూడా ఎగ్జెంప్షన్ ఇచ్చి, స్మెక్లోన్ వుంది కదా. తెనాలి, బందరు నిజంగా వాస్తవంగా అక్కడ ఎగ్జెంప్షన్ ఇవ్వడానికి కూడా అక్కడ చేతులు కట్టేసిన పరిస్థితి వచ్చింది. దానికేమైనా అంటారేమో. అక్కడ పెద్ద మనిషిగా వ్యయహారించారు. ధన్యవాదాలు. Let us see how we can improve.

Sri P. Ashoka Gajapathi Raju:- I am glad that the Minister has agreed that there is decline in the revenues to local bodies. As a matter of fact, I am not against the concessions to film industry. I want a simple assurance from the Hon. Minister. As the finanical position of the local bodies is not good and as there is decline in the revenues on entertainment, they are not able to pay even the salaries to their work-men, whether it is urban or rural areas. Whether the Government, as a matter of policy, try to bridge the gap between these local bodies. Will they compensate the financial losses, etc.?

Sri K. Bapi Raju:- Definitely, some action wil be taken. అధ్యక్షా, లోటల్‌గా రోశయ్యగారి బిల్లుకు అందరూ ఎగినెస్ట్ అయినా ఆయన బిల్లు పాస్ చేసుకున్నారు. కాని నేను పార్శియల్‌గా అపోజిషన్ సభ్యుల నుంచి విమర్శలు అందుకున్నా నా బిల్లు పాస్ చేయడంలో సభ్యులు ఎందుకు వెనుకాడుతున్నారు? ఇప్పుడు లోకల్ బాడీలు, పంచాయతీలు అన్ని కూడా వారి డెవలప్‌మెంటువారే మూసుకోవాలి. భవిష్యత్తులో వారి డెవలప్‌మెంటు విషయంలో తప్పకుండా చూస్తామని చెబుతున్నాను. కాబట్టి బిల్లు పాస్ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారు రోశయ్యగారి విషయం ప్రస్తావనకు తీసుకువస్తున్నారు. సినిమాలు చూసే బీద ప్రజానీకంపై పన్నులు గ్రామసీమల్లో నివశించే రైతులు, వ్యవసాయకూలీలపై 4 కోట్ల రూపాయలవరకూ వేయడానికి మంత్రిగారు బిల్లు తీసుకువచ్చారు. అప్పుడు అన్ని పన్నులు పెంచినాము కదా యీ సినిమా హాల్స్‌లో చూసే బీద జనంపై కూడా ఎందుకు పన్నులు వసూలు చేయకూడదు అని చెబుతున్నారు. బీదవారిపై యీ పన్ను వేస్తున్నారు కాబట్టి దీనిని వెంటనే తీసివేయాలని కోరుతున్నాను.

శ్రీ టి. సీతారామ్:- అధ్యక్షా, మంత్రిగారు పెంచిన మీసాలమీద కూడా ఏమైనా పన్నులు వున్నాయా?

శ్రీ కె బాపిరాజు:- నేను మీసం పెంచినందుకు పన్ను పెంచవలసివస్తే కట్టడానికి సిద్ధంగా ఉన్నాను·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి·:- మీరు మీసాలు పెంచినందుకు అదనంగా ఏమైనా ఎలవెన్సు యిస్తున్నారా? మీసాలు పెంచేవారిమీద కూడా పన్నులు వేయదలచుకున్నారా?

శ్రీ కె బాపిరాజు – నేను పన్ను వేయాలని అనలేదు·

శ్రీ డి చినమల్లయ్య:- మంత్రిగారు ఎంటర్టైన్మెంటు టాక్సు బిల్లు తీసుకువచ్చి 4 కోట్ల రూపాయలు తీసుకోవడమే కాకుండా మొత్తం యీ శాసనసభనే ఎంటర్టైన్మెంటు చేస్తున్నారు· ఇప్పుడు యీ టాక్సులు పిలేజీలలో పెంచకూడదు· పట్టణాలలో పెంచాలి· అంతే కాకుండా సినిమాలలో అశ్లీలమైన సంఘటనలను యువకులకు, యువతులకు చూపిస్తున్నారు· అటువంటి సంఘటనలు యీ రాష్ట్ర ప్రభుత్వం సినిమాలలో రాకుండా సెన్సార్ చేయించాలి అంతే కాకుండా సినిమాల ద్వారా రౌడీయిజమ్ యువకులలో పెరుగుతున్నది ఈ ధ్యేయాన్ని అరికట్టాలి· గ్రామాలలో సంఘటనలు దృష్టిలో పెట్టుకొని సువ్యవస్థితంలో సినిమాలు రూపొందేలా చూడాలి రౌడీయిజమ్, అశ్లీలతలు లేకుండా ఉన్న సినిమాలనే గ్రామాలలో విడుదల చేయాలి తరువాత యీ పన్నులు వేసేటప్పుడు పంచాయతీలలోనూ, మండలాలలోనూ మునిసిపాలిటీలలోనూ, మొత్తం లోకల్ బాడీస్ అన్నింటికి ఆదాయం తగ్గకుండా ఉండేలా యీ రాష్ట్రప్రభుత్వం పన్నులు విధిస్తూ ఉండాలి· ఈ ప్రభుత్వం లోకల్‌బాడీలకు సరిపడా ఆదాయం వచ్చేలా చూడాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను·

శ్రీ కె బాపిరాజు – అధ్యక్షా చినమల్లయ్యగారు చెప్పిన విషయాలన్నీ కూడా ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకొని వస్తాను ఈ పంచాయతీల ఆదాయాన్ని స్ట్రీమ్‌లైన్ చేయడానికి ప్రయత్నం చేస్తానని మనవి చేస్తున్నాను

Mr. Deputy Speaker:- The question is that--

"The Andhra Pradesh Entertainments Tax (Second Amendment) Bill, 1991 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

CLAUSES 2 TO 8

Mr. Deputy Speaker:- There are no amendments to Clauses 2 to 8.

The question is that--

"Clauses 2 to 8 do stand partg of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 2 to 8 were added to the Bill.

CLAUSE· - 1

Sri K. Bapi Raju:- Sir, I beg to move that--

"In sub-clause 1 of clause 1, for the words Second Amendment Act, 1991, substitute the words 'Amendment Act, 1991.'

Mr. Deputy Speaker:- Motion moved.

The question is that--

"In sub-clause 1 of Clause 1, for the words Second Amendment Act, 1991, substitute the words 'Amendment Act, 1991.'

(Pause)

The motion was adopted and the amendment was carried.

Mr. Deputy Speaker:- The question is that--

"Clause 1, as amended, do stand part of the Bill."

(Pause)

The Motion was adopted and clause 1, as amended, was added to the Bill.

ENACTING FORMULA AND LONG TITLE

Mr. Deputy Speaker:- There are no amendments. The question is that,--

"Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Enacting Formula and Long Title was added to the Bill.

Sri K. Bapi Raju:- Sir, I beg to move that--

"The Andhra Pradesh Entertainments Tax (Second Amendment) Bill, 1991 be passed.

Mr. Deputy Speaker:- Motion moved.

The question is that--

"The Andhra Pradesh Entertainments Tax (Second Amendment) Bill, 1991 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

సభాకార్యక్రమము

Mr. Deputy Speaker:- I request the Minister for Co-operation to move his Bill.

Sri V. Rambhupal Chowdary:- Sir, ...

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, kindly take it up tomorrow. We have passed 3 bills to-day.

Mr. Deputy Speaker:- What is your view?

Sri V. Rambhupal Chowdary:- Sir, it is left to you.

Mr. Deputy Speaker:- We will have this to-morrow evening Now (7-20 p.m.) the House is adjourned to meet again at 8-30 a.m. to-morrow.

(The House then adjourned at 7-20 p.m. to meet again at 8-20 a.m. on Thursday, the 19th September, 1991.)

Mr. Deputy Speaker:- We will have this to-morrow evening. Now (7-20 p.m.) the House is adjourned to meet again at 8-30 a.m. to-morrow.

(The House then adjourned at 7-20 p.m. to meet again at 8-20 a.m. on Thursday, the 19th September, 1991.)

పేజీ.నెం

8. ప్రభుత్వ బిల్లు: .. 10
1991, వైూదరాబాదు నగరపాలకసంస్థల (సవరణ)
బిల్లు. (ఆమోదింపబడినది)

9. ప్రకటన: 11
శ్రీ ఎ. మాధవరావు, ఐ.ఎ.ఎస్.తో సమావేశములో
వెల్లడయిన అంశముల గురించి.

10. ప్రభుత్వ బిల్లులు: .. 12
(1) 1991, ఆంధ్రప్రదేశ్ (కృష్ణా, గోదావరి,
పెన్నా డెల్టా ప్రాంత డ్రెయినేజి సెస్సు
(సవరణ) బిల్లు.
(2) 1991, ఆంధ్రప్రదేశ్ వినోదముల పన్ను (రెండవ) .. 14
సవరణ) బిల్లు. (ఆమోదింపబడినది)

11. సభా కార్యక్రమము. .. 152